# ప్రజాజ్యోతి

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 23 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 258 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:20 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : సిద్ధి యోగము , ఫలితము: ధనప్రాప్తి , దైవ దర్శనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## దేశంలో పేలుళ్లకు జైషే కుట్రలు

- ఆత్మాహుతి బాంబర్ ఉమర్‌కు నిధులు
- డాక్టర్లే నిధులు సమకూర్చారని గుర్తింపు

**న్యూఢిల్లీ,నవంబర్22(ప్రజాజ్యోతి):** ఢిల్లీ పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమవుతున్న కొద్దీ పలు కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి. జైషే ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న వైట్ కాలర్

మిగతా1 2లో..

## అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

**హైదరాబాద్,నవంబరు 22(ప్రజాజ్యోతి):** 2047నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ లక్ష్యంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది.

మిగతా 2లో..




# అభివృద్ధి పారామితులను పునఃసమీక్షించాలి

- సమ్మిత, స్థిరమైన వృద్ధిపై దృష్టి పెట్టాలి
- సాంప్రదాయ విలువలతో సుస్థిర అభివృద్ధి
- మాదకద్రవ్యాల విస్తరణ ఆందోళనకరం
- డ్రగ్స్ కట్టడికి సభ్య దేశాలు చొరవచూపాలి
- జీ20 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ
- సదస్సులో ప్రధాని మోదీ కీలక ప్రతిపాదనలు
- జీ-20 అతి ప్రమాదపుటంచుల్లో ఉంది
- ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయల్ మేక్రాన్
- దక్షిణాఫ్రికా వేదికగా జీ-20 సదస్సు షురూ..




**జొహన్నెస్‌బర్గ్, నవంబర్22(ప్రజాజ్యోతి):** ప్రపంచ అభివృద్ధి పారామితులపై పునరాలోచన అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాని మోదీ ముఖ్యంగా మూడు చొరవలను ప్రతిపాదించారు. డ్రగ్స్ ముఠాలను కట్టడి చేయడానికి, అంతర్జాతీయ ఆరోగ్య ప్రతి స్పందన బృందం, గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపోజిటరీ ఏర్పాటుకు జీ20లోని సభ్య దేశాలు చొరవ తీసుకోవాలని కోరారు. దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో జరుగుతున్న జీ20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న ప్రధాని ప్రసంగిస్తూ

మిగతా 12లో..

### విశ్వప్రేమకు ప్రతిరూపం

# సత్యసాయి

## సాయి బోధనలు లక్షల మందికి మార్గనిర్దేశం

### పుట్టపర్తి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము



**పుట్టపర్తి, నవంబర్22(ప్రజాజ్యోతి):** సత్యసాయి మహాసమాధిని దర్శించుకోవడం తన అదృష్టమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుక ల్లో ఆమె పాల్గొన్నారు. సాయి కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న అనంతరం రాష్ట్రపతి ప్రసంగించారు. విశ్వప్రేమకు

మిగతా 12లో..

తమ ప్రభుత్వం వచ్చాకే జయజయహే తెలంగాణ పాటను రాష్ట్రగీతంగా ప్రకటించామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇవాళ ప్రతి పుస్తకంలో మొదటి పేజీలో జయజయహే తెలంగాణ పాట కనిపిస్తోందని వివరించారు. ఉద్యమంలో అందరం పాడిన పాట, ప్రజలు మెచ్చిన పాటనే రాష్ట్ర గీతంగా ప్రకటించామని రేవంత్ రెడ్డి తెలిపారు. అందెశ్రీ, గద్దర్ కుటుంబాలను ఈ ప్రభుత్వం ఆదుకుంటోందని ఆయన వివరించారు. తెలంగాణకు చెందిన 9 మంది కవులు, కళాకారులను గౌరవించామని ఆయన తెలిపారు. 9 మంది కవులు, కళాకారులకు 300 గజాల ఇంటిస్థలం ఇచ్చామన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలిరాష్ట్రం తెలంగాణ అని రేవంత్ రెడ్డి వివరించారు. చదువుల్లోనే కాకుండా ఉద్యోగాలు, రాజకీయాల్లోనూ ఎస్సీల ప్రాతినిధ్యం పెరగాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రివర్గంలోనూ ఎస్సీలకు సముచిత ప్రాధాన్యం ఇచ్చామని గుర్తుచేశారు.

# అందెశ్రీ కోహినూర్ వజ్రం

- పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది
- కవులు, కళాకారులతోనే తెలంగాణ సాకారం
- ఉద్యమకారులను నాటి పాలకులు విస్మరించారు
- చదువుకోని అందెశ్రీ రాష్ట్ర గీతం అందించిన ఘనుడు
- ఆయన లేకుండా తెలంగాణ ఉద్యమ సభలు లేవు
- అందెశ్రీ సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెలంగాణ లేదని అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగించారు. ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని, ఇది ఎవరూ కాదన లేని నిజమన్నారు. అంతేగాకాకుండా వారే తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని అన్నారు.. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. బడికి వెళ్ళని అందె శ్రీ రాసిన జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు. బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా..

మిగతా 2లో..

### రెండేండ్ల పాలన ప్రతిబించేలా విజయోత్సవాలు

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు
- రాష్ట్ర పారిశ్రమిక విధానంపై సమగ్ర ప్రకటన
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి):** డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

మిగతా 12లో..

# ఆజాద్ లొంగుబాట

- మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్
- వరుస ఎన్‌కౌంటర్ల తరవాత 37మంది లొంగుబాటు
- లొంగిపోయిన వారిలో కేంద్రకమిటీ సభ్యుడు ఆజాద్
- గణపతి తదితరులంతా అజ్ఞాతం వీడి రావాలన్న డీజీపీ



**హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి):** మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. వరుస ఎన్‌కౌంటర్ల తరవాత తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 25 మంది మహిళా మావోలు ఉండగా.. 12 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వంటి పలువురు అగ్రనేతలు ఉన్నారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టుల నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 303 రైఫిల్స్, జీ-3 రైఫిల్స్, ఎకె47లు, భారీగా బు÷-లలెట్స్ స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య

మిగతా 2లో..

### 5లక్షల కోట్ల భూములకు రెక్కలు

- 5వేల కోట్లకే అస్మదీయులకు కట్టబెట్టే కుట్ర
- ప్రభుత్వ తీరును తప్పపట్టిన హరీష్ రావు

**హైదరాబాద్, నవంబర్22(ప్రజాజ్యోతి):** పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని మాజీ

మిగతా 12లో..

### పోలీసుల విచారణలో సహకరించని రవి

విదేశీ సంస్థలపై సంబంధాలపై మౌనం


మూడోరోజు ముగిసిన విచారణ

**హైదరాబాద్,నవంబరు 22(ప్రజాజ్యోతి):** సినిమాల పైరసీ కేసులో ఐ బొమ్మ ఇమంది రవి పోలీసుల విచారణ శనివారం మూడో రోజు ముగిసింది. ఐదు రోజుల కస్టడీలో భాగంగా ఇమంది రవికి ఏజెంట్లు, గేమింగ్ యాప్‌ల నిర్వాహకులతో ఉన్న

మిగతా 12లో..

### స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా రిజర్వేషన్లు

పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ




**హైదరాబాద్,నవంబరు 22(ప్రజాజ్యోతి):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చకు రేవంత్ సర్కార్ తెర దించింది. తాజాగా ఇందుకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వేషన్ల

మిగతా 12లో..

# డీసీసీలకు కొత్త అధ్యక్షులు

## తెలంగాణలో డిసిసి అధ్యక్షుల నియామకాలు

### ఎమ్మెల్యేలకు పలుచోట్ల పార్టీ అధ్యక్ష బాధ్యతలు

**న్యూఢిల్లీ,నవంబర్ 22(ప్రజాజ్యోతి):** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఖాళీగా ఉన్న డిసిసి పదవులను భర్తీ చేసింది. క్షేత్రసత్యాయిలో ప్రజలను సమీకరించేందుకు ఎమ్మెల్యేలకు పలుచోట్ల బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులను ఏఐసీసీ ప్రకటించింది. 30 జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను నియమించి వారి పేర్లను విడుదల చేసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని జిల్లాల కాంగ్రెస్



మిగతా 12లో..

# సంపాదకీయం

## సుప్రీం తీర్పు... గవర్నర్ల వ్యవహారం !

పదవీ విరమణ చేయబోతున్న సమయంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ బుధ, గురు వారాల్లో రెండు రాజ్యాంగ ధర్మాసనాలకు నేతృత్వం వహించి తీర్పులిచ్చారు. రాష్ట్రపతి న్యాయ సలహా కోరిన అంశంపై గురువారం ఏకాభిప్రాయంతో తీర్పు సంచలనంగానే పేర్కొనాలి. ఎందుకంటే తమిళనాడు కు సంబంధించిన పలు బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా తొక్కిపెడుతుండటంతో అక్కడి ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు గవర్నర్‌ను ఆదేశించింది. బిల్లులను తొక్కిపట్టే విధానాన్ని తప్పుబట్టింది. అయితే, గవర్నర్ మాత్రం బిల్లులను ఆమోదించలేదు. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టు ద్విసభ్య బెంచ్ ఈ ఏడాది ఏప్రిల్ 8న సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ రాజ్యాంగ విరుద్ధంగా పది బిల్లులను నిరవధికంగా తొక్కిపట్టారని ప్రకటించింది. రాజ్యాంగ విధుల్లో విఫలయ్యారని, రాజ్యాంగబద్ధ పాలన కూలిపోయే పరిస్థితి కల్పించారని మండిపడింది. బిల్లులు తిప్పిపంపకుండా దగ్గర పెట్టుకోవడం కుదరదని చెప్పింది. తిప్పి పంపిన తర్వాత మళ్లీ శాసనసభ ఆమోదిస్తే గవర్నర్ ఆమోదించాల్సిందేనని స్పష్టం చేసింది. గవర్నర్‌కు పంపిన బిల్లులు ఆమోదం పొందినట్లుగా పరిగణిస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మే 13న రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టును 14 ప్రశ్నలతో న్యాయ సలహా కోరింది. వాటికి సుప్రీంకోర్టు గురువారం సమాధానం ఇచ్చింది. వాదనల సమయంలో ఏప్రిల్ 8 నాటి సుప్రీంకోర్టు తీర్పును తోసిపుచ్చే ఉద్దేశం లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పదేపదే చెప్పారు. గురువారం నాటి తీర్పు కాపీలోనూ... మరో తీర్పును తోసిపుచ్చేందుకు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సలహా కోరడాన్ని ఉపకరణంగా వాడటం కుదరదని పేర్కొంది. ప్రత్యేకించి కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్లు ఆయా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కొంత పెత్తనం చెలాయిస్తున్నారు. ప్రధానంగా బిల్లుల ఆమోదం విషయంలో వారు సకాలంలో నిర్ణయం తీసుకోవడం లేదు. లేదా తిప్పి పంపడం లేదు. ప్రధానంగా బెంగాల్, తమిళనాడు, తెలంగాణల్లో ఇలాంటి పరిస్థితులను చూశాం. అయితే రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల ఆమోదంలో గడువు విధించడం తగదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఇటీవలే తేల్చిచెప్పింది. ఈ తీర్పుతో ఇప్పుడు గవర్నర్ల వద్ద బిల్లులు పెండింగ్‌లో ఉన్నా ప్రశ్నించే అవకాశం లేకుండా పోయింది. అలాగే బిల్లులను సకాలంలో పంపాలన్న నిబంధన లేకపోతే వారు రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనం చెలాయిస్తారని తమిళనాడు, బెంగాల్ తదితర రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో పార్లమెంట్ దీనిపై చర్చించాల్సి ఉంది. గవర్నర్లకు ఉండే వెసలుబాటులోనూ సమయాభావన ఉండాలన్న దానిపై చర్చించాలి. అవసరమైతే చట్టపరంగా మార్పులకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలకు ఆమోదం దక్కుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లుల ఆమోదంలో గవర్నర్ సొంత విచక్షణతో నిర్ణయం తీసుకోవచ్చని కూడా స్పష్టం చేసింది. అయితే, గవర్నర్ ఎటువంటి కారణం చెప్పకుండా నిరవధికంగా ఆలస్యం చేయడం తగదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చంద్రశేఖర్ సభ్యులుగా ఉన్న ధర్మాసనం అభిప్రాయ పడింది. అటువంటి సమయంలో సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవా లని గవర్నర్‌ను న్యాయస్థానం ఆదేశించవచ్చని చెప్పింది. రాష్ట్రాల శాసన సభలు ఆమోదించి పంపించిన బిల్లులకు గవర్నర్ సమ్మతి తెలిపే అంశానికి సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక నిర్ణయాన్ని వెలువరించింది. రాష్ట్రపతి, గవర్నర్లు తీసుకునే చర్యలు న్యాయస్థానాల పరిశీలనకు అతీతం కాదని చెబుతూనే రాజ్యాంగ అధినేతలకు బిల్లుల ఆమోదం కోసం గడువు విధించడం సరైంది కాదని స్పష్టం చేసింది. రాష్ట్రపతి రాజ్యాంగాధినేత కావడం వల్ల కొంత ఆలోచన చేయవచ్చు. కానీ గవర్నర్లు ఈ విషయంలో కొంత రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎందుకంటే బిల్లులను తొక్కిపెట్టి కాలయాపన చేయడం వల్ల తీసుకోవాల్సిన నిర్ణయాలు ఆలస్యం అవుతున్నాయి. సుప్రీం తీర్పు తరవాత తమిళనాడు సిఎం స్టాలిన్ కూడా స్పందించారు. గవర్నర్లకు సమయం ఉండాలని, నిర్దేవజత గడువు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం అవసరమైతే రాజ్యాంగ సవరణ జరగాలన్నారు. ఇకపోతే గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయని సుప్రీంకోర్టు తెలిపింది. ఒక బిల్లు గవర్నర్ దగ్గరికి వచ్చినప్పుడు అన్నీ పరిశీలించి సమ్మతి తెలియ జేయడం లేదా ఏదైనా సహేతుకమైన కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం చేయాలి. లేదా బిల్లును తిరస్కరించి తిరిగి అసెంబ్లీకి పంపడం చేయాలి. కానీ చాలా సందర్భాల్లో అలా జరగడం లేదు. తమిళనాడు గవర్నర్ రవి ఇలాంటి నిబంధనలు పక్కన పెట్టారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న సమయంలో తమిళిసై సైతం ఇదే ధోరణితో ఉన్నారు. ప్రభుత్వాలు ఏదైనా నిర్ణయం తీసుకుంటే సకాలంలో ఔనని లేదా కాదని చెబితే బాగుండేది. కానీ దానిపై సమాధానం ఇవ్వక పోవడం అన్నది, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేదే తప్ప మరోటి కాదు. అయితే ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో రాజ్యాంగంలోని 200 నిబంధన కింద గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారని, అటువంటి సమయంలో న్యాయస్థానాలు గడువు విధించడం సరికాదని సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయ పడింది. బిల్లులకు ఆమోదం తెలిపేటప్పుడు కానీ, ఆమోదాన్ని నిలిపివేసే సమయంలో కానీ గవర్నర్ తన సొంత విచక్షణ ప్రకారం వ్యవహరించవచ్చని కూడా సూచించింది. అలాంటి సమయాల్లో మంత్రి మండలి సలహా ప్రకారం నడుచుకోవాల్సిన అవసరం లేదు. అయితే, సుదీర్ఘకాలం వివరించలేని కారణాల వల్ల ఒక బిల్లుపై నిర్ణయం తీసుకోకపోతే సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవలసిందిగా కోర్టు గవర్నర్‌కు పరిమితమైన ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపింది. 361 అధికరణ కింద వారికి రక్షణ కవచం ఉన్నప్పటికీ సుదీర్ఘమైన ఆలస్యం జరిగినప్పుడు హేతుబద్ధమైన సమయంలో బిల్లులను ఆమోదించేందుకు, తిరిగి పంపేందుకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపింది. ఇకపోతే తన పరిశీలనకు వచ్చిన ప్రతి బిల్లుపై రాష్ట్రపతి రాజ్యాగంలోని 143వ అధికరణం కింద సుప్రీంకోర్టు సలహా కోరనవసరం లేదు. గవర్నర్లు నిరవధికంగా ఒక బిల్లును తమ వద్ద ఉంచుకోరాదు అనేదే ప్రధానం. అందువల్ల పరిమితమైన న్యాయ సమీక్ష ఉండవచ్చని రాజ్యాంగ ధర్మాసనం తన ఏకగ్రీవ తీర్పులో అభిప్రాయపడింది. రాజ్యాంగంలో బిల్లును సాధ్యమైనంత త్వరగా ఆమోదించాలని ఉన్నప్పటికీ దాన్ని గవర్నర్లకు, రాష్ట్రపతికి డెడ్‌లైన్ పెట్టేందుకు రాజ్యాంగం ఇచ్చిన అనుమతిగా భావించనక్కరలేదని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. డెడ్‌లైన్ పెట్టి, ఆలోగా ఆమోదం ఇవ్వకపోతే లభించినట్లుగానే భావించడం రాజ్యాంగంలోని అధికారాల విభజన సూత్రానికి భంగం కలిగిస్తుందని తెలిపింది. మొత్తంగా గవర్నర్లకు ఇప్పుడు విచక్షణ ఉందని తేల్చింది. అంటే బిల్లులను ఎంతకాలమైనా పెండింగ్‌లో పెట్టుకునే అవకాశం ఉంది. అయితే అది ఎంతకాలం అన్న చర్చ జరగాలి. లేదా దానికి కూడా పరిమిత కాలం అంటూ ఉండాలి. అప్పుడే గవర్నర్ల పెత్తనం అతిగా ఉండదు. తమిళనాడు వ్యవహారం, సుప్రీం తీర్పు నేపథ్యంలో గవర్నర్లకు సంబంధించి తప్పకుండా చర్చచేయాల్సి ఉంది. ఇందుకు పార్లమెంట్ పూనుకోవాలి. ఇలాంటి విషయాల్లో విపక్షపార్టీ సభ్యులు చర్చకు పట్టుబట్టాలి. అప్పుడు సమస్యకు మార్గం దక్కగలదు.

# అందెశ్రీ కోహినూర్ వజ్రం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ అందెశ్రీ నిజం చేశారని సిఎం రేవంత్ అన్నారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా



జయహే తెలంగాణ పాట నిలిచించింది.. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు. అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని గుర్తు చేశారు. ఊరూరా పాటలతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిలూదారని అన్నారు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. . తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులని తెలంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు. ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకంఅని సీఎం అన్నారు. తెలంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులూ ఎన్నో పోరాటాలు చేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం చెప్పారు. గద్దర్, గోరేటి వెంకన్న వంటి ఉద్యమకారులు తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని రూపకల్పన చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం గుర్తించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన రావాలని అందె శ్రీ, గద్దర్ అన్న లాంటి వాళ్ళ స్ఫూర్తి తోనే ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి కుటుంబాలకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నాం. వారి కుటుంబాలకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 9 మంది ఉద్యమ కారులను గుర్తించడం జరిగింది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఫ్యూచర్ సిటీలో వారి కుటుంబానికి ఇళ్లను నిర్మించి అండగా నిలుస్తాం. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర తెలంగాణ ఉద్యమ కారులది. దేశంలో ఎస్సి వర్గీకరణ అమలు చేసిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానిది. వర్గీకరణ అనేది ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేలా ఉండాలి.. అలాగే సమాజాన్ని ముందుకు నడిపించాలానే ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రమంత్రి వర్గంలో దళితులకు పెద్ద పీట వేయడం అనేది సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకే నిర్ణయాలు తీసుకున్నాం.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో ఎన్ని వజ్రాలు ఉన్నా కోహినూర్ వజ్రానిదే అసలైన గొప్పతనం.. అలాగే కళాకారులు ఎంతమంది ఉన్నా అందె శ్రీ అన్న.. కోహినూర్ వజ్రంలా నిలుస్తాడు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఆచార్య కోదండరాం, మాజీ ఎంపీ వి.హనుమంతరావు పలువురు కవులు, గాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటం వద్ద అందరూ నివాళి అర్పించారు. జయజయహేతో సభ మార్మోగింది. అందెశ్రీ అమర్ రహే అన్న నినాదాలు మిన్నంటాయి.

# ఆజాద్ లొంగుబాట

మొదటిపేజీ తరువాయి..

అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. మిగతా 34 మంది మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వీరంతా జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చినట్లు డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారంతా తమ ఆయుధాలను కూడా అప్పగించినట్లు తెలిపారు. 37 మందికి తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉంది. వీరితోపాటు లొంగిపోయిన



మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని వారికే అందజేస్తాం అని తెలిపారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తాం. మిగతావాళ్లు కూడా తొందరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అన్నారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణేళిశ్,బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారు. వీళ్లంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. మావోల లొంగుబాటు సందర్భంగా ఆయన పలు అంశాలు వివరించారు. ఏ రకంగా బయటికి వచ్చినా.. మావోయిస్టులను అన్ని విధాలుగా ప్రభుత్వం చూసుకుంటుందని డీజీపీ అన్నారు. మీడియా ద్వారా వచ్చినా, ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా వచ్చినా, రాజకీయ నాయకుల ద్వారా వచ్చినా తాము స్వాగతిస్తామని డీజీపీ పేర్కొన్నారు. మావోయిస్టులు పార్టీ పరంగా విబేధాలు, ఆరోగ్య కారణాలు, ఇలా అనేక కారణాలతో బయటికి వస్తున్నారని డీజీపీ తెలిపారు. 'తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఉన్న ఆజాద్ 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నాడు. ములుగు జిల్లాకు చెందిన ఆజాద్ మీద రూ.20లక్షల రివార్డ్ ఉంది. అప్పాసి నారాయణ మీద రూ.20లక్షలు రివార్డ్ ఉంది. మిగతా వారికి రూ.25 వేలు చొప్పున ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. 11 నెలల్లో 465మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 59మంది తెలంగాణకు చెందిన వారని డీజీపీ వెల్లడించారు.

# నగర ప్రజలను అలరించిన సాంస్కృతిక వైభవం

### మూడు రోజుల పాటు సాగిన నార్త్ ఈస్ట్ స్టేట్స్ ఫెస్ట్ గవర్నర్, సిఎంల రాకతో మరింత శోభ

హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి): తెలంగాణాకు ఈశాన్య రాష్ట్రాలకు మధ్య పటిష్టమైన సాంస్కృతిక సామీప్యత, చారిత్రకంగా, సామాజిక సామీప్యత చాలా ఉంది. ప్రధానంగా తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలలో వైవిధ్యమైన సాంస్కృతిక ఆచారాలు, ఉత్సవాలు,నృత్య రీతులు, భాషల మధ్య అత్యంత సాన్నిహిత్యం కనిపిస్తుంది. ప్రధానంగా తెలంగాణా రాష్ట్ర సాధనకై జరిగిన సుదీర్ఘ పోరాటం తో 2014లో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైనది. అదేవిధంగా, స్వయంపాలన, సంస్కృతి పరిరక్షణ, ఆత్మగౌరవ పాలనకై ఈశాన్య రాష్ట్రాలు కూడా ఉద్యమాలు చేశాయి. ఫలితంగా నాగాలాండ్ 1963 లోనూ, మేఘాలయ 1972లో ఏర్పాటయ్యాయి. ఇక్కడి జానపదాల కళలు, చేనేతలకు మధ్య కూడా దగ్గరి సామీప్యత ఉంది. ఈశాన్య రాష్ట్రాలలో దేశంలోనే అత్యధిక గిరిజన జనాభా ఉండగా తెలంగాణలోనూ ఆదివాసీ, లంబాడీ, గోండు, యానాది తదితర గిరిజన తెగలున్నాయి.

అయితే, ఈ ఇరు ప్రాంతాల మధ్య కళా, సాంస్కృతిక, చారిత్రక, క్రీడా, వ్యవసాయ సంస్కృతిక బంధం మరింత పటిష్ట అయ్యే విధంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్, టెక్నో-కల్చరల్ ఫెస్టివల్ కు రూపకల్పన చేయడమే కాకుండా, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అద్భుతంగా నిర్వహించారు. నవంబర్ 20 ,21 ,22 తేదీల మధ్య జరిగిన ఈ తెలంగాణ నార్త్ ఈస్ట్ ఫెస్టివల్ నభూతో, నా భవిష్యత్ మాదిరిగా జరిగింది. కర్త, కర్మ, క్రియ అన్నీ తానుగా పర్యవేక్షించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ ఫెస్టివల్ విజయానికి పరోక్ష కారకులయ్యారు. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఈశాన్య రాష్ట్రాల గవర్నర్లు పాల్గొన్న ప్రారంభ సమావేశంతో మొదలైన ఈ మూడు రోజుల కళా, సాంస్కృతిక, క్రీడా, సామాజిక ఉత్సవం 22వ తేదీన ముగిసింది. ఫైన్ ఆర్ట్స్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, లిటరేచర్, విమెన్ ఎంపవర్మెంట్, ఫిలిం ఫెస్టివల్, స్పోర్ట్స్ రంగాల్లో ఇరు ప్రాంతాల మధ్య ఉన్న బంధాన్ని తెలియచేసేవిధంగా అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానంగా ఫైన్ ఆర్ట్స్ రంగంలో ఇరు ప్రాంతాలకు చెందిన పెయింటింగ్స్, ఫోటో ప్రదర్శనలు, ఫ్యాషన్ షోలు,సాహిత్య చర్చలు నిర్వహించారు. లిటరేచర్ లో సాహిత్య అకాడమీ గ్రహీతలైన గోరటి వెంకన్న, అలక్ నంద దాస్ గుప్త, అంపశయ్య నవీన్,అనిందయో రాయ్, గీతా రామస్వామి లాంటి ప్రముఖులు పాల్గొన్నారు. మహిళా సాధికారత, స్పోర్ట్స్, ఫిలిం ఫెస్టివల్ లను అద్భుతంగా నిర్వహించారు. ప్రధానంగా, ఐమాక్స్ లో నిర్వహించిన ఫిలిం ఫెస్టివల్ లో త్రిపుర, సిక్కిం,అస్సామీ,మేఘాలయ, మణిపూర్ రాష్ట్రాల ప్రముఖ సినిమాలతోపాటు తెలంగాణాకు చెందిన బలగం, పొ÷-టటెల్, నా బంగారు తల్లి, మల్లేశం లాంటి సినిమాలను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ప్రముఖ నటులు ప్రియదర్శి, దిల్ రాజు, తమ్మారెడ్డి భరద్వాజ, ప్రియాంక, ఈశాన్య రాష్ట్ర నటులు, దర్శకులు పాల్గొన్నారు. తెలంగాణా- ఈశాన్య రాష్ట్రాల క్రీడలపై చర్చా గోష్టులు, ఫుట్ బల్ ప్రదర్శన మ్యాచ్ లు అద్భుతంగా జరిగాయి. ప్రధానంగా, ఇరు ప్రాంతాలకు చెందిన సృజనాత్మకతను ప్రతిబింబించేలా నిర్వహించిన ఫ్యాషన్ షో హైలెట్ గా నిలిచింది. నవంబర్ 22 న హైటెక్స్ లో జరిగిన ముగింపు సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ లు పాల్గొనడంతో ఈ మూడు రోజుల కార్యక్రమాలు అద్భుతంగా ముగిశాయి. తిరిగి, రెండవ విడత కార్యక్రమాలు నవంబర్ 25 వ తేదీ నుండి 27 వరకు హైదరాబాద్ లో జరుగనున్నాయి.

# అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

మొదటిపేజీ తరువాయి..

ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నామని అన్నారు. మంగళవారం అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్



ఫిల్మ్ / మీడియాను సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. 1970లో కనీస మౌలిక సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో దిగ్గజ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోలను ఎలా స్థాపించారో, అప్పటి నుండి అది హైదరాబాద్‌లోని అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక మరియు సినిమాటిక్ ల్యాండ్‌మార్క్‌లలో ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తుచేసుకుంటూ, సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని భట్టి విక్రమార్క ప్రశంసించారు. అన్నపూర్ణ కళాశాలలో ప్రపంచ స్థాయి చలనచిత్ర విద్య ద్వారా ఈ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో నాగార్జున అక్కినేని, అమల అక్కినేని విజన్ ను ఆయన అబినందించారు. అన్నపూర్ణ కళాశాల విద్యార్థులు రూపొందించిన రోల్ నంబర్ 52ని నేను చూశాను. నాకు ఎంతగానో నచ్చింది, మనసుని హత్తుకునే మంచి సినిమా తీసినందుకు దర్శకుడిని వారి టీమ్ ను అభినందిస్తున్నాను. అన్నపూర్ణ కళాశాలలో ఎందరో ప్రతిభావంతులు, వారి ప్రతిభ గురించి అక్కినేని నాగార్జున స్వయంగా నాతో మాట్లాడారు, అదే నన్ను ఇన్స్పైర్ చేసింది. మీ అందరిని కలవడానికే ఇక్కడికి వచ్చానని అన్నారు. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ' నా తండ్రి తెలుగు చిత్ర పరిశ్రమను చెన్నై నుండి హైదరాబాద్‌కు తరలి వచ్చినపుడు ఆయన విజన్ కు అనుగునంగా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించబడింది. నేడు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో భారతదేశంలోని అత్యుత్తమ సంస్థలలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటిగా నిలిచింది. అన్నపూర్ణ కళాశాల భవిష్యత్ కథకులను పెంపొందించాలనే తన కలను కొనసాగిస్తోంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ రోజు మా స్టూడియోస్ ను సందర్శించడం మాకు గౌరవంగా ఉంది. ప్రపంచ సినిమాలో తెలంగాణ వృద్ధికి మద్దతు ఇవ్వడానికి మేము ఎప్పుడు రెడీగా ఉంటామమని అన్నారు. అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి అన్నపూర్ణ స్టూడియోస్, సౌండ్ / విజన్ భారతదేశంలో మొట్టమొదటి డాల్బీ ఫెసిలిటీ సినిమాను కూడా సందర్శించారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలు మరియు అత్యాధునిక సాంకేతికత వివరాలు అడిగి తెల్సుకుని నాగార్జునను మెచ్చుకున్నారు.

# దేశంలో పేలుళ్లకు జైషే కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

టెర్రర్ మాడ్యూల్ దేశవ్యాప్తంగా దాడులకు 2023 నుంచి కుట్రలు పన్నుతున్నట్లు సమాచారం ఇప్పటికే వెలుగులోకి రాగా, ఢిల్లీ పేలుడు కేసులో నిందితులుగా ఉన్న డాక్టర్లే స్వయంగా సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్‌కు నిధులు సమకూర్చినట్టు తాజాగా వెలుగుచూసింది. కేసులో నిందితులైన డాక్టర్లంతా కలిసి రూ.26 లక్షలు సమకూర్చినట్టు తెలుస్తోంది. డాక్టర్ ముజమ్మిల్ రూ.5 లక్షలు, డాక్టర్ అదిల్ అహ్మద్ రాథర్ రూ.8 లక్షలు, డాక్టర్ ముఫర్ అహ్మత్ రాథర్ రూ.6 లక్షలు, డాక్టర్ ఉమర్ రూ.2 లక్షలు, డాక్టర్ షహీన్ సాహిద్ రూ.5 లక్షలు కంటిబ్యూట్ చేసినట్టు చెబుతున్నారు. పోగుచేసిన మొత్తం సొమ్మును పేలుడు సామగ్రిని సమకూర్చేందుకు డాక్టర్ ఉమర్‌కు వీరు అందజేశారని దర్యాప్తు అధికారుల సమాచారం. అమ్మోనియం నైట్రేట్, యూరియా, ఇతర కీలక సామగ్రిని డాక్టర్ ముజమ్మిల్ సేకరించాడు. రూ.3 లక్షలతో ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను కొనుగోలు చేశాడు. ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఫరీదాబాదాలోని రెండు మార్కెట్ల నుంచి కొన్నాడు. ఆ ఫెర్టిలైజర్‌ను పేలుడు పదార్థాలుగా డాక్టర్ ఉమర్ మహమ్మద్ మార్చాడు. పేలుడుకు అవసరమైన రసాయనాలు, రిమోట్లు, అవసరమైన పరికరాలను సమకూర్చే బాధ్యత డాక్టర్ ఉమర్ తీసుకున్నాడు. మరోవైపు, అల్-ఫయిదా యూనివర్శిటీ వ్యవహారంపై విస్తృతంగా జరిపిన ఇన్వెస్టిగేషన్‌లో ల్యాబ్ నుంచి స్టూడెంట్ ప్రాజెక్టుల పేరుతో పలు కెమికల్స్, గ్లాస్‌వేర్ చోరీ అయినట్టు తెలుస్తోంది. అమ్మోనియం నైట్రేట్, టెస్టింగ్ కిట్లు మాయమైనట్టు గుర్తించారు. నిందితులు చిన్న చిన్న మొత్తాల్లో వీటిని బ్యాగులు, వాహనాల్లో యూనివర్శిటీ నుంచి తరలించినట్టు గుర్తించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ



**జన్నారం, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం రోజున మంచిర్యాల జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో సుధాకర్ నాయక్ సందర్శించారు. టిబి, ఫైలేరియా, లెప్రసి, సికిల్ సెల్, వ్యాధులపై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు టీబి వ్యాధిపై అవగాహన కల్పించాలని, టీబి లక్షణాలు ఉన్న వారిని ఆసుపత్రికి పంపించాలని,అలాగే ఫైలేరియా మరియు లెప్రసీ వ్యాధులను క్షేత్రస్థాయిలోనే గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ లక్ష్మి, హెచ్ఈఓ శ్రీనివాస్, సూపర్వైజర్ లక్ష్మి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా నూతన ఎస్పీగా నితికా పంత్ ఐపీఎస్ బాధ్యతలు స్వీకరణ




**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 22 ప్రజాజ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కొత్త ఎస్పీగా నితికా పంత్ ఐపీఎస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆమెకు పోలీస్ గౌరవ వందనం ఇచ్చి, అనంతరం పలువురు అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

**పోలీసుల ప్రధాన ధ్యేయం ప్రజల భద్రత :** ఎస్పీ నితికా పంత్ ఈ సందర్భంగా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ మాట్లాడుతూ : బాలికలు, మహిళల భద్రతతో పాటు జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ పోలీసు శాఖ యొక్క ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. సాధారణ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించడం తమ లక్ష్యమని తెలిపారు.

**అక్రమాలకు కఠిన చర్యలు తప్పవు :** జిల్లాలో నిషేధిత మత్తుపదార్థాలు, అక్రమ వ్యాపారాలు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబో మని హెచ్చరించారు. మహిళలు, బాలికల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత, సామాజిక, మతపరమైన దూషణలు, తప్పుడు ప్రచారం, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని చెప్పారు. జిల్లాలో శాంతి భద్రతలను భంగపరిచే ప్రయత్నాలను కఠినంగా అణచివేస్తామని నితికా పంత్ స్పష్టం చేశారు.

**ఎస్పీ నితికా పంత్ సేవల వివరాలు :** సంగారెడ్డి ఏఎస్పీగా, మేడ్చల్ డీసీపీగా, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీగా, ఆదిలాబాద్ బెటాలియన్ కమాండెంట్‌గా పనిచేసిన ఆమె ప్రస్తుతం కొమురం భీమ్–ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు స్లేట్ విద్యార్థుల ఎంపిక



**జన్నారం, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలోని రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో ఈనెల 20వ తేదీన జరిగిన జిల్లా మరియు జోనల్ స్థాయి బాస్కెట్ బాల్ టోర్నీలో స్లేట్ హై స్కూల్ కు చెందిన పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు స్లేట్ విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. అండర్ 17 బాల బాలికల విభాగంలో భానుచరణ్ మరియు అనన్య అండర్ 14 బాలికల విభాగంలో హర్షవర్ధని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను చైర్మన్ శ్రీకాంత్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలో వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులతో పోటీపడుతూ అత్యుత్తమ వ్యూహాత్మక ఆటను ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం విద్యార్థులకు లభించడం గర్వకారణమని అన్నారు. విద్యార్థులను చదువుతోపాటు అన్ని రంగాలలో ఉత్తములుగా తీర్చిదిద్దడమే స్లేట్ విద్యాసంస్థల లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, ప్రిన్సిపల్ శిరీన్ ఖాన్, శ్రీదేవి వ్యాయామ ఉపాధ్యాయులు బానోత్ సంతోష్, మంతెన నాగేష్,జ్యోస్న మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చింతగూడ గ్రామ గల్ఫ్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



**జన్నారం, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :** చింతగూడ గ్రామ గల్ఫ్ అసోసియే నూతన కమిటీని శనివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ వ్యవస్థాపకుడిగా పురంశెట్టి నాగేష్, అధ్యక్షులుగా సంపంగి మల్లయ్య, ఉపాధ్యక్షులుగా సూర నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పొలంపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శిగా మల్యాల ప్రశాంత్, కార్యదర్శిగా పాకాల బక్కయ్య, స్పీకర్ గా బాణావత్ రాజు నాయక్, కోశాధికారిగా ఆరే యుగేందర్, అకౌంటెంట్ గా సిరినేని సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బీసీలను వంచిస్తున్న పాలకులకు బుద్ధి చెబుతాము

**– 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయండి లేదంటే మీ కుర్చీలు ఖాళీ చేయండి – బీసీ జేఏసీ జిల్లా కో ఆర్డినేటర్ ఒడ్డేపల్లి మనోహర్**



**మంచిర్యాల, 22, నవంబర్ (ప్రజాజ్యోతి) :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయండి లేదంటే మీ కుర్చీలను ఖాళీ చేయండని మంచిర్యాల జిల్లా బీసీ జేఏసీ జిల్లా కో ఆర్డినేటర్ ఒడ్డేపల్లి మనోహర్ అన్నారు. ఎన్నికల సమయంలో బీసీల ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ బీసీ జపం చేసి కామారెడ్డిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి బీసీ డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలను ఎట్టి పరిస్థితుల్లో అమలు చేయాల్సిందేనని మంచిర్యాయిల పట్టణం లో ఐబీ చౌరస్తా దగ్గర డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మంచిర్యాల జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ధర్నాను నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి బీసీ జేఏసీ జిల్లా కో ఆర్డినేటర్ ఒడ్డేపల్లి మనోహర్, బీసీ జేఏసీ నాయకులు నరెడ్ల శ్రీనివాస్, కొండిళ్ల శ్రీనివాస్‌లు పాల్గొని మాట్లాడారు. రిజర్వేషన్లు పెంచుతామని ఇచ్చిన మాటను పక్కనపెట్టి నేడు ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని బొంద పెడతామని, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే బీసీల కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో కుర్చీ ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేసి ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ అనుకుంటే బీసీ ప్రజలు నమ్మరని అన్నారు. కేంద్రంలో ఉన్న ఎన్డిఎ ప్రభుత్వం నడుపుతున్న బీజేపీ పార్టీ ఆనాటికి ఈనాటికి బీసీలపై కక్షపూరిత వైఖరితోనే వ్యవహరిస్తుందని, పేరుకు మాత్రమే బీసీ ప్రధానిగా చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ బీసీల విషయంలో కూసమెత్తు పని కూడా చేయలేకపోయారని విమర్శించారు. కాంగ్రెస్, బిజెపిలకు నిజంగా బీసీలపై ప్రేమ చిత్తశుద్ధి ఉంటే తప్పకుండా బీసీల రిజర్వేషన్లను పెంచి జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా, ఉద్యోగ, వ్యాపార ,రాజకీయ రంగాలలో అవకాశాలు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని, లేనిపక్షంలో రాష్ట్రాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ సమాజం ముందు కాంగ్రెస్, బిజెపి పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు కర్రే లచ్చన్న, తులా మధుసూదన్ రావు, ముతోజు రమేష్ జైపూర్ బీసీ జేఏసీ నాయకులు,వేముల మల్లేష్, ఆడెపు గణేష్ సమ్మన్న శ్రీరాంపూర్ బీసీ జేఏసీ నాయకులు,గార్గే చేరాలు, నాగరాజు, హాజీపూర్ బీసీ జేఏసీ నాయకులు వేముల అశోక్,మడిపల్లి సత్యనారాయణ, మహేందర్ బీసీ జేఏసీ స్టూడెంట్ యూనియన్ నాయకులు అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ల అమలు వెంటనే రద్దు చేయాలి

**: సిఐటియు రాజేందర్**




**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 22 ప్రజాజ్యోతి :** ఆసిఫాబాద్ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకంగా తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించాల్సిందేనని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట శనివారం సిఐటియు ఆధ్వర్యంలో బైఠాయించి వారు తీవ్ర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ వేతనాల కోడ్–2019, పారిశ్రామిక సంబంధాల కోడ్–2020, సామాజిక భద్రతా కోడ్–2020, వృత్తి భద్రత–ఆరోగ్యం–పని పరిస్థితుల కోడ్–2020లను నవంబర్ 21 నుంచి అమలు చేయాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని పేర్కొన్నారు. 29 కార్మిక చట్టాల స్థానంలో కేవలం 4 కోడ్లు తీసుకురావడం పెట్టుబడిదారులకు మేలు చేసే ప్రయత్నమే తప్ప కార్మికులకు మాత్రం నష్టమేనని అన్నారు. 2020 నుంచి 2025 జూలై 9 దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెలు, కోట్లాది కార్మికుల నిరసనలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన మండిపడ్డారు. నవంబర్ 13న ఢిల్లీలో కేంద్ర కార్మిక సంఘాలు చేసిన విజ్ఞప్తిని కూడా ప్రభుత్వం పట్టించుకోకుండా, ఈరోజు (21–11–2025) కోడ్ల అమలుకు రూల్స్ జారీ చేయడం యాజమాన్యాల దోపిడీ పెరగడానికి దారితీస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధమవుతున్నారని రాజేందర్ అన్నారు. కార్యక్రమంలో వెలిశాల కృష్ణమాచారి, శ్రీకాంత్ (సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు), మాట్ల రాజు, సమ్మయ్య, శంకర్, మాయ, సుగుణ, ప్రభాకర్, మాన్కు, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 50 శాతం సీలింగ్ రిజర్వేషన్ల జీవో ప్రతులను దహనం చేసిన బీసీ సంఘం నాయకులు



**మంచిర్యాల, 22, నవంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 50 శాతం సీలింగ్ రిజర్వేషన్ల జీవో ప్రతులను జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా బీసీ సంఘం నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ సభ పేరుతో బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి బీసీలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాల కాలం అవుతున్న స్పష్టమైన వైఖరి లేకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క అంశాన్ని పరిష్కరించిన పాపాన పోలేదని, మభ్యపెట్టి మోసం చేయడం అవుతుందన్నారు . అలాగే కేంద్ర ప్రభుత్వం బీసీల పక్షపాతి అని చెప్పుకునే బిజెపి 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చడంలో నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు . ఈ రెండు పార్టీలు ధోరణిని విడనాడి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, కాంగ్రెస్, బిజెపి పార్టీలను డిమాండ్ చేస్తున్నామని, లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పక తప్పదని, అలాగే బిజెపి వైఖరిని తీసి సమాజం ముందు ఎండగట్టి బిజెపిని బీసీల ముందు దోషిగా నిలబెట్టక తప్పదని హెచ్చరిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకన్న, శాఖ పూరి భీమ్సేన్, చంద్రగిరి చంద్రమౌళి, కర్రె లచ్చన్న, వేముల అశోక్, కీర్తి బిక్షపతి, మంచిర్ల సదానందం, తన్నీరు భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు జిల్లా 13వ మహాసభ

**సింగారి వెంకటేష్ పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పిలుపు**



**నిర్మల్, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 26న జరిగే పిడిఎస్ యు జిల్లా 13వ మహాసభలను విజయవంతం చేయలని నిర్మల్ పట్టణంలోని ఐటిఐ కళాశాలలో పిడిఎస్ యు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు సింగారి వెంకటేష్ మాట్లాడుతూ ఉస్మానియా అరుణ తార జార్జిరెడ్డి, జంపాల అందించిన స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై, స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్, ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్ది వ్యతిరేక విధానాలపై, సమస్యలపై నిరంతరం అలుపెరుగని ఉద్యమాలు నిర్వహిస్తున్నటువంటి పిడిఎస్ యు నిర్మల్ జిల్లా 13వ మహాసభను జిల్లా కేంద్రంలోని టియన్ జోష్ భవనంలో నిర్వహించుకోబోతుందని తెలిపారు. ఈ మహాసభకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలో గత ఉద్యమాల సమీక్షించుకొని భవిష్యత్తు ఉద్యమాలను రూపొందించుకోబోతుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న అనేకమైన హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో చతికిలబడింది. అతికొద్ది కాలంలోనే విద్యార్థి నిరుద్యోగుల ఆగ్రహానికి గురైంది సమస్యలు పరిష్కరించడంలో తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తుందని ప్రభుత్వాలు మారుతున్న పాలకుల విధానాలు మారకపోవడం వల్ల విద్య వైద్యం ఉపాధి అవకాశాలు మరింత దూరం అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, నవీన్, రాజు, రమేష్, నిఖిల్, వెంకటేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్జిఎఫ్ యు-19 క్రికెట్ పోటీలకు తెలంగాణ మోడల్ స్కూల్ మంచిర్యాల విద్యార్థి నితిన్ ఎంపిక



**మంచిర్యాల, 22, నవంబర్ (ప్రజాజ్యోతి) :** రాష్ట్రస్థాయి ఎస్జిఎఫ్ యు–19 క్రికెట్ పోటీలకు తెలంగాణ మోడల్ స్కూల్ మంచిర్యాల విద్యార్థి నితిన్ ఎంపికయ్యారని పిడి ఎన్ సుదీప్ శనివారం తెలిపారు. ఈ నెల 13న అదిలాబాద్‌లో జరిగిన ఎస్జిఎఫ్ యు–19 బాలుర అండ్ బాలికల క్రికెట్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు జరిగాయని, దాంట్లో తెలంగాణ మోడల్ స్కూల్ మంచిర్యాల రాజీవ్ నగర్ పాఠశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థి ప్రతిభ చూపారన్నారు. ఈ నెల 23 నుంచి 26 వరకు హైదరాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో ఈ విద్యార్థి పాల్గొనబోతున్నరని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నితిన్ ను పాఠశాల ప్రిన్సిపల్, డిఇఓ అంజయ్య, ఎస్జిఎఫ్ సెక్రటరీ బాబురావు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## భారతీయుల్లో దేశభక్తిని నింపిన వందేమాతరం

**– సామూహిక గేయాలాపన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి**







**నిర్మల్, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫినగర్ లో స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది మంది భారతీయుల్లో వందేమాతరం గేయం దేశభక్తిని నింపిందని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. భారత జాతీయ గేయం వందేమాతరం 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ లో గల తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో సామూహిక వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులతో కలిసి వందే మాతరం గేయం సామూహిక గేయాలాపన వేడుకలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. బంకించంద్ర చటర్జీ జ్ఞాపకార్థం, యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు వందేమాతర%శ్% 150 సంవత్సరాల వేడుకలు దేశవ్యాప్తంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వందేమాతర గేయం స్ఫూర్తితో స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా విప్లవకారులు పోరాటంచేశారని పేర్కొన్నారు. స్థానిక గురుకుల పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 10వ తరగతి విద్యార్థిని శ్రీజ అర్ధగంటలో ఎమ్మెల్యే చిత్రపటాన్ని వేసి బహూకరించారు. అనంతరం ఖేలో ఇండియా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గారు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, పాఠశాల ప్రిన్సిపల్ డేనియల్, బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, సత్యం చంద్రకాంత్, విలాస్, కార్తీక్, సాయి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి ధర్మ సభ విజయవంతం చేయండి

**– తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య**



**నిర్మల్, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు రాజ్యాంగ విరుద్ధంగా చట్ట విరుద్ధ ఎస్టీ జాబితాలో కొనసాగుతున్న లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న ఆదివారం రోజు ఉట్నూర్ లోనీ ఎంపీడీఓ గ్రౌండ్స్ లో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీల ధర్మ యుద్ధ భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి.

తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాల నుండి లంబాడ సోదరులు చట్ట విరుద్ధంగా రాజ్యాంగ విరుద్ధంగా ఆదివాసి తెగలకు అందవలసిన రిజర్వేషన్స్ విద్య వైద్యం ఉద్యోగం ఉపాధి అభివృద్ధి సంక్షేమ పథకాలన్నీ అన్ని కూడా లంబాడ సోదరులే అనుభవిస్తూ నేడు ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తూ వస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా మేము చేస్తున్న ప్రజా పోరాటం న్యాయపోరాటం రాజకీయం పోరాటలకు అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు బుద్ధి జీవులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు సహాయ సహకారాలు అందించి ఉట్నూర్‌లో 23న జరిగే ఆదివాసీల ధర్మ యుద్ధ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాం.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి





**నిర్మల్, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈనెల 23 ఆదివారం రోజున జరిగే నేషనల్ మీన్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న తెలిపారు. జిల్లాలోని 84 ప్రభుత్వ, జడ్పీ పాఠశాలల నుండి 1043 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష కొరకు ఖానాపూర్‌లో బాలికల పాఠశాల, నిర్మల్‌లో జిమిరాస్పేట్ పాఠశాల, కస్బా పాఠశాల, బైంసాలో ఆశ్రమ బాలికల పాఠశాల, ప్రభుత్వ బాలుర పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ పరీక్ష ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతున్నదని వెల్లడించారు. పరీక్ష రాసే అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాలకు అరగంట ముందుగానే చేరుకోవాలని సూచించారు .ఒక నిమిషం కూడా ఆలస్యమైతే అనుమతించే ప్రసక్తి లేదని వెల్లడించారు. ప్రత్యేకంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్, సెంటర్ లేవల్ అబ్జర్వర్ లతోపాటు చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్ష జరిగే సమయంలో ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని జిరాక్స్ సెంటర్లన్నీ మూసి వేయబడి ఉంటాయని వెల్లడించారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష కేంద్రాలలో మెడికల్ సిబ్బంది ఉంటారని చెప్పారు .పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

# గోనుపాడులో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ





**గద్వాల నవంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):** గద్వాల మండలం గోనపాడు గ్రామంలో పండగ వాతావరణం లో ఘనంగా చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు,సామాజిక శ్రేయస్సు కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని,మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో,ధరూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శనివారం పండుగ వాతావరణం లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఒకప్పుడు మహిళలు బ్యాంకులకు వెళ్లాలన్న ఇబ్బంది పడే వారిని,గత 15, 20 సంవత్సరాలుగా మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఏర్పాటై ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తుండడంతో ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు.ఈ రుణాలతో పిండి గిర్నీల ఏర్పాటు, చేసిన ఆహార ఉత్పత్తుల తయారీ, ట్రాక్టర్స్,వరి కోత యంత్రాలు కొనుగోలు చేసి అద్దెకివ్వడం,ఇతర వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారన్నారు. గోనుపాడు గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు కానుందని,మహిళా సంఘాల సభ్యులు దీని నిర్వహణతో నెలకు సుమారు రూ.3 లక్షల ఆదాయాన్ని అర్జించవచ్చు అన్నారు.మహిళా సంఘాల ద్వారా బస్సులు నడిపేందుకు వీలుగా,వీటిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని,ఫలితంగా మహిళలు బస్సుల యజమానులుగా మారుతున్నారని,పెట్రోల్ బంకుల నిర్వహణ తో కూడా లాభాలు ఆర్జించవచ్చని పేర్కొన్నారు. మహిళలు వివిధ వృత్తులు, వ్యాపారాలకు సంబంధించి ప్రావీణ్యం పొందేలా గద్వాలలో త్వరలోనే మహిళ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,వారికి ఉచిత బస్సు ప్రయాణ అమలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.మహిళా సంఘాల సభ్యులందరూ వివిధ సమావేశాలు నిర్వహించుకున్న సందర్భాల్లో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చీరలను ధరించాలని సూచించారు.మహిళా సంఘాల సభ్యులకే కాక తెల్ల రేషన్ కార్డు కలిగి,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు కూడా ఈ చీరలను అందజేయడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తుండడంతో ఆయా గ్రూపులకు బ్యాంకుల ద్వారా రూ.20 లక్షల వరకు కూడా వడ్డీ లేని రుణాలు అందిస్తుండడం గర్వకారణం అన్నారు.ఈ రుణాలతో ఆయా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగడం సంతోషకరమన్నారు.జిల్లాలో గట్టు,మల్దకల్,అలంపూర్ మండలాల్లోనీ సంఘాలకు బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం రూ.30 లక్షల చొప్పున సబ్సిడీ మంజూరు చేసిందని, ఆయా సంఘాలు కేవలం రూ.6 లక్షలు చెల్లిస్తే బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీ ద్వారా నడిపిస్తే,వాటి అద్దెల రూపంలోనూ సంపాదించే అవకాశం ఏర్పడిందన్నారు. గద్వాల నవంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):గద్వాల మండలం గోనపాడు గ్రామంలో పండగ వాతావరణం లో ఘనంగా చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు,సామాజిక శ్రేయస్సు కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో, ధరూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శనివారం పండుగ వాతావరణం లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకప్పుడు మహిళలు బ్యాంకులకు వెళ్లాలన్న ఇబ్బంది పడే వారిని,గత 15, 20 సంవత్సరాలుగా మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఏర్పాటై ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తుండడంతో ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ఈ రుణాలతో పిండి గిర్నీల ఏర్పాటు,ఆహార ఉత్పత్తుల తయారీ,ట్రాక్టర్స్,వరి కోత యంత్రాలు కొనుగోలు చేసి అద్దెకివ్వడం,ఇతర వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారన్నారు. గోనుపాడు గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు కానుందని,మహిళా సంఘాల సభ్యులు దీని నిర్వహణతో నెలకు సుమారు రూ.3 లక్షల ఆదాయాన్ని అర్జించవచ్చు అన్నారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు నడిపేందుకు వీలుగా,వీటిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని, ఫలితంగా మహిళలు బస్సుల యజమానులుగా మారుతున్నారని,పెట్రోల్ బంకుల నిర్వహణ తో కూడా లాభాలు ఆర్జించవచ్చని పేర్కొన్నారు.మహిళలు వివిధ వృత్తులు,వ్యాపారాలకు సంబంధించి ప్రావీణ్యం పొందేలా గద్వాలలో త్వరలోనే మహిళ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,వారికి ఉచిత బస్సు ప్రయాణ అమలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.మహిళా సంఘాల సభ్యులందరూ వివిధ సమావేశాలు నిర్వహించుకున్న సందర్భాల్లో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చీరలను ధరించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకే కాక తెల్ల రేషన్ కార్డు కలిగి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు కూడా ఈ చీరలను అందజేయడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తుండడంతో ఆయా గ్రూపులకు బ్యాంకుల ద్వారా రూ.20 లక్షల వరకు కూడా వడ్డీ లేని రుణాలు అందిస్తుండడం గర్వకారణం అన్నారు.ఈ రుణాలతో ఆయా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగడం సంతోషకరమన్నారు.జిల్లాలో గట్టు,మల్దకల్,అలంపూర్ మండలాల్లోనీ సంఘాలకు బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం రూ.30 లక్షల చొప్పున సబ్సిడీ మంజూరు చేసిందని,ఆయా సంఘాలు కేవలం రూ.6 లక్షలు చెల్లిస్తే బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీ ద్వారా నడిపిస్తే,వాటి అద్దెల రూపంలోనూ సంపాదించే అవకాశం ఏర్పడిందన్నారు. మునుముందు జిల్లాలోని మిగతా మండలాల్లోని సంఘాలకు కూడా బస్సులు కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించి, మహిళలను బస్సులకు యజమానులను చేయడం జరుగుతుందన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలకు అప్పగించడంతో అక్కడ కూడా వారు సంపాదించుకునే అవకాశం కలిగిందన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించే కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించడం, గ్యాస్ సబ్సిడీ చెల్లిస్తుండడం, ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో జిల్లాలో వీటి నిర్మాణం వేగవంతం చేసినట్లు చెప్పారు. ర్యాలంపాడు వంటి ముంపు గ్రామాల్లో అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఒక్క గుడిసెలేని గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు నిర్మిస్తోందన్నారు. కొద్ది రోజుల కిందట గోనుపాడు గ్రామంలో మృతి చెందిన ఒక మహిళా సంఘ సభ్యురాలి అంత్యక్రియల నిమిత్తం గ్రామంలోని అన్ని సంఘాల సభ్యులు కలిసి రూ. 36 వేలు జమ చేసి వారి కుటుంబానికి అందజేయడం అభినందనీయమన్నారు. మహిళా సంఘాలతో ప్రతి ఒక్కరిలో సత్సంబంధాలు ఏర్పడడమే కాక,కలిసికట్టుగా ఉండేందుకు ఈ సంఘటన ఉదాహరణగా చెప్పవచ్చు అన్నారు.ప్రభుత్వం మరణించిన మహిళ సంఘాల సభ్యుల కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించేందుకు రూ.లక్ష బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 80,000 మందికి పైగా మహిళా సంఘాల సభ్యులు ఉన్నారని,వీరితోపాటు తెల్ల రేషన్ కార్డు కలిగిన 18 ఏళ్లు నిండిన ఆడపడుచులు అందరికీ ఇందిరమ్మ చీరలను ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల్లో లేని ఇతర ఆడబిడ్డలను కూడా సంఘాల్లో చేరేలా ప్రోత్సహించాలని,ఫలితంగా కుటుంబ నిర్వహణలో మహిళలు కీలక శక్తిగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు.మహిళలను ప్రోత్సహిస్తే ఏ రంగంలోనైనా రాణిస్తారని,ఫలితంగా వారి కుటుంబ అభివృద్ధితోపాటు దేశ ప్రగతిలో ముఖ్య భూమిక వహిస్తారనడంలో అతిశయోక్తి లేదన్నారు.ధరూరు మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.అలాగే జిల్లాలో గ్రామ మహిళా సమాఖ్య భవనాలు లేని మిగతా గ్రామాల్లో కూడా భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే తో కలిసి కలెక్టర్ పలువురు మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు,ఎంపీడీవోలు శైలజ,కృష్ణమోహన్, తహసిల్దార్ నరేందర్,డిపిఎం అరుణ,ఆయా మండలాల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి, సంగీత,ఇతర సభ్యులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు,నేతలు, మహిళ సంఘాల సభ్యులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.మిగతా మండలాల్లోని సంఘాలకు కూడా బస్సులు కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించి,మహిళలను బస్సులకు యజమానులను చేయడం జరుగుతుందన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలకు అప్పగించడంతో అక్కడ కూడా వారు సంపాదించుకునే అవకాశం కలిగిందన్నారు.200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించే కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించడం,గ్యాస్ సబ్సిడీ చెల్లిస్తుండడం,ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో జిల్లాలో వీటి నిర్మాణం వేగవంతం చేసినట్లు చెప్పారు. ర్యాలంపాడు వంటి ముంపు గ్రామాల్లో అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఒక్క గుడిసెలేని గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు నిర్మిస్తోందన్నారు.కొద్ది రోజుల కిందట గోనుపాడు గ్రామంలో మృతి చెందిన ఒక మహిళా సంఘ సభ్యురాలి అంత్యక్రియల నిమిత్తం గ్రామంలోని అన్ని సంఘాల సభ్యులు కలిసి రూ.36 వేలు జమ చేసి వారి కుటుంబానికి అందజేయడం అభినందనీయమన్నారు.మహిళా సంఘాలతో ప్రతి ఒక్కరిలో సత్సంబంధాలు ఏర్పడడమే కాక,కలిసికట్టుగా ఉండేందుకు ఈ సంఘటన ఉదాహరణగా చెప్పవచ్చు అన్నారు.ప్రభుత్వం మరణించిన మహిళ సంఘాల సభ్యుల కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించేందుకు రూ.లక్ష బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.జిల్లాలో 80,000 మందికి పైగా మహిళా సంఘాల సభ్యులు ఉన్నారని,వీరితోపాటు తెల్ల రేషన్ కార్డు కలిగిన 18 ఏళ్లు నిండిన ఆడపడుచులు అందరికీ ఇందిరమ్మ చీరలను ఇవ్వడం జరుగుతుందన్నారు.మహిళా సంఘాల్లో లేని ఇతర ఆడబిడ్డలను కూడా సంఘాల్లో చేరేలా ప్రోత్సహించాలని,ఫలితంగా కుటుంబ నిర్వహణలో మహిళలు కీలక శక్తిగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు.మహిళలను ప్రోత్సహిస్తే ఏ రంగంలోనైనా రాణిస్తారని,ఫలితంగా వారి కుటుంబ అభివృద్ధితోపాటు దేశ ప్రగతిలో ముఖ్య భూమిక వహిస్తారనడంలో అతిశయోక్తి లేదన్నారు.ధరూరు మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.అలాగే జిల్లాలో గ్రామ మహిళా సమాఖ్య భవనాలు లేని మిగతా గ్రామాల్లో కూడా భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే తో కలిసి కలెక్టర్ పలువురు మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, ఎంపీడీవోలు శైలజ, కృష్ణమోహన్, తహసిల్దార్ నరేందర్,డిపిఎం అరుణ,ఆయా మండలాల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి,సంగీత,ఇతర సభ్యులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు,మహిళ సంఘాల సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆర్థిక స్వావలంబనే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం..!

– మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా చర్యలు – గ్రామ గ్రామాన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం – ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని, మహిళా ఆర్థిక స్వావలంబనను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందని వనపర్తిఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి జంగమయ్యపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పనులు చేపట్టిందన్నారు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు, ఆదర్శ పాఠశాలలో మహిళా అధ్యక్షురాలు, పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసి బస్సుల కొనుగోలులో మహిళా సమాఖ్యల భాగస్వామ్యం, వడ్డీ లేని రుణాలు, విద్యార్థులకు వసతి మెస్ చార్జీల పెంపు లాంటి అనేక పథకాలను మహిళలకు ఉపయోగపడే విధంగా అనునిత్యం మహిళా అభ్యున్నతి కోసం ప్రభుత్వం పాటుపడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రం లోని కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. సొంత కూతురికి, సొంత చెల్లెలికి విలువ ఇవ్వకుండా మాట్లాడే బిఆర్ఎస్ నాయకులు నేడు నీతులు వల్లించడం విడ్డూరమన్నారు. పదేళ్ల కాలంలో మహిళలను పట్టించుకోని నాయకులు నేడు గ్రామాల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై అబద్ధాలు ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించి తనకు బలంగా నిలవాలని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి సులభం అవుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఇతర పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే వారు అభివృద్ధి వికాసానికి ఆటంకంగా మారవచ్చని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మాజీ జడ్పిటిసి లు వెంకటస్వామి, రమేష్ గౌడ్, వేణుగోపాల్, నాయకులు మణిగిల్ల తిరుపతి రెడ్డి, శ్రీశైలం యాదవ్, మహిళా సమాఖ్య సభ్యురాలు అధికారులు దళితులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర (తిమ్మప్ప స్వామి) బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**గద్వాల నవంబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్):** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం కేంద్రంలోని శ్రీ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (తిమ్మప్ప స్వామి) త్వరలో జరగబోయే జాతర బ్రోచర్ పత్రికను ఎమ్మెల్యే



బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వ్యవస్థాపక చైర్మన్ ప్రహల్లాద రావు,మాజీ ఎంపీపీ రాజారెడ్డి,మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీతారాం రెడ్డి, నాయకులు వెంకటన్న, నర్సింహులు, నరేందర్, సవారన్న, నాగేంద్ర యాదవ్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో రాణించండి

– యువత ప్రతిభ వెలికితీయడానికి యువజనోత్సవాలను సద్వినియోగం చేసుకోండి
– కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):** జిల్లాలోని యువత తమలో దాగి ఉన్న కళను ప్రదర్శించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేందుకు జిల్లా స్థాయి యువజనోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్థానిక బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జనవరి, 12న జరిగే స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని గ్రామీణ ప్రాంతాల్లోని యువత కళను వెలికి తీసి ఉత్తమంగా రాణించిన కళాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయిలో పంపించేందుకు నిర్వహిస్తున్న యువజనోత్సవ కార్యక్రమంలో ఫోక్ డ్యాన్స్, చిత్ర లేఖనం, పాటలు, వక్తృవ, ఉపన్యాస పోటీలు తదితర 7 రంగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని అలుపెరగకుండా సాధన వైపు దూసుకెళ్లాలని సూచించారు. యువత తమ అత్యుత్తమ కళా ప్రదర్శన ద్వారా డిసెంబర్ లో జరిగే రాష్ట్ర స్థాయి, జనవరి 12న జరిగే జాతీయ స్థాయి యువజనోత్సవ వేడుకల్లో రాణించి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్థానికంగా ఉన్న ఇండోర్ స్టేడియాన్ని యువత సద్వినియోగం చేసుకొని, శారీరక దృఢత్వంతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అధికారి సుధీర్ రెడ్డి యువజనోత్సవాల ప్రాధాన్యతను యువతకు వివరించారు. జిల్లా విద్యా అధికారి అబ్దుల్ ఘని, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, డిప్యూటీ కలెక్టర్ శ్రావ్య, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఆనంద్, పి.డి సురేందర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తులు శాశ్వతం కావు చదువే శాశ్వత సంపద

– ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
– ఎన్ఎంఎంఎస్ ప్రత్యేక శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో ఎమ్మెల్యే సందేశం

**మహబూబ్ నగర్ నవంబర్ 22 ( ప్రజా జ్యోతి బ్యూరో )** చదువే మన జీవితాన్ని ఉన్నతస్థాయికి తీసుకెళ్లగలదని, ఆస్తులు ఎప్పుడో ఒక రోజు నశించినా విద్య మాత్రం శాశ్వతమై ఉంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గొల్లపల్లి శ్రీ లలితాంబిక తపోవనంలో మహబూబ్‌నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రత్యేక శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలల నుంచి 8వ తరగతి చదువుతున్న 600 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి, అందులో మెరిట్ సాధించిన 150 మందికి పది రోజులపాటు ప్రశాంత వాతావరణంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చిన విషయం ఈ సందర్భంగా వెల్లడైంది.ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ పరీక్షలపై అవగాహన పెరిగిందని, ఇక్కడ శిక్షణ పొందిన పిల్లలు అధిక సంఖ్యలో మెరిట్ సాధిస్తారనే నమ్మకం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, ఉపాధ్యాయులు గుర్తించి ప్రోత్సహిస్తే వారు జాతీయ స్థాయిలో సత్తా చాటగలరని అన్నారు. ఉపాధ్యాయులు పడుతున్న తపన అభినందనీయమన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ విద్యార్థులకు ఐఐటి సీట్లు – ప్రత్యేక శిక్షణ శిబిరాల విస్తరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి సాధించిన ఐఐటి కళాశాలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ విద్యార్థులే సీట్లు సాధించాల్సిన అవసరం ఉందన్న ఎమ్మెల్యే, ఇందుకోసం ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. మహబూబ్‌నగర్‌లో డిజిటల్ గ్రంథాలయాలు విద్యార్థుల విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకునేలా నగరంలో డిజిటల్ గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తామని, తెలుగు – ఇంగ్లీషు సహా విలువైన పుస్తకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వచ్చే వారం బీసీ సంక్షేమ హాస్టల్‌లో మొదటి విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. తపోవనం వేదికగా క్రమశిక్షణతో శిక్షణ %–% తల్లిదండ్రులకు సూచనలుతపోవనంలో శిక్షణ పొందిన విద్యార్థులు క్రమశిక్షణగా వ్యవహరించారని, వీరిలో చాలామంది రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరుస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు పిల్లలను మొబైల్ ఫోన్ల నుండి దూరంగా ఉంచాలని సూచించారు. శిక్షణ శిబిరం కోసం అన్ని విధాలా సహాయసహకారాలు అందించిన శ్రీ లలితాంబిక తపోవనం కమిటీ చైర్మన్ జి. భాస్కర్‌కు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అవోపా సభ్యులు అందించిన బహుమతులను విద్యార్థులకు ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముందు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తపోవనం అధ్యక్షుడు భాస్కర్, వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షుడు రవీందర్, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, సిఎంఓ సుధాకర్ రెడ్డి, ఎంఇఓ






మంజులాదేవి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా వెంకటేష్, యువజన సంఘం సభ్యులు ప్రమోద్, వందేమాతరం కో ఆర్డినేటర్ రవీందర్, జడ్చర్ల అవోపా సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డ్రా పద్ధతిలో వార్డు సభ్యుల రిజర్వేషన్స్



**ఆత్మకూరు /దామెర, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :** డ్రా పద్ధతిలో వార్డు సభ్యుల రిజర్వేషన్స్ ఖరారు చేశారు. శనివారం ఆత్మకూరు, దామెర మండలాల్లోని వివిధ గ్రామాల వార్డు సభ్యుల రిజర్వేషన్లను అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల సమక్షములో ఆత్మకూరు, దామెర ఎంపిడీవో లు ఖరారు చేశారు. నేడు సర్పంచ్ రిజర్వేషన్స్.. : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆత్మకూరు, దామెర మండలాల్లోని అన్ని గ్రామాల సర్పంచుల రిజర్వేషన్లను నేడు ఆదివారం ఉ.9.00 గంటలకు హనుమకొండ కలెక్టరేట్ నందు అన్ని రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధుల సమక్షములో లాటరీ పద్ధతిలో ఖరారు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

– మాజీ ఎమ్మెల్యే చల్లా



**నడికూడ, నవంబర్ 22,(ప్రజాజ్యోతి) :** కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం నడికుడ మండల కేంద్రంలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు దుప్పటి రవి, తాళ్ళ మల్లయ్య,తాళ్ళ సమ్మయ్య కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి వారి మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# అధిక డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవు

మున్సిపల్ కమిషనర్ కే సుష్మ



**పరకాల, నవంబర్ 22, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలోని తైబజార్ లీజు దారుడు మార్కెట్లో అధిక డబ్బులు వసూలు చేస్తున్నాడని ఫిర్యాదు అందడంతో శనివారం రోజు పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ సంబంధిత లీజు దారులను మందలించడం జరిగింది. పట్టణంలోని పర్మిషన్ ఇచ్చిన ప్రాంతాలలోని లీజు వసూలు చేయాలని అంతకుమించి వసూలు చేస్తే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరినైనా వేధింపులు గురి చేస్తే మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కూరగాయల వ్యాపారులను కోరారు.

# మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాలలో కుడా చైర్మన్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 22, (ప్రజాజ్యోతి) :** మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట వరంగల్ జిల్లాకు సంబందించి నక్కలగుట్ట లోని డిసిసిబి బ్యాంక్ హల్ లో మరియు హనుమకొండ జిల్లాకు సంబందించి నక్కలగుట్ట లోని హరిత కాకతీయ హోటల్ లో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని వరంగల్ ఎంపి కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ మార్నెని రవీందర్ రావు, కలెక్టర్ సత్యశారద దేవి, స్నేహ శభరీష్, జేసీ సంధ్యారాణిలు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ "ఇందిర మహిళా శక్తి యూనిఫామ్ సారీస్ పంపిణీ కార్యక్రమం" అనేది తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా అమలు చేస్తున్న ఒక పథకం అని. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచితంగా నాణ్యమైన చేనేత చీరలు పంపిణీ చేస్తామని... ఈ కార్యక్రమాన్ని మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి నాడు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇందుకోసం మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అనే నినాదంతో తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం తెలంగాణ సంప్రదాయమని, అందుకనుగుణంగానే ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డనూ తోబుట్టువుగా భావించి చీర పెడుతోందని చెప్పారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం వివిధ జిల్లాలకు చెందిన మహిళా సమాఖ్య ప్రతినిధులకు చీరలు అందించి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. పరిపాలనలో ఇందిరాగాంధీ ఒక రోల్ మోడల్ అని, బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని కొనియాడారు. దేశంలో అనేక విప్లవాత్మకమైన, స్ఫూర్తిదాయకమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. "ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లతోపాటు మహిళా సంఘాలకు జీరో వడ్డీ రుణాలు, పెట్రోల్ బంక్‌లు అప్పగించడం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతోపాటు బస్సులకు యజమానులను కూడా ఆడబిడ్డలను చేశాం.' అని వివరించారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళతామని, ఇందుకోసం అమెజాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు.

# వైన్స్ షాపులు విద్యాలయాలకు, దేవాలయాలకు 100 మీటర్ల దూరం ఉండాలి




**పరకాల, నవంబర్ 22,(ప్రజా జ్యోతి) :** భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజులు నిరంజన్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ %ఇ% ప్రొవిషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పరకాల పట్టణ గ్రామదేవతలైన కనకదుర్గమ్మ మధన పోచమ్మ దేవాలయం పూర్వం నుండి వందల సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయం పట్టణంలోని అనేక కులాల వారికి ఇలవేల్పుగా ఉన్న దేవాలయం ఇది అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు, నిత్యం అన్నదానాలు, నిత్య హోమాలతో అంగరంగ వైభవంగా నిర్వహించే సాంప్రదాయం కలిగిన దేవాలయం ఇది. ఇంతటి ప్రత్యేకత కలిగిన దేవాలయానికి కేవలం 20 మీటర్లు కేంబ్రిడ్జి బ్రిడ్జి పాఠశాలకు 80 మీటర్ లోపల వైన్స్ ఏర్పాటుచేసి, భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసినన శివ వైన్స్ అక్కడినుండి దూరంగా తరలించి భక్తుల మనోభావాలను, అదేవిధంగా ఆలయ పవిత్రతను కాపాడాలని ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాలని, ఇట్టి వైన్స్ లో మద్యం కొనుగోలు చేసిన వినియోగదారులు అట్టి మద్యం సీసాలను గుడి ప్రాంగణంలో తాగుతూ ఆలయాన్ని అపవిత్రం చేస్తున్నారు. దయచేసి ఇది శాంతి భద్రతల సమస్యగా తలెత్తడానికి ముందే తగు చర్యలు తీసుకొని ఇట్టి వైన్స్ ఆలయానికి దూరంగా ఏర్పాటు చేయాలని, భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, నాయకులు కుక్కల విజయ్ కుమార్, దంచనాదుల సత్యనారాయణ, మిడిదొడ్డి నరేష్, నాగెల్లి రంజిత్, దార్న సునీల్, ముత్యాల దేవేందర్, సారంగ నరేష్, సందీప్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రైతులను రాజులుగా నిలబెట్టాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్





**నల్లబెల్లి/ నవంబర్ 22 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నల్లబెల్లి మండలం ముచ్చింపుల, రంగాపురం, రేలకుంట గ్రామాల మహిళా సంఘాల ప్రతినిధులు ఇస్తారి వాసవి, ఉప్పుల సృజన, వెంగళదాసు మంజుల ఆధ్వర్యంలో, ఏపీఎం సుధాకర్ సమన్వయంతో, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జంగిలి మమత అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. తరువాత జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. అన్నదాతకు అండగా నిలిచే విధంగా తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేసిందని, వరి ధాన్యానికి మద్దతు ధర 2389 రూపాయలతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించడం రైతులకు పెద్ద సహాయమని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులను రాజులుగా నిలబెట్టాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని శ్రీనివాస్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలంటూ సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రజిత బన్న, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దూరి తిరుపతిరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఇస్తారి శేఖర్ గౌడ్, వైనాల అశోక్, నాయకులు ఎర్రబెల్లి రఘుపతిరావు, జిల్లా మునీందర్, జెట్టి రామ్మూర్తి, వెంగళదాసు రమేష్, జంగిలి మోహన్, జంగిలి శంకరయ్య, సిసి సాంబయ్య, ఏఈఓ శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

# జానపద గిరిజన విజ్ఞాన పీఠం కళాకారులను ప్రోత్సహిస్తుంది

– ప్రపంచ ఖ్యాతిగాంచిన మైక్రో ఆర్టిస్ట్ మట్టెవాడ అజయ కుమార్‌ను సత్కరించిన పీఠం – పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న



**హనుమకొండ నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :** జానపద గిరిజన విజ్ఞానపీఠం కళాకారులను ప్రోత్స హిస్తుందని, పరిశోధనలతో జానపద, గిరిజన కళలను, కళాకారులను వెలికి తీయడం జరిగిందని, ఇంకా పరిశోధనలు జరగాలని జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అన్నారు. వరంగల్ హంటరోడ్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠంలో శనివారం ప్రపంచవ్యాప్తంగా సూక్ష్మశిల్పకళలో విశిష్ఠకీర్తిని సాధించిన వరంగల్ కు చెందిన మైక్రోఆర్టిస్ట్ మట్టెవాడ అజయ కుమార్‌ను పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ సూక్ష్మ శిల్పకళ రంగంలో అసాధారణ కళాత్మకత, కచ్చితత్వం, సృజనాత్మకత అచంచలమైన అంకితభావం మైక్రోఆర్టిస్ట్ అజయ్ కుమార్ సొంతమని కొనియాడారు. మైక్రోఆర్టిస్ట్ మట్టెవాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కళల పట్ల అవగాహన పెంచుకోవాలని, పీఠంలో తన సూక్ష్మశిల్పాల ప్రదర్శన ఏర్పాటు చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అమేర్ అలీఖాన్, పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ చూరేపల్లి రవి కుమార్, అబ్బు గోపాల్ రెడ్డి, డాక్టర్ సునీత, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా నతీష్, డిటిపి ఆపరేటర్ పరావస్తు విజయలక్ష్మి, బుక్ బేరర్ సిద్దోజు సునంద, సిబ్బంది అంజనేయులు, ఆశోక్, సులోచన, పరిశోధకులు సోనబోయిన నతీష్, శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేని పత్తి కొనుగోలుదారులకు హెచ్చరిక



**పరకాల, నవంబర్ 22,(ప్రజా జ్యోతి) :** పరకాల వ్యవసాయ మార్కెట్ పరిధిలో వచ్చేటువంటి పరకాల పట్టణ పరకాల మండలం నడికూడ మండలం శాయంపేట మండలం పరిధిలో ఉన్నటువంటి పత్తి మరియు మొక్కజొన్న కొనేటువంటి ఖరీదుదారులు ఎవరైతే ఉన్నారో వారందరికీ మార్కెట్ లైసెన్స్ తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలను పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజ రెడ్డి వివరించటం జరిగింది. మార్కెట్ ఖరీదు లైసెన్స్ లేకుండా మీరు రైతుల దగ్గర రైతుల పండించినటువంటి పంట కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరం మీకు ఇప్పటికే చాలా సమయం ఇవ్వడం జరిగింది. కొందరు లైసెన్స్ తీసుకున్నారు కొందరు లైసెన్స్ తీసుకోలేదు. ఇంకా లైసెన్స్ లేకుండా కొనుగోలు చేసేటువంటి వ్యాపారస్తులు ఎవరైతే ఉన్నారో మీకు వారం రోజుల టైం ఇవ్వడం జరిగింది. ఈ వారం రోజుల్లోగా మీరు లైసెన్స్ అప్లై చేసుకొని ఎడల మీపై చర్యలు తీసుకోబడును .మీకు ఎటువంటి సహాయం కావాలన్నా మా మార్కెట్ వ్యవస్థ ఎప్పటికి సిద్ధంగా ఉంటుంది మీరు చెల్లించేటువంటి బ్యాంకు గ్యారంటీని కూడా తగ్గించడం జరిగింది. వారం రోజుల లోగా లైసెన్స్ లేకుండా కొనుగోలు చేసేటువంటి వ్యాపారస్తులు కొనుగోలుదారులు దయచేసి మార్కెట్ చట్టాన్ని గౌరవించి మార్కెట్ కొనుగోలు లైసెన్స్ తీసుకోగలరు. లేనిచో మీ పై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును దయచేసి మీరు మార్కెట్ వ్యవస్థను గౌరవించండి మార్కెట్ అభివృద్ధికి కృషి చేయండి మేము అన్నివేళలా రైతులకు రైతు పండించినటువంటి పంట కొనేటటువంటి ఖరీదారులకు మార్కెట్ వ్యవస్థ ఎప్పటికీ అందుబాటులో ఉంటుంది.


# మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన వరంగల్ పోలీస్ కమిషనర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 22, (ప్రజాజ్యోతి) :** నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ రెండవ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని. అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని వరంగల్ కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎదైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వేలిముద్రలతో ఇతర సాక్ష్యాధారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన అధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాధమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని. ఈ మొబైల్ వాహనం లో విధులు నిర్వహించేందుకు ఆరుగురు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందజేయడం జరిగిందని సీపీ తెలియజేసారు. ఈ కార్యక్రమం డిసిపి అంకిత్ కుమార్,గుణ శేఖర్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్, శ్రీనివాస్‌తో పాటు ఏసీపీలు, ఆర్.ఐ లు, ఫింగర్ ప్రింట్ ఇన్స్ స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు సమృద్ధిగా యూరియా పురుగుమందుల లింకులు అవసరం లేదు

– మండల వ్యవసాయ అధికారి రజిత బన్న



**నల్లబెల్లి/ నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :** రబ్బి పంటల సాగుకు జిల్లా వ్యవసాయ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పురుగుమందుల లింకులు లేకుండానే రైతులకు యూరియా అందజేయాలని మండలంలోని ఎరువుల వ్యాపారులకు వ్యవసాయ అధికారి బి. రజిత బన్న స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ, మండలంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని పేర్కొన్నారు. మార్క్‌ఫెడ్, ప్రైవేట్ డీలర్ల వద్ద కలిపి 120 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వివరించారు. గుండ్లపహాడ్, నాగరాజుపల్లె, రేలకుంట గ్రామాలకు మార్క్‌ఫెడ్ ద్వారా 55 టన్నులు, నల్లబెల్లి.రేలకుంట మండలంలోని ప్రైవేట్ డీలర్ల వద్ద 65 టన్నుల నిల్వ ఉందని తెలిపారు. ఖరీఫ్ కాలం నుంచే యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని, రైతులు మార్క్‌ఫెడ్ సహకార సంఘాలు లేదా ప్రైవేట్ డీలర్ల వద్ద నుంచే సులభంగా ఎరువులు పొందవచ్చని రజిత స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనం కోసం యూరియా విక్రయం పూర్తిగా పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు.

# కొండూరు దుర్గమ్మ తల్లి వార్షిక మహోత్సవాలలో పాల్గొనాలనీ పరపాటి శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం

దుర్గమ్మ గుడి కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 22 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో నవంబర్ 26, 27, 28 తేదీలలో అత్యంత భక్తి శ్రద్దలతో జరగబోయే దుర్గమ్మ తల్లి వార్షిక మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొనాలని కోరుతు శనివారం కమిటీ సభ్యులు హైదరాబాద్ లో ఉన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించిన దుర్గమ్మ గుడి కమిటీ చైర్మన్ కర్ర రవీందర్ రెడ్డి మాజీ ప్రధాన కార్యదర్శి పులి సోమయ్య గౌడ్ బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శినేరల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంద ఉప్పలమ్మ కుటుంవాన్ని పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

– బియ్యం, నిత్యావసరాలు 5కేజీల నూనె క్యాన్ పంపిణీ



**రాయపర్తి నవంబర్ 22 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలోనీ ఎస్సి కాలనీలో నిరుపేద కుటుంబనికి చెందిన మంద ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా,శని వారం ఇటీవల ఇచ్చిన హామీ ప్రకారం కుటుంబ సభ్యులను పరామర్శించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి పీఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పాము మనోహర్, సదా శ్రీనివాస్, పోలేపక బిక్షపతి, పోలేపక మారయ్య, గిద్దె యాకయ్య, పోలేపక రాజు, మంద నర్సయ్య, కందుకూరి వెంకన్న, కందుకూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

– నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ఏటూర్ నాగారం నవంబర్ 22 ప్రజా జ్యోతి :** నిరుపేద ప్రజలు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పార్టీ నుండి అండదండలు పొందేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. మంత్రివర్యులు ధనసరి సీతక్క ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలమేరకు శనివారం ఏటూరు నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న,మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన జనగాం బుచ్చయ్య ఇటీవల మృతి చెందడంతో దశ దిన కార్యక్రమంనికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి కాంగ్రెస్ పార్టీ తరుపున 50 కేజీల బియ్యం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్సవడ్ల వెంకన్న,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ అధ్యక్షుడు ఎండీ సులేమాన్,మండల నాయకులు ఉమ్మనేని రమేష్,గంపల శివ కుమార్,టౌన్ ఉపాధ్యక్షులు మామిడి రాంబాబు,కందుకూరి రతన్,పడిదల హన్మంత్,కొండగొర్ల రాంబాబు సునారికాని శ్రీను జనగాం సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్ నోటిఫికేషన్ ఉప సంహరించుకోవాలి

**మోత్కూర్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి)**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ కార్మికులకు ప్రమాదకరంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉప సంహారించుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ( సిఐటీయూ) మోత్కూర్ మండల అధ్యక్షులు, కొంపల్లి గంగయ్య, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగులేబర్ కోడ్లు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు, వారి లాభలకోసంమే తప్ప, కార్మికులకు నష్టదాయాకమైన నిర్ణయమని పేర్కొన్నారు. కేంద్రం కార్మికుల నిబంధనలు, సంక్షేమాన్ని తొంగలోతొక్కి పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసమే 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని తెలిపారు. ఆత్మ నిబ్బర్ పేరుతో మోడీ సర్కార్ బరితెగించి ఈ చర్యలకు పూనుకుందని విమర్శించ్చారు. నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా 2025 జులై 9 న దేశవ్యాప్త సమ్మె వరకు ఐదెండ్లపాటు సమ్మెలు పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు. లేబర్ కోడ్ ల అమలు నిర్ణయంతో యాజమాన్యాల దోపిడీకి అంతే లేకుండ పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట పరిస్థితిలో లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా సమరశీల పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



## రోజురోజుకు పెరుగుతున్న వానరుల ఉచ్చాటన

### ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాల ప్రజలు

**మోత్కూర్ నవంబర్ 22 ప్రజా జ్యోతి):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల పరిధిలోని చాలా గ్రామాల్లో వానరుల సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. ఉదయం నుంచి



సాయంత్రం వరకు పంట పొలాలు, ఇళ్లు, చెరువు దారులు, గోదాంల వద్ద కనిపించే వానరులు గుంపులు ప్రజలకు గట్టి ఇబ్బందిగా మారాయి. పంటలకు నష్టం, ఇంటి వస్తువుల ధ్వంసం, పిల్లలు%-%వృద్ధులు బయటకు వెళ్లడానికి భయపడడం వంటి పరిస్థితులు గ్రామాల్లో సాధారణంగా మారిపోయాయి. వానరుల సంఖ్య పెరగడంతో అవి ఆహారం కోసం పొలాల్లోకి చేరి పత్తి, మక్కజొన్న, కాయగూరలు, పండ్ల తోటలకు గణనీయమైన నష్టం వాటిల్లుస్తున్నాయి. రైతులు ఎన్నోసార్లు తరిమినా కొద్ది సేపటికి మళ్లీ అదే దాడులు పునరావృతం అవుతున్నాయి. ఇంటి పైకప్పులపైకి ఎగబాకి దుస్తులు, పాత్రలు, నిల్వలో ఉన్న ఆహారాన్ని పడేసి ప్రజలను తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తున్నాయి. వానరుల పెరుగుదలకు అడవుల తగ్గుదల, గ్రామాల్లో వ్యర్థాలను బహిరంగంగా వేయడం, ఆహారం సులభంగా దొరికే పరిస్థితులు కూడా కారణంగా మారుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

## రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్‌కు రూపక్ ఎంపిక

### కోదాడ యువ ఆటగాడికి ఉమ్మడి జిల్లాల తరఫున అరుదైన అవకాశం

**కోదాడ టౌన్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):**
కోదాడ యువ ఆటగాడికి ఉమ్మడి జిల్లాల తరఫున అరుదైన అవకాశం దక్కిందని అకాడమీ కోచ్ అబూబకర్ సిద్దిఖ్ శనివారం తెలిపారు. సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాల మధ్య జరిగిన ఎంపిక మ్యాచ్‌లలో ప్రతిభ కనబరచిన బాణోతు రూపక్ రాష్ట్రస్థాయి అండర్%-%14 క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. 20 బంతుల్లో 8 బౌండరీలతో 36 పరుగులు చేసి నిలకడగా ఆడి సూర్యాపేట జట్టుకు విజయం తెచ్చిన రూపక్‌ను ఎంపికాధికారులు ప్రశంసించారు. అతడి ధాటిగా ఆడే తీరు, స్థిరత్వం, పోటీ పరిస్థితులను అర్థం చేసుకుని రాణించే శైలి అందరిని ఆకట్టుకుంది. రాష్ట్రస్థాయిలో కూడా రూపక్ మెరిసే అవకాశాలు ఉన్నాయని కోచ్ అబూబకర్ సిద్దిఖ్ నమ్మకం వ్యక్తం చేశారు. రూపక్‌కు శుభాకాంక్షలు తెలిపిన క్రికెట్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి సురేష్, గౌరవ అధ్యక్షుడు ఎండి సలీం షరీఫ్ రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. వేమూరి సతీష్, షేక్ ఖాజా మియా, జబ్బార్, ఏడుకొండలు, శ్రీకాంత్, బుల్లయ్య, శ్రీను, బాలరాజు తదితరులు రూపక్‌ను అభినందించారు.




## చిక్కుల లింగయ్య మరణం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**నార్కట్ పల్లి, నవంబర్ 22 ( ప్రజా జ్యోతి ):**
మండలంలో నీఎల్లారెడ్డిగూడెం గ్రామంలోకామ్రేడ్ చిక్కుల లింగయ్య(60) కొంతకాలంగా బాధపడుతూ అనారోగ్యంతో మృతి చెందారు . ఆయన మృతదేహంపై సిపిఐ(ఎం)పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ లింగయ్య విద్యార్థి దశ నుంచి అనేక ఉద్యమాలలో పాల్గొని నాలుగు పర్యాయాలు శాఖ కార్యదర్శిగా విద్యా కమిటీ చైర్మన్ గా మూడుసార్లు వార్డు మెంబర్ గా గెలిచి గ్రామానికి ఎంతో సేవ చేశారని అన్నారు. ఈయన



మరణం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని లింగయ్య గారిని ఆదర్శంగా తీసుకొని యువత ప్రజా ఉద్యమాలకు రావాలని అన్నారు సిపిఐ(ఎం)పార్టీ వారి కుటుంబానికి ప్రాగడ సానుభూతి తెలియజేస్తూ ఆ కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యుడు పుచ్చకాయల నర్సిరెడ్డి,ఎస్ఆర్ వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి చింతపల్లి బయన్న,పార్టీ మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు,కుమ్మరి శంకర్, కల్లూరి యాదమ్మ,దండు రవి, బోల్లెద్దు సైదులు, శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు, దండు శ్రీను, కల్లూరి సుందరయ్య, బొల్లు రవీందర్,సహాయ కార్యదర్శిలు అంతటి సత్యనారాయణ, మాడగోని సైదులు, దండు శంకర్, ఏనుగుల బిక్షం, చిక్కుల లింగయ్య, బొంగు లింగయ్య, ఎనుగుల వెంకన్న, గంధం కృష్ణ, కుమ్మరి పద్మ, కొరివి మనమ్మ, బొడ్డుపల్లి భాష, కత్తుల రవి, వడ్డేపల్లి యాదయ్య పార్టీ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని నిరసన

**నాంపల్లి, నవంబర్,22(ప్రజా జ్యోతి):**
నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికుల శ్రమను దోచుకుంటున్న కేంద్ర ప్రభుత్వం




కార్మిక వర్గ హక్కుల సాధన కోసం కార్మికులందరూ సమరశీల ఉ ద్యమాలకు సిద్ధం కావాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత పిలుపునిచ్చారు. శనివారం నాంపల్లి మండల కేంద్రంలో లేబర్ కోడ్స్ అమలుకు జారీ చేసిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల జెండా బ్యార్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్స్ కు అమలు కు జారీ చేసిన నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేసేంతవరకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా సమరశీల ఉ ద్యమాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. కార్మిక వర్గ సమస్యలపై చర్చించడానికి నవంబర్ 29, 30న నల్లగొండలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు అబ్బనబోయిన వెంకటయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవల్లి యాదయ్య, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పిల్లి మోహన్, సిఐటియు మండల నాయకులు గాదేపాక మరియమ్మ, సులోచన, ఈరమ్మ, పద్మ, ఎల్లయ్య, నాగార్జున, వెంకటయ్య, ఎల్లేష్, శ్రావణ్, రామస్వామి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల రుణమాఫీ నిధులు విడుదలపట్ల హర్షం

**మోత్కూర్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి)**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ చేనేత వృత్తిని నమ్ముకొని జీవనం. సాగిస్తున్న చేనేత కార్మికులకు రుణమాఫీ కోసం 33 కోట్ల రూపాయలను విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత జౌళి శాఖ మాత్యులు, తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు,కమర్థపు మురళి లకు,కృతజ్ఞతలుతెలుపుతూన్న చేనేత కార్మిక సంఘం



చేనేతరాష్ట్ర ఉపాధ్యక్షులు, పోచం కన్నయ్య, మోత్కూర్ పద్మశాలి కాలనీలో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో సంతోషం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత కార్మికులకు పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్న డూప్లికేట్ ప్రింటింగ్ వస్త్రాలను అరికట్టాలని జియో ట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి నేతన్నభరోసా పథకం వర్తింపజేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు, వంగరి రాములు, వంగరి యాదగిరి, పోచంరాజు దోర్నాల, మత్స్యగిరి, వంగరి ధనమ్మ, పోచం లక్ష్మి, రేగోటి రమాదేవి, గుర్రం అంబదాస్, తాటి లక్ష్మణ్, కందుల వెంకన్న, తవిటి హరినాథ్, తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## యుద్ధ పాతిపదికన గుండ్ల గూడెం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలి

### రెండవ రోజుకు చేరిన బిజెపి రిలే నిరాహార దీక్ష

**ఆలేరు, నవంబర్ 22 (ప్రజా జ్యోతి ):**
యుద్ధ ప్రాతిపదికన గుండ్ల గూడెం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని పూర్తి చేయాలని బిజెపి ఆలేరు మండల పార్టీ అధ్యక్షులు కుమారస్వామి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. గుండ్లగూడెం రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలని బిజెపి ఆధ్వర్యంలో గుండ్ల గూడెం గేటు వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్ల గూడెం శివ లాల్ తండా పటేల్ గూడెం శ్రీనివాసపురం గ్రామాల్లో దాదాపు 8వేల మంది ప్రజలు ఉన్నారు. గతంలో జాతీయ రహదారిగా ఉ న్నప్పుడు వందలకొద్దీ వాహనాలు ఈ దారి గుండా వెళ్లేవి గేటు కారణంగా 20 సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్య వైద్యం ఉ ద్యోగం తోపాటు ఇతర అవసరాల కోసం వందల మంది ఈ గేటు ద్వారా ప్రయాణం చేస్తున్నారు. గేటు ప్రతి పది నిమిషాలకు ఒకసారి గేటు పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పరీక్ష టైంలో విద్యార్థులు గేటు కారణంగా సమయానికి విద్యాసంస్థలకు చేరుకోలేకపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్ కి వెళ్లేవారు గేటు పడడంతో సమయానికి




ఆసుపత్రికి వెళ్లలేక ఇప్పటికే చాలామంది మృతి చెందారు. రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం లేదు దీంతో జాప్యం జరుగుతుంది. ఎన్నికల ముందు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తానని ఆయా గ్రామాల ప్రజలకు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు చొరవ చూపి తొందరగా అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. రిలే నిరాహార దీక్షకు గుండ్లగూడెం పటేల్ గూడెం శివ లాల్ తండా శ్రీనివాసపురం గ్రామాల మహిళలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు శేషత్వం అమరేందర్ ఎలగల వెంకటేష్ ఆయా గ్రామాలకు అధ్యక్షులు మైదం రాంప్రసాద్ బైరి మహేందర్ గౌడ్ గాదె వాసు జిల్లా నాయకులు వద్దేమాన్ నరేందర్ బందెల సుభాష్ బడుగు జాంగిర్ కంతుల శంకర్ గిరబోయిన పరుశరాములు కొత్తపెల్లి శివ చౌడబోయిన సంతోష్ కంసాని బన్నీ శ్రీకాంత్ ప్రసాద్ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెద వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి బొంత శ్రీనివాస్ రెడ్డి: కాసాని కిషోర్

**నడిగూడెం, నవంబర్ 22, ప్రజా జ్యోతి:**
బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి కామ్రేడ్ బొంత శ్రీనివాస్ రెడ్డి అని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ




కార్యాలయంలో తాడ్వాయి సింగిల్ విండో మాజీ చైర్మన్, డివైఎఫ్ఐ కోదాడ డివిజన్ మాజీ అధ్యక్షులు మునగాల మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన స్వర్గీయ బొంత శ్రీనివాస్ రెడ్డి 18 వర్ధంతిని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ నిబద్ధతగల కమ్యూనిస్టు నాయకునిగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేసేవాడని తెలిపారు. యువతీ, యువకులు బొంత శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధన కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు జమ్మి ఎల్లయ్య నాయకులు కాసాని రాంబాబు,గోలి సతీష్,బ్రహ్మయ్య,బాబు,నాగేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గీతన్నల రణభేరి బహిరంగ సభ జయప్రదం చేయండి

### కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూపటి వెంకటేష్

**ఆలేరు నవంబర్ 22 ప్రజా జ్యోతి:**
ఈనెల 28న తేదీన సూర్యాపేటలో జరిగే గీతన్నల రణబేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్, రాష్ట్ర నాయకులు మోరీగాడి చంద్ర శేఖర్ అన్నారు. శని వారం ఆలేరు మండల కేంద్రంలో మహాసభల కర పత్రం కల్లు గీత కార్మిక సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈనెల 28న సూర్యాపేటలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని వేలాదిగా గీత కార్మికులు తరలి రావాలని ఆయన గీత కార్మికులకు పిలుపునిచ్చారు. బహిరంగ సభ అనంతరం 29,30 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘమ ని,ఈ 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించాం. సొసైటీలు, టిఎఫ్ టి లు, పెన్షన్, ఎక్స్‌గ్రేషియా లాంటి కొన్ని హక్కులు సాధించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తి గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపే లేదని, కేంద్ర బిజెపి ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఒక్క పథకం కూడా పెట్టలేదని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని, ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు



పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలన్నారు. నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కొరకొప్పుల కిష్టయ్య ,నల్లమాస తులసయ్య , సూదగాని పరుశ రాములు,మిట్ట శంకరయ్య,ఉప్పలయ్య అనిల్,గణేష్,శ్రీకాంత్ , అంజయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల సారథికి హరిత నీరాజనం

### పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా వేడుకలు

### కార్యదర్శి పుట్టినరోజున మొక్కలు నాటిన విద్యార్థులు.

**నాగార్జున సాగర్ నవంబర్ 22 ప్రజా జ్యోతి:**
పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కార్యదర్శి పుట్టినరోజున మొక్కలు నాటిన



విద్యార్థులు,శనివారం నాగార్జునసాగర్ బీసీ గురుకులానికి చెందిన విద్యార్థులు బిసి గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి సైదులు పుట్టినరోజు ను పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు పాఠశాల కళాశాల చెందిన ఉపాధ్యాయులు అధ్యాపకులు పాఠశాల చెందిన కాళీ ప్రదేశంలో 100 పైగా మొక్కలను నాటారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అహర్నిశలు కృషి చేస్తున్న తమ సొసైటీ కార్యదర్శి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కటింగ్ వంటి ఆడంబరాలకు దూరంగా,పర్యావరణానికి మేలు చేసేలా మొక్కలు నాటడం ద్వారా ఆయన పుట్టినరోజును జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిపి సంతోష్ ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ కృష్ణ శ్రీరాములు నాగరాజు పాఠశాల కళాశాల పీడీలు జ్యోతి,అరుణ పిఈటి నరసింహ జానకి రాములు తదితరులు పాల్గొన్నారు

# స్త్రీనిధి ద్వారా ఋణ సహాయం

– ఎలక్ట్రిక్ ఆటోలు, బైకులు లబ్ధిదారులకు అందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 22 (ప్రజాజ్యోతి)** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఆవరణలో స్త్రీ నిధి ద్వారా ఋణ సహాయం కింద ఎలక్ట్రికల్ ఆటోలు, బైకులను జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీనిధి తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహంతో కొనసాగుతున్న అత్యున్నత సహకార క్రెడిట్ సొసైటీ, జిల్లాలోని మహిళా స్వయం సహాయక బృందాలకు (ఎస్ హెచ్ జి ఎస్) రుణాలను అందిస్తూ, పేదరిక నిర్మూలనలో ముఖ్యపాత్ర పోసిస్తోందన్నారు. సహకార సంఘాల కింద నమోదైన స్త్రీనిధి, బ్యాంకింగ్ రంగంలోని క్రెడిట్ ను సమర్థంగా భర్తీ చేస్తూ, మహిళల జీవనోపాధి అభివృద్ధికి వివిధ ఆదాయ కార్యక్రమాలకు ఆర్థిక మద్దతు అందిస్తోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని కామారెడ్డి, లింగంపేట్, రాజంపేట, దోమకొండ, బిక్నూర్ మండలాలకు చెందిన మొత్తం 11 మంది లబ్ధిదారులకు 15 లక్షల రూపాయల స్త్రీనిధి బ్యాంకు ఆర్థిక సహకారంతో 2 ఎలక్ట్రిక్ ఆటోలు, 9 ఎలక్ట్రిక్ బైకులు లబ్ధిదారులకు అందజేశారు. గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన సాధనలో స్త్రీ నిధి బ్యాంకు అందిస్తున్న ఈ సహాయం కీలక పాత్ర పోషిస్తోందని ఈ వాహనాల పంపిణీ తో గ్రామీణమహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, వారిలో ఆర్థిక స్థిరత్వం సాధనకు మరింత ప్రోత్సాహం లభించనుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ విజయలక్ష్మి, స్త్రీనిధి జెడ్ ఎమ్ రవికుమార్ , స్త్రీనిధి ఆర్ఎం కిరణ్, అలాగే డిపిఎం లు,



ఏపీఎంలు, సిసిలు, వివో ఏ ఎస్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కొత్త తరహాలో మహారాష్ట్రకు ఇసుక అక్రమ రవాణా ప్రయత్నం

– భగ్నం చేసిన మద్నూర్ పోలీసులు
– టిప్పర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణాకు ఆటకం కలగకుండా కార్లతో పైలటింగ్





**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 22. (ప్రజాజ్యోతి)** ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు టిప్పర్స్ అండ్ రెండు పైలటింగ్ కార్లు స్వాధీనం మరియు ఆరు గురిపై కేసు నమోదు కొత్త పద్ధతిలో పైలట్ కార్ల సహాయంతో ముందుగా ఉంటూ పోలీస్ చెక్‌పోస్టులను దాటించి మహారాష్ట్రకు ఇసుకను టిప్పర్ ల ద్వారా అక్రమంగా తరలించడానికి ప్రయత్నించారు. పక్కా సమాచారంతో ముందస్తు నిఘా ఏర్పాటు చేసిన మద్నూర్ పోలీసులు, శుక్రవారం రాత్రి ప్రత్యేక తనిఖీలలో రెండు టిప్పర్లు మరియు వాటి మార్గాన్ని క్లియర్ చేయడానికి వెళ్తున్న రెండు పైలట్ కార్లను ఆపి తనిఖీ చేశారు. తనిఖీలలో టిప్పర్లలో ఇసుక ఉన్నట్లు ధృవీకరించబడింది. పరిశీలనలో, ఈ ఇసుక పోతంగల్ గ్రామం, నిజామాబాద్ ప్రాంతం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేయబడుతున్నట్లు గుర్తించబడింది, తద్వారా ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నట్లు గుర్తించడం జరిగింది. ఈ ఆపరేషన్‌లో రెండు టిప్పర్లు, రెండు కార్లు స్వాధీనం చేసుకోబడ్డాయి. టిప్పర్ డ్రైవర్లు ఇద్దరు, పైలట్ కార్లలో ఉన్న నలుగురుమొత్తం ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, విచారణ ప్రారంభించబడింది.

**నిందితుల వివరాలు**

1. కుంబర్ ఉమాకాంత్, తండ్రి, రాజ్‌కుమార్, వయస్సు: 33 సంవత్సరాలు, డిగ్గి గ్రామం, ఔరాద్ మండలం, బీదర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రానికి చెందినవాడుబీ వాహనం నం. టీఎస్–12–యుఈ–4009 2, మస్కాలే శివాజీ, తండ్రి, సుందర్‌రాజ్, వయస్సు: 35 సంవత్సరాలు, ఓల్డ్ గంజ్, ఔరాద్ గ్రామం, మండలం, బీదర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రానికి చెందినవాడుబీ వాహనం నం. టీఎస్–07–టి–6804 డ్రైవర్. పై ఇద్దరూ టిప్పర్ల డ్రైవర్లు. 3. బ ం ట్టే రాజ్‌కుమార్, తండ్రి, బసవరాజ్, వయస్సు: 41 సంవత్సరాలు, నివాసం: బుట్టే గల్లి, ఔరాద్, బీదర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం. 4. అలపాటి రవి, తండ్రి, కృష్ణ, వయస్సు: 37 సంవత్సరాలు, వృత్తి: విజయ లక్ష్మి ట్రాన్స్‌పోర్ట్, రాయచూర్‌బీ నివాసం: బిర్లా దేవాలయ కాలనీ, హైదరాబాదు. 5. పవర్ చందర్, తండ్రి, భీమ్‌రావు, వయస్సు: 35 సంవత్సరాలు, నివాసం: మహాదోంగావ్ గ్రామం, ఔరాద్ మండలం, బీదర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం.6.అప్పాజీ, తండ్రి, సూర్యారావు, వయస్సు: 40 సంవత్సరాలు, నివాసం: బిర్లా దేవాలయ కాలనీ, హైదరాబాదు. పై నలుగురు వ్యక్తులు అక్రమ రవాణా నిర్వహించు పైలటింగ్ కార్ల యజమానులు.

# కొండెక్కిన కోడి గుడ్డు

– సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్న కోడిగుడ్డు ధర
– సెంచరీ చేరువలో ఒక డజన్ గుడ్లు



**జుక్రాన్‌పల్లి, నవంబర్ 22 ప్రజాజ్యోతి** రాష్ట్రంలో కోడి గుడ్ల ధర కొండెక్కింది సాధారణంగా సామాన్యులకు చౌకగా దొరికే కోడిగుడ్ల ధరలు ఇప్పుడు ఆకాశాన్ని అంటుతున్నాయి . ఒక డజను గుడ్ల ధర ఏకంగా 96 రూపాయలకు చేరింది. శనివారం , హైదరాబాద్ నెక్ రేట్ ప్రకారం 100 గుడ్లకు 640 రూ పాయలు ధర పలికింది. సాధారణంగా మన దగ్గర కూరగాయల ధరలు పెరుగుతుంటాయి చికెన్ మటన్ ధరల కూడా కొన్నిసార్లు భారీగా పెరుగుతుంటాయి ఎప్పుడు స్థిరంగా సామాన్యులకు అందుబాటులో ఉండేది కేవలం కోడి గుడ్డు మాత్రమే మహా అయితే 5 6 , రూపాయలు ఉంటుంది కానీ ఇప్పుడున్న పరిస్థితులలో గుడ్డు రేటు 7 నుంచి 8 రూపాయల వరకు కిరణా షాపుల్లో అమ్ముతున్నారు. ఇలా అయితే రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నారు. చలికాలంలో కోళ్లకు ఆరోగ్య సమస్యలు ప్రభావితం కావడం వల్ల కోళ్లు చనిపోవడం కోడిగుడ్ల ఉత్పత్తి తగ్గడంతో గుడ్డు వినియోగం విపరీతంగా పెరిగిపోయింది దీంతో గుడ్ల ధర కొండెక్కి సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి.

# సిరికొండకు బస్ సర్వీసు ప్రారంభించాలని వీడిసి వినతి




**నిజామాబాద్ రూరల్: నవంబర్, 22 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల ప్రజలకు రవాణా సౌకర్యం పెంచాలని డిమాండ్ చేస్తూ శనివారం విడిసి సభ్యులు ఆర్మూర్ డిపో మేనేజర్ రవికుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సిరికొండ%–%ఆర్మూర్ మధ్య తరచూ బస్సులు అందుబాటులో లేని కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆర్మూర్ నుంచి భీంగల్ మీదుగా సిరికొండ వరకు ప్రత్యేక బస్ సర్వీస్ త్వరితగతిన ప్రారంభించాలనీ విజ్ఞప్తి చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన డిపో మేనేజర్ రవికుమార్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రజా డిమాండ్‌ను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని, త్వరలోనే సిరికొండ ప్రజలకు బస్సు సౌకర్యం అందేలా చర్యలు తీసుకుంటామనే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విడీసీ కమిటీ చైర్మన్ ఇందూరు స్వామి, తాళ్ల రాజలింగం, ఆవదూత మోహన్, కుమ్మరి లచ్చన్న, కట్టాజి డాక్టర్ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు. స్థానికులు ఈ చర్యను స్వాగతిస్తూ త్వరలోనే బస్సు సర్వీస్ ప్రారంభమవుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# వరి కొనుగోలు కేంద్రం పరిశీలన






**రామారెడ్డి నవంబర్ 22 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రములోని పిఎసిఎస్ పరిధిలోని వరి కొనుగోలు కేంద్రం ను జిల్లా సహకార అధికారి రామ్మోహన్, సొసైటీ చైర్మన్ మర్రి సదాశివ రెడ్డి, వైస్ చైర్మన్ పశుపతి, డైరెక్టర్ లక్ష్మాగౌడ్, సెక్రటరీ భైరయ్య,సిబ్బంది లింగమూర్తి, నవీన్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లారీలను వెంటనే పంపాలని డిసిఓ ను అడుగగా సివిల్ సప్లయ్ డి.యమ్ కు ఫోన్ చేసి లారీలు పంపాలని కోరారు.

## వందేమాతర గీతం150 సంవత్సరాల సంబరాలు జరుపుకున్న బీజేపీ నాయకులు



**ధర్పల్లి: నవంబర్ 23/ (ప్రజా జ్యోతి)** స్వతంత్ర ఉద్యమం లో ఉదయించిన వందేమాతర గీతం నేటికీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఆదర్శ పాఠశాలలో పిల్లలతో కలిసి ఆలపించిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో బిజెపి ధర్పల్లి మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ మాట్లాడుతూ వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో మోడీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో పిల్లలతో కలిసి ఆలపించడం జరిగింది అప్పటి స్వతంత్ర ఉద్యమంలో ఉద్యమకారులంతా ఉత్సాహం పొందడానికి రూపొందించిన గీతం అని ఆయన అన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**సదాశివనగర్ నవంబర్ 22 (ప్రజాజ్యోతి)** రైతులకు బోనస్ డబ్బులు చెల్లించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సదాశివనగర్ మండలం వజ్జెపల్లి తండాలో రైతులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తండాలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాలు..అకాల వర్షం వల్ల రైతన్నలకు సరిగా దిగుబడి రాక ఇబ్బందులు పడుతున్న తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి సన్నాలకు బోనస్ ఇవ్వడం హర్షదాయకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్, నాయకులు సర్దార్ నాయక్, భోజ్యానాయక్, సరిచంద్, రాంచంద్, బలిరామ్, ధూమనాయక్, బావుసింగ్, గోవింద్, హీరా, లాల్ సింగ్, మంగ్య, లక్ష్మణ్, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధారిలో వాసవి ఆలయ భూమి పూజ



**గాంధారి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని నారాయణ గిరి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ భూమి పూజ శనివారం ఘనంగా నిర్వహించరు. ఈ పూజా కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘ వాసవి సేవా సమితి సభ్యులు శ్రీశ్రీ వామనాశ్రమ వైశ్య కుల గురువు వారణాసి మహా స్వామీజీ నేతృత్వంలో నిర్వహించారు.ఇందూర్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కామారెడ్డి గాయత్రి ఆయిల్ నూకల ఉదయ్, గాంధారి మండల ప్రజలు కార్యక్రమంలో పాల్గొని, భక్తి సందేశాన్ని ముందుకు తెచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బెజగం సంతోష్, బొంపల్లి రాజు, తాటి విశ్వేశ్వర్, తాటి మధుసూదన్, కొండ మహేష్, సోమశేఖర్, రవి, ప్రశాంత్, పత్తి లక్ష్మీకాంత్, తాటి దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధారిలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ





**గాంధారి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రోజు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మొహన్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ రేణుక చౌహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక పరంగా బలహీన వర్గాల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తహసీల్దార్ రేణుక పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పలువురు లబ్ధిదారులు ప్రయోజనం పొందారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## గాంధారి మండలంలో ఆరోగ్య సేవలను పరిశీలించిన డివిజన్ సిహెచ్ఓ ఠాగూర్




**గాంధారి నవంబర్ 22(ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో ఆరోగ్య సేవల పర్యవేక్షణలో భాగంగా శనివారం డివిజన్ సి.హెచ్.ఓ జి. ఠాగూర్, హెచ్.ఈ.వో పాశం గోవిందరెడ్డి గాంధారి మండలాన్ని సందర్శించారు. ఉత్తునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వ్యాక్సినేషన్ గోల్డ్ చైన్ సిస్టమ్, రికార్డులు, సేవలను సమగ్రంగా పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు.తదుపరి మండలంలోని తిప్పారం తండాను సందర్శించిన అధికారులు అంగన్వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాల, ఇమ్యూనైజేషన్ సెంటర్‌ను పరిశీలించారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్న పిల్లలు, వృద్ధులను వారి ఇళ్లలోనే కలుసుకుని ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని డివిజన్ సిహెచ్ఓ ఆదేశించారు. విధులను క్రమశిక్షణతో నిర్వహించాలనే సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సుశీల, దేవి, అంగన్వాడీ టీచర్ శారద, ఆశ కార్యకర్త గంగమణి తదితరులు పాల్గొన్నారు.

## గుర్జల్ తాండ-రామ్ లక్ష్మణపల్లిలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ




**గాంధారి నవంబర్ 22(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని గుర్జల్ తాండ, రామ్ లక్ష్మణపల్లి గ్రామాల్లో శనివారం కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.గుర్జల్ తాండలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో గాంధారి మండల ఎం.వై.ఎఫ్ అధ్యక్షులు బస్సీ నరేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బామన్ జగదీష్, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.రామ్ లక్ష్మణపల్లిలో జరిగిన కార్యక్రమంలో గాంధారి మండల యూత్ అధ్యక్షులు గణేష్, రాజు, రాంచందర్ రావు, సంజీవులు, వెంకట్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవకు ప్రతిరూపం సాయి లీలలు

- రావి ఆకుపై సత్యసాయి బాబా శతజయంతి చిత్రం





**నారాయణఖేడ్ నవంబర్ 22 ప్ర(జా జ్యోతి)** సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఖేడ్ కు చెందిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ రావి ఆకుపై సత్య సాయి బాబా చిత్రంతో పాటు, అన్ని మతాలకు సంబంధించిన లోగో చిత్రాలు రూపొందించి ఆవిష్కరించారు. కులమతాలకు అతీతంగా ఎదగడానికి అన్ని జాతుల వారికి ఆయన ప్రేరేపించారని పేర్కొన్నారు. అందర్నీ ప్రేమించు అందరికీ సేవ చేయు అని సూత్రాన్ని చాటి చెప్పారని తెలిపారు. సేవకు ప్రతిరూపం సాయి లీలలని ఈ నేపథ్యంలో ఆకుపై చిత్రంతో సత్యసాయి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## మైలారం మల్లన్న జాతరకు

## మాజీ మంత్రి హరీష్‌రావు ఆహ్వానం: మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



మాజీ మంత్రి హరీష్ రావుకు మల్లన్న జాతరకు ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ నవంబర్ 23 (ప్రజా జోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని అనంత్ సాగర్ గ్రామంలో ఈనెల 30వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్న మైలారం మల్లన్న స్వామి కళ్యాణము, జాతర మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి శనివారం బి ఆర్ ఎస్ పార్టీ బృందం తో కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరమేష్,సురేష్ గౌడ్,మాజీ సర్పంచులు సిద్ధూ, కోయల రాజు, రాజు, రిషి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో నిరంతర ఆదాయం

- శాసన సభ్యులు కొన్నింటి మాణిక్ రావు



**జహీరాబాద్, నవంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )** ఆయిల్ పామ్ సాగుతో నిరంతర ఆదాయం పొందే అవకాశం ఉందని జహీరాబాద్ శాసన సభ్యులు కొన్నింటి మాణిక్ రావు తెలిపారు. శనివారం రంజోల్ బాబానగర్ లో సత్యం ముదిరాజ్ పొలంలో మొక్క నాటి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో మంచి ఫలితాలు వస్తున్నాయని ఒక సారి నాటితే 30 నుంచి 40 సంవత్సరాల వరకు ఫల సాయం వస్తుంది. 4 సంవత్సరాల వరకు అంతర పంట సాగు చేసి అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సొసైటీ చైర్మన్ మచందర్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, జగదీష్, మూర్తుజ, నాగేశ్వర్ రెడ్డి, రాజు, మహిపాల్ రెడ్డి మోహన్ రెడ్డి, జగన్, చిన్నా రెడ్డి, జగదీష్ రాథోడ్ భీమ్ రావ్, మోహన్ రాథోడ్, జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వర రావు గోద్రెజ్ కంపెనీ ప్రతినిధి కొండల్ రావు, విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ ఉద్యాన విస్తరణ అధికారి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల వసతి గృహాలను

## ఆకస్మికంగ తనిఖీ: జిల్లా అధికారి వెంకటేష్



**నారాయణఖేడ్ నవంబర్ 23( ప్రజా జ్యోతి)** నారాయణఖేడ్ పట్టణ శివారులో ప్రభుత్వ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల జూకల్ నారాయణఖేడ్, గిరిజన బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి బి వెంకటేష్ పదవ తరగతి లో ఉత్తీర్ణతతో విద్యార్థులకు మంచి ఫలితాలు రావాలని, ఉపాధ్యాయులకు సూచించారు. స్పెషల్ క్లాసులు నిర్వహించాలని చెప్పారు. అనంతరంవిద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మెను గురించి చర్చించడం జరిగింది . వారి సమాధాన లకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, హెచ్ డబ్ల్యు బాలమణి పాల్గొన్నారు.

## విత్తన చట్టం అవగాహన కార్యక్రమం 2025

- నూతన విత్తన చట్టం ముసాయిదాపై లబ్ధిదారుల అభిప్రాయ సేకరణ
- జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్




**సంగారెడ్డి , నవంబర్ 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**-జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జాయింట్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో నూతన విత్తన చట్టం%-%2025 ముసాయిదా పై అవగాహన, అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కే. శివప్రసాద్ మాట్లాడుతూ... భారత ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న నూతన విత్తన చట్టం%-%2025 ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు, నర్సరీ మొక్కలు అందుబాటులోకి తేవడం, నకిలీ విత్తనాల నియంత్రణ, విత్తనాల దిగుమతుల సరళీకరణ, అలాగే రైతుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలకుప్రాధాన్యతనిచ్చినట్లు తెలిపారు. విత్తన నాణ్యతపైన నియంత్రణ, వాణిజ్య సరళీకరణ, అలాగే ఉల్లంఘనలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ చట్టంలో పలు నిబంధనలు చేర్చినట్లు పేర్కొన్నారు. ఈ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించేముందు రైతులు, లబ్ధిదారులు, పరిశ్రమల ప్రతినిధులు వంటి ప్రయోజనకారుల అభిప్రాయాలు సేకరించి, వాటి ఆధారంగా ముసాయిదాలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపాదిత చట్టంలో పది అధ్యాయాలు, 48 విభాగాలు ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం నోటిఫై చేసిన విత్తన రకాలపైనే నియంత్రణ అధికారాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం బసంతపూర్ (చెరుకు) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ కె. రాహుల్ విశ్వకర్మ, తెలంగాణ మంజీర రైతు సమైక్య టి. పృథ్వీరాజ్, తెలంగాణ రైతు రక్షణ సమితి కే. రాఘవేందర్ రెడ్డి, సీడ్ సర్టిఫికేషన్ విభాగం ఫస్ట్ అండ్ డైరెక్టర్ ఎం. శివప్రసాద్, హార్టికల్చర్ అధికారి టీస్ స్పందన, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట వడియారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి

- చేగుంట వడియారం రైల్వే మార్గాన్ని జీరో యాక్సిడెంట్ జోన్‌గా తయారు చేయాలి
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు





**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 22:** రైల్వే శాఖ, ఆర్ అండ్ బీ శాఖ, ఇతర శాఖల అధికారులందరూ సమన్వయంతో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులను వేగవంతం చేయాలని, రాబోయే రోజుల్లో ఈ మార్గంలో "జీరో యాక్సిడెంట్ జోన్" లక్ష్యంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఎంపీ రఘు నందన్ రావు సూచించారు. కలెక్టరేట్ కార్యాలయంలో రైల్వే, ఫారెస్ట్, ఆర్%డ%బి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ అధికారులతో ఎంపి రఘునందన్ రావు శనివారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని చేగుంట వడియారం రైల్వే గేటు వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు యుద్ధప్రాతిపది కన పూర్తి చేసి, ప్రజల ప్రాణ భద్రతను కాపాడటం, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం అత్యవసరమని మెదక్ ఎంపీ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రైల్వే పెండింగ్ లో ఉండడం వల్ల ప్రతి సారి వందలాది వాహనాలు రెండు వైపులా నిలిచిపోవడంతో అంబులెన్స్‌లు, అత్యవసర సేవల వాహనాలు తీవ్ర అంతరాయం ఎదుర్కొంటు న్నాయన్నారు. రద్దీ సమయం లో పాదచారులు ట్రెక్కులు దాటే పరిస్థితి ఏర్పడి పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. రోడ్డు-రైలు కలిసే స్థాయిలను తగ్గించేందుకు రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌లు, అండర్ బ్రిడ్జ్‌లు నిర్మించడం ప్రమాదాల నివారణకు ప్రధాన చర్యలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇస్తున్నాయన్నా రు. తక్షణం కాంట్రాక్టర్, సంబంధిత శాఖల ఇంజనీర్లు సమన్వయంతో రోబి పనులు పూర్తిచేసి, సర్వీస్ రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్, సిగ్నలింగ్ వంటి అనుబంధ సదుపాయాలను కూడా సమగ్రంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేసి ప్రజల రవాణా సౌకర్యార్థం అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, శాఖల అధికారులందరూ పాల్గొన్నారు.

# తరచుగా జరుగుతున్న బస్సు ప్రమాదాలు

- నిబంధనలు పాటించని స్కూల్ బస్సులు - కనీసం పట్టింపు లేని అధికారులు
- మొద్దు నిద్రలో ఉన్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అగ్నిమాపక అధికారులు
- జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాములు నేత



**జహీరాబాద్, నవంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )** దేశంలో రోజు ఎక్కడో ఒక దగ్గర బస్సులు ప్రమాదాన్నికి గురై అగ్నికి ఆహుతి అవుతున్నాయి అనేక ప్రమాదాలలో జనాలు విపరీతంగా గాయపడుతున్నారు. అయి నప్పటికీ జహీరాబాద్ ప్రైవేట్ పాఠశాల బస్సులలో చిన్నచిన్న పిల్లలు పాఠశాలకు వస్తూ ఉంటారు. ఈ బస్సులు ప్రమాదానికి గురైతే ప్రమాదం నుండి బయటపడడానికి ప్రమాదాన్ని నివారించడానికి ఎలాంటి వస్తువులు లేకుండానే బస్సులు నడుపు తున్నారు. కనీసం గాయపడ్డ వారికి ఏవైనా మెడిసిన్లు పెట్టాలన్న కనీస మెడికల్ కిట్టు లేకుండా బస్సులు నడుపుతున్నారు. ఇదంతా చూస్తున్న జహీరాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, అగ్నిమాపక శాఖ అధికారులు తమకేమీ పట్టదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు వాస్తవానికి భవిష్యత్ తరాలు చిన్న పిల్లలు ఈ స్కూల్ బస్సులలో ప్రయాణిస్తున్నప్పుడు ఏవైనా ప్రమాదాలు జరిగి ప్రాణాలు ఆరోగ్యం కోల్పోతే ఏ అధికారి ఏ నాయకుడు కూడా వారి ప్రాణాలను ఆరోగ్యాలను తెచ్చి ఇవ్వ లేరు. కాబట్టి నిబంధనల ప్రకారం స్కూల్ బస్సులు నడుస్తున్నాయో లేదో ఇకనైనా స్కూల్ బస్సులను పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా ఉంటే అలాంటి బస్సులను సీజ్ చేయండి చాలా మటుకు బస్సులు నడిపే డ్రైవర్లు కనీస ఆయురారోగ్యంగా కనీస ఆయురారోగ్యంగా లేకుండా ఉంటున్నారు. అదేవిధంగా పాన్ పరాగ్ లాంటివి నములు తూ మత్తులో బస్సులు తోలుతున్నారు. డ్రైవర్ల పరిస్థితులను కూడా గమనించాలి బస్సులలో కనీసం మెడికల్ కిట్ బాక్సులు ఒకటి ఏర్పాటు చేయించాలి బస్సుల ఫిట్నెస్ కూడా పూర్తిగా పరిశీలించాలి కొన్ని బస్సులకు ఎలాంటి ఇన్సూరెన్స్ కూడా లేకుండా తోలుతూ ఉన్నారు. కనీసం ఏదైనా మంటలు ఏర్పడితే మంటలు ఆర్పడానికి ఉపయోగపడే వస్తువులు కూడా వీటన్నిటిని ఇక నైనా జహీరాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అగ్నిమాపక అధికారులు పరిశీలించి ప్రైవేట్ స్కూల్ బస్సులలో పరిస్థితులు చక్కబెట్టి భవిష్యత్తులో ఏమైనా ప్రమాదాలు జరిగితే స్కూల్ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలని జహీరాబాద్ పట్టణ ప్రజల పక్షాన జాగో తెలంగాణ కోరుచున్నది. ఈ కార్యక్రమంలో జాగో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిజ్జా భాస్కర్ శాంత్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ మాదినం శివప్రసాద్ ప్యార్ల దశరథ్ బి.బాలు మొదలగు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

- కార్మిక సంఘాలు, ప్రతిపక్షాల అభ్యంతరాలు పట్టించుకొని కేంద్ర బీజేపీ ప్రభుత్వం
- 29 కార్మిక చట్టాల్ని రద్దు చేసి కార్పొరేట్లకు ఊడిగం చేసేందుకే లేబర్ కోడ్స్
- లేబర్ కోడ్స్ రద్దు చేయాలనీ సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన, నోటిఫికేషన్ కాపీ దగ్ధం







**జహీరాబాద్, నవంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ )** దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు, ఆందోళనలు,పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిపి, ఐదేండ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం అప్పటి నుంచి కార్మికుల ఆగ్రహజ్వాలలకు భయ పడుతూ వెనకడుగు వేస్తూ వచ్చిందనీ, బీహార్‌లో ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజారిటీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతం చేయడంలో భాగంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెస్తూ శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందనీ ఈ నిర్ణయం కోట్ల మంది కార్మికులకు నష్టం అని తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. ఈరోజు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ మహీంద్రా టెక్నిషన్ కాలనీ నుండి చెక్ పోస్ట్ వరకు భారీ నిరసన ప్రదర్శన, నోటి ఫికేషన్ కాపీలను దగ్ధం చేయడం జరిగింది. తక్షణం ఈ కోడ్‌లు అమల్లోకి వస్తాయని ప్రకటించిందనీ, కానీ వేతనాలు పెంచాలని అనేక సమస్యలతో కోట్ల మంది కార్మికులు సంవత్సరాలుగా అడుగుతున్నా పట్టించు కోకుండా గుప్పెడు మంది పెట్టుబడి దారులకు అనుకూలంగా లేబర్ కోడ్స్ అమలుకు నోటి ఫికేషన్ విడుదల చేయడం తగదన్నారు. కార్మికులకు గుండెకాయలంటి 29 చట్టాలను రద్దు చేయడం దారుణమని అన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయక పోతే ప్రభుత్వం పై ఉద్య మాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ అంశంపై కార్మిక సంఘాలు, ప్రతిపక్షాల అభ్యంతరాలను కూడా పట్టించు కోక పోవడం సరైనది కాదు అని అన్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేయటానికే ప్రభుత్వం కార్మికులను విస్మరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వివిధ పరిశ్రమల యూనియన్స్, రంగాల నాయకులు నరేష్, మహేశ్వర్, సందీప్ రెడ్డి, శివరామరావు, బాల్ రాజ్, భార్గవ్, సాయి కిరణ్ గౌడ్, శ్రీకాంత్, ఉమా, ఎల్లప్ప, సంజీవ్, గుండప్ప, తదితరులు, కార్మికులు పాల్గొన్నారు.

# నేత్రదానం మహాదానం




**సిద్ధిపేట రూరల్, నవంబర్ 22 ,(ప్రజాజ్యోతి):** నేత్రదానం ద్వారా ఇద్దరికి కొత్త చూపును అందించవచ్చని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సమన్వయకర్త గంప కృష్ణమూర్తి తెలిపారు . సిద్దిపేట పట్టణం పారుపల్లి వీధికి చెందిన కొర్తివాడ బుచ్చమ్మ ( 92) శనివారం మరణించగా కుటుంబ సభ్యుల అనుమతితో ఆమె నేత్రాలను సేకరించి వాసన్ ఐ బ్యాంక్ కు పంపించారు. ఈ సందర్భంగా గంప కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎవరైనా తమ కుటుంబసభ్యుల మరణానంతరం నేత్రదానం చేయాలనుకుంటే వాసవి క్లబ్‌ను సంప్రదదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు అయిత రత్నాకర్, క్లబ్ నాయకులు బుస్స నాగ మల్లయ్య, కూర శ్రీనివాస్, జనార్ధన్, మర్యాల వీరేశం బిజెపి పట్టణ అధ్యక్షులు కాసనగట్టు సంతోష్,శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య ఫ్యామిలీ అసోసియేషన్ ప్రతినిధులు ఆర్వేపల్లి గౌరీశంకర్, మాంకాల సంతోష్, శ్రవణ్, గందె వరుణ్, ఇంగు రమేష్, హరి, కోర్తివాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వివాహానికి ఆర్థికసాయం అందజేత



**నంగునూరు, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):-** మండల పరిధిలోని ఖాతా గ్రామానికి చెందిన పుల్లూరు వెంకటయ్యకు ముగ్గురు కుమార్తెలుండగా నిరుపేద కావడంతో వెంకటయ్య చిన్న కూతురు వివాహం కుదుర్చుకోవడంతో విషయం తెలుసుకున్న పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి వెంకటయ్య కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయంని పంపించడంతో ఈ ఆర్థిక సహాయాన్ని గ్రామానికి చెందిన ఆరెపల్లి నవీన్ రమేష్ నాగార్జున వంశీ రాజులు కలిసి శనివారం నాడు వధువు కుటుంబానికి అందజేశారు వధువు కుటుంబానికి అందజేశారు.



# మహిళలు ఆర్థికంగా పురోగతి సాధించాలి

- డ్వాక్రా మహిళాలు కోటీశ్వరులవ్వాలి
- ఆడపడుచులు అందరికీ ఇందిరమ్మ చీరలు
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు నవంబర్ 22 ప్రజాజ్యోతి :** మహిళలందరూ కూ డా కోటీశ్వరులు అవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం రోజు తాం దూరు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవో విశ్వప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం తాండూరు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళా కూడా కోటీశ్వరులు అవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గుర్తు చేశారు. అదే గౌరవాన్ని ప్రతి



మహిళా పొందాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని చెప్పారు. తాండూరు మండలంలోని 11వేల 90 మంది డ్వాక్రా సంఘం సభ్యులకు ప్రభుత్వం ద్వారా చీరలను పంపిణీ



చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఆర్టీసీలో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి,ఎంపీడీవో విశ్వప్రసాద్, తాండూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కార్యదర్శి భాను ప్రియా, కోశాధికారి నాగమ్మ, సీసీ లు విఓఏ లు, డీపీఎం శేఖర్, ఏపీఎం బాలయ్య, పలువురు కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మీ, షాదీముబారక్

## ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ నవంబర్ 22 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో శనివారం రోజు మండలానికి చెందిన 63 మంది లబ్ధిదారులకు రూ.63,07,308 విలువ గల కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు ఉండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఎంతో తోడ్పడుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు బస్సు ఫ్రీ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది. రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం, రైతు భరోసా వంటి పథకాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్లో మాటఇచ్చిన ప్రకారంగా పేదింటికల ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్, మండల తాసిల్దార్ షాహిద బేగం, ఏం సి, వైస్ చైర్మన్ చందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ వెంకటేష్ మహారాజ్, వికారాబాద్ జిల్లా మహిళ సమైక్య అధ్యక్షురాలు జానకి, ఏటీఎం పద్మారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నర్సింలు



గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శాంతి గోపాల్, శంకర్ రెడ్డి, రాము నాయక్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వేదికపై కేజీఆర్ఐటీఎమ్ ఫార్మసీ విభాగం ప్రభంజనం

**హైదరాబాద్, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :** దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాలకు చెందిన ఫార్మసీ ఉపాధ్యాయులు, విద్యా సంస్థలు పాల్గొన్న జాతీయ ఉత్తమ ఫార్మసీ ఉపాధ్యాయుల పోటీ 2025, ఎమ్ఎన్ఆర్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. బోధనలోని నిజమైన కళను, విద్యా సేవలోని నిబద్ధతను గౌరవించడానికి నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక జాతీయ పోటీలో కేజీఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (కేజీఆర్ఐటీఎమ్) విశిష్ట ప్రతిభను ప్రదర్శించింది.ఈ పోటీలో కేజీఆర్ఐటీఎమ్ ఫార్మసీ విభాగానికి చెందిన అధ్యాపకులు తమ అంకితభావం, కృషి, విద్యార్థికేంద్రీకృత దృక్పథంతో ప్రత్యేకంగా రాణించారు. 2వ స్థానం ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం శ్రీమతి ఐ. నీలం 3వ స్థానం ఫార్మాస్యూటికల్ అనాలిసిస్ విభాగంశ్రీమతి బి.ప్రవంతి



విద్యా రంగంపై వారికి ఉన్న అవిరళ అభిరుచి, బోధనలో నైపుణ్యపూర్వక దృష్టి, విద్యార్థుల అభ్యాస వికాసాన్ని ముందుంచే విద్యా పద్ధతులు ఈ విజయాలకు కారణమయ్యాయి. జాతీయ స్థాయిలో లభించిన ఈ గుర్తింపు కేజీఆర్ఐటీఎమ్ విద్యా ప్రమాణాలు ఎంత పటిష్టంగా ఉన్నాయో మరోసారి రుజువు చేసింది. విద్యార్థులకు స్ఫూర్తి ప్రసాదిస్తున్నాయి. ఈ సందర్భంలో కేజీఆర్ఐటీఎమ్ ఫార్మసీ విభాగం అధ్యాపక వర్గం తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఈ సాధనలో నిర్వహణ వర్గం అందించిన తోడ్పాటు, సిబ్బంది సహకారం, విద్యార్థుల చురుకైన భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంది. భవిష్యత్తులోనూ ఇలాంటి విజయాలను సాధించడంలో ఈ గుర్తింపు సంస్థకు మరింత ప్రేరణనిచ్చే పరిపాలనా బలంఅవుతుందని అభిప్రాయపడింది. కేజీఆర్ఐటీఎమ్ విద్యా తపన, నిబద్ధత, నైపుణ్యానికి ఈ విజయాలు నిలువెత్తు నిదర్శనాలు.

# చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన బిజెపి నేతలు

- త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు - తాండూరు నియోజకవర్గ ప్రజలు నా ఆత్మీయ బంధువులు
- ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**తాండూరు నవంబర్ 22 ప్రజాజ్యోతి :** చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశేవేశ్వర్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం అనా రోగ్యానికి గురై బైపాస్ సర్జరీ చేసుకొని హైదరాబాదులోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న పలువురు బిజెపి నాయకులు హైదరాబాద్ లోని ఎంపీ నివాసానికి వెళ్లి అయన ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

దేవుడు ఆశీస్సులతో త్వరగా కోలుకొని ప్రజాసేవలో చురుగ్గా పాల్గొనే విధంగా మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని దేవున్ని కోరినట్లు గుర్తు చేశారు. ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ నియోజ కవర్గ ప్రజలతో తనకున్న అనుబంధం మరువలేనిది అన్నారు. మీరంతా కూడా నా ఆత్మీయ బంధువులేనని చెప్పారు.అనంతరం జిల్లా ఎన్నికల కన్వీనర్ మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీ త్వరగా కోలుకుని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజల సేవ కోసం నిరంతరం చురుకైన పాత్ర పోషిస్తున్న విశ్వేశ్వర్ రెడ్డి కి మంచి ఆరోగ్యాన్ని శక్తిని అనుగ్రహించాలని ఈ కార్తీకమాసంలో ప్రత్యేకంగా పూజలు చేయించామని చెప్పారు. సదానంద్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ త్వరగా కోలుకొని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టి పార్టీకీ పూర్వ వైభవం తేవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో వికారాబాద్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు సదానంద్ రెడ్డి,జిల్లా ఎన్నికల ఇంచార్జి బాలేశ్వర్ గుప్తా, వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బాలి శివకుమార్, పరిగి నియోజకవర్గం యువ నాయకుడు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పటేల్ విజయ్ కుమార్,పెంటయ్య గుప్తా, మాదవి,జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,జిల్లా కార్యదర్శి జుంటుపల్లి వెంకటేష్,యువ నాయకుడు కుర్వ జగదీష్, కన్వీనర్ ఆంజనేయులు, పలువురు బీజేపీ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

# వికారాబాద్ జిల్లా పరిపాలనా వ్యవస్థలో కొత్త సమన్వయానికి నాంది

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పోలీసు వ్యవస్థలో తాజా మార్పులతో కొత్త ఉత్సాహం నెల కొంది. ఇటీవల జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన స్నేహ మెహర, ఆ తరువాత వెంటనే జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ను మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయడం, జిల్లా పరిపాలనా వ్యవస్థలో సమన్వయం, సఖ్యతకు నిదర్శనంగా భావించవచ్చు. సాధారణ మర్యాద కలయికగా కనిపించినా, వాస్తవానికి ఈ భేటీకి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. చట్ట వ్యవస్థను బలోపేతం చేయడంలో కలెక్టర్-ఎస్పీ సమన్వయం ఎంతో కీలకం. ముఖ్యంగా వికారాబాద్ వంటి విస్తారమైన, భౌగోళికంగా వైవిధ్యమైన జిల్లాలో శాంతి భద్ర తలు, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ రెండు విభాగాల సహకా రంపైనే ఆధారపడి ఉంటుంది. కొత్తగా వచ్చిన ఎస్పీ స్నేహ మెహర, తన తొలి మర్యాద కలయిక లోనే పరిపాలనా ప్రధానాధికారితో



స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పడం ద్వారా, జిల్లాలో పోలీసింగ్ రంగంలో రాబోయే రోజులు పారదర్శకత, సమర్థత దిశగా సాగుతాయనే సంకేతాలు ఇచ్చినట్లైంది. ఇతివృత్తాత్మకంగా చూస్తే, ఈ భేటీ రాబోయే నెలల్లో నేర నియంత్రణ, శాంతిభద్రతల పటిష్టతతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెరగనున్నట్లు సూచిస్తుంది. జిల్లా అభివృద్ధి, ప్రజాసేవల అమలులో అధికారులు పరస్పర సహకారం అనివా ర్యం. ప్రజలకు చేరువైన పరిపాలన, వేగవంతమైన సేవలందించ డంలో పోలీస్-రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం ఎంత బలంగా ఉంటే, ప్రభుత్వం చేపట్టే పథకాలు అంత ప్రభావవంతంగా అమలవుతాయి. కాబట్టి ఈ మర్యాద కలయిక, వికారాబాద్ పరిపాలనా వ్యవస్థలో కొత్త శకం ప్రారంభానికి ప్రతీకగా నిలిచే అవకాశం ఉంది. జిల్లా ప్రజలు కూడా ఈ సానుకూల ప్రారంభాన్ని ఆశాజనకంగా చూస్తున్నారు.

# జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల వెలుతున్న అక్రమ నిర్మాణాలు

- ఫిర్యాదులు అందుతున్న అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం
- తూతూ మంత్రంగా నోటీసులు...చర్యలు మాత్రం శూన్యం
- అక్రమ సంపాదనై ధ్యేయంగా టౌన్ ప్లానింగ్ అధికారులు
- లక్షలు కొట్టు...అదనపు అంతస్తులు కట్టు.... అక్రమ నిర్మాణాన్ని సక్రమం చేసుకో
- తొమ్మిదవ ఫేస్ లో అక్రమ నిర్మాణాలకు అర్ఘ్యం పోస్తుందే టౌన్ ప్లానింగ్ అధికారులు
- అవినీతి అధికారులను...అక్రమ నిర్మాణదారులను ఆపేది ఎవరు...? ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజలు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** మూసాపేట్ సర్కిల్ పరిధిలోని డివిజన్లో అక్రమ నిర్మాణాలు భారీగా కొనసాగుతున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సిబ్బంది చేతులు తడుపుతూ నిర్మాణదారులు అనుమతిని మించిన అక్రమ నిర్మాణాలను కొన సాగిస్తున్నారు. అనుమతులు ఒకలా నిర్మాణాలు మరోలా చేపడుతున్నా అధికారులు స్పందించకపోవ డంతో కోట్లాది రూపాయలతో చేపట్టే అభివృద్ధికి తూట్లు పడుతున్నాయి. ఒకరిని మించి మరొకరు భారీ నుంచి అతి భారీ నిర్మాణాలు చేపడుతూ జిహెచ్ఎంసి నిధులకు గండి కొడుతు న్నారు. సంబంధిత టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు మాత్రం మూసా పేట్ సర్కిల్ పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసు కున్న దాఖలాలు కనబడడం లేవు. కెపిహెచ్బి డివిజన్లోని తొమ్మిదవ ఫేస్ లోని ఎంఐజి ప్లాట్ నెంబర్ 247, 248, 270 లలో పట్టణ ప్రణాళిక విభాగం నుండి అనుమతులు ఒకలా తీసుకొని మరొకల అక్రమ నిర్మాణాలు భారీగా కొనసాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు విధులను సైతం విస్మరించిన దాఖలాలు మూసాపేట్ సర్కిల్లో మాత్రమే కనిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవా ల్సిన అధికార సిబ్బంది మూసాపేట్ సర్కిల్ పరిధిలో కనపడక





పోవడంతో నిర్మాణదారులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతుంది. మూసాపేట్ సర్కిల్ లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణదారుల వద్ద స్థానిక ప్రజా ప్రతినిధులు మధ్యవర్తులుగా వివరిస్తూ అధికారుల చేతులు తడుపుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారన్న ఆరోప ణలు వెల్లువెత్తుతున్నాయి. తొమ్మిదవ ఫేస్ లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలకు అధికారులే కొండంత అండదండలుగా ఉంటూ తమ కిందస్థాయి సిబ్బంది చేత అక్రమంగా వసూళ్లకు పాల్పడుతూ నిర్మాణాలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఈ అక్రమ నిర్మాణాలతో స్థానిక ప్రజాప్రతినిధులు చేపడుతున్న అభివృద్ధి నిరంతరం కుంటు పడుతూ తిరిగి చేపట్టా ల్సిన పరిస్థితి దాపురిస్తుందని తక్షణమే ఉన్నతాధికారులు మేలుకొని మూసాపేట్ సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మక్తా తాండా గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ కమిటి ఏక గ్రీవ ఎన్నిక



**మోహన్ పేట్ నవంబర్ 22(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ సార్ గారి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ గారి సూచనల మేరకు మక్తా తాండా గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కే మహేందర్ చారి గారు తెలిపారు. మక్తా తాండా గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా వి బిల్యా నాయక్ కిసాన్ సేల్ అధ్యక్షులుగా ఆర్ దెవ్జా నాయక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మంజులా యాత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆర్ పవన్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మక్తా తాండ గ్రామ నాయకులు కార్యకర్తలు రవి పవన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ నవంబర్ 22 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో శనివారం రోజు స్థానిక ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు గ్రామాలను వచ్చిన మహిళలకు ఉచితంగా చీరాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ శక్తికరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తుందని పండుగలు ప్రత్యేక సందర్భాలను పురస్కరించుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించిన వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి,ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి, తాసిల్దార్ షాహిద బేగం,ఏపీఎం పద్మారావు,ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ వెంకటేష్ మహారాజ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కలాల్ నర్సింలు గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శాంతి గోపాల్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, శంకర్ రెడ్డి, రాము నాయక్, మాణిక్ రావు,అబ్దుల్ సత్తార్, ప్రతాపరెడ్డి, ఐకెపి సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా నూతన ఎస్పీగా స్నేహ మెహ్రా బాధ్యతలు



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 22(ప్రజాజ్యోతి) :** జిల్లా నూతన ఎస్పీగా స్నేహ మెహ్రా, శనివారం బాధ్యతలు స్వీకరించారు. హైదరా బాద్ సౌత్ జోన్ డీసీపీగా విజయ వంతంగా పనిచేసిన ఆమెకు జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులు స్వాగతం పలికారు. చార్జ్ తీసుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ, శాంతి భద్రతలే తొలి ప్రాధాన్యం అని, క్రైమ్ కంట్రోల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దొంగతనాలు, చైన్ స్నాచింగులు, పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మహిళలు, పిల్లల భద్రతకు ప్రత్యేక చర్యలు, పోలీసు సిబ్బంది సంక్షేమంపై దృష్టి పెట్టనున్నట్లు ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు.

# హస్మత్ పెట్ బోయిన్ చెరువును పూర్తిగా కప్పేసిన గుర్రపుడెక్క దృశ్యం

- చెరువు పరిస్థితిపై జిహెచ్ఎంసి స్పందించాలని కోరుతున్న స్థానికులు



**బోయిన్ పల్లి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయిన్ పల్లి లో ని హస్మత్ పేట్ బోయిన చెరువు ప్రస్తుతం గుర్రపుడెక్కతో పూర్తిగా నిండిపోయి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఇటీవల వరుస వర్షాల కారణంగా చెరువు నిండిపోవడంతో గుర్రపు డెక్క చెరువంతా వ్యాపించి దోమల ప్రబలానికి దారితీసింది. చెరువు పరిసరాల్లోని హస్మత్పేట్, ముస్లిం బస్తీ, అబ్రార్ నగర్, ఆర్ఆర్ నగర్, హార్జన్ బస్తి, హనుమాన్ నగర్ ప్రాంతాల ప్రజలు దోమల విజృంభణతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం అయితే బయటకు రావడం కష్టమవుతోందని, చిన్నారులు, పెద్దలు దోమ కాట్లతో ఇబ్బంది పడుతున్నారని వినతులు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం, పలుమార్లు జిహెచ్ఎంసి , కంటోన్మెంట్ అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో అసహనం వ్యక్తమవుతోంది. తక్షణమే గుర్రపుడెక్క తొలగింపుతో పాటు ఫాగింగ్, యాంటీ-లార్వా కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అన్న సమరాధన నిరంతరం కొనసాగిస్తాం

- హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్





**శేరిలింగంపల్లి, నవంబర్ 22 (ప్రజాజ్యోతి) :** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 159 వ అన్నదాన కార్యక్రమం గంగారం లో ని హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 2900 మందికి హోప్ వాలంటీర్లు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టారు. అన్న దాన కార్యక్రమం 159 వారాలుగా కొనసాగడం ఏంతో గొప్ప విషయమని తెలిపారు. వేల మంది ఓక పద్దతి క్రమంలో భోజన కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఫౌండేషన్ సభ్యులను స్థానికులు అభినందించారు.ఈ సంధర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 సంవత్సరాల క్రితం ప్రారంభం చేసిన అన్న సమారాధన నిరంతరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పేదల ఆకలి తీర్చుడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు,లయన్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైన్స్ ఛాలెంజ్'2025 'లో పారమిత హెరిటేజ్ విద్యార్థి ప్రతిభ

కరీంనగర్ టౌన్, నవంబర్, 22 (ప్రజాజ్యోతి)
సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సి.బి.ఎస్.ఇ) బోర్డు ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి "సైన్స్ ఛాలెంజ్–2025 " పోటీలలో భారతదేశ వ్యాప్తంగా 23,000కు పైగా పాఠశాలల నుండి 1,50,000 మంది విద్యార్థులు పాల్గొనగా , ఈ పోటీలలో



పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి అన్నాడి ఆశ్రిత్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయి లో 4వ ర్యాంకు సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. సి.బి.ఎస్.ఇ బోర్డు సైన్స్ ఛాలెంజ్–2025 లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో పాఠశాలకు గుర్తింపు తీసుకువచ్చిన ఆశ్రిత్ ను మరియు ఈ ఘనత సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాII ఇ. ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం పట్ల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనూకర్ రావు,వినోదరావు, వి.యు.యం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపికృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ

కరీంనగర్ టౌన్, నవంబర్ 22( ప్రజాజ్యోతి)
స్థానిక నగరంలోని బుట్టి రాజారామ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పిఓ ఎమ్హెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా తో కలిసి శనివారం తనిఖీ చేశారు.
హాజరు రిజిస్టర్,అవుట్ పేషెంట్ రిజిస్టరు లను ఇతర రికార్డులను వెరిఫై చేశారు. పట్టణ ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది పర్ఫామెన్స్ ని ఏఎన్ఎం వారీగా అన్ని ఆరోగ్య కార్యక్రమాల అమలు పనితీరును సమీక్షించారు.ఎన్ సి డి క్లినిక్ లో అసంక్రామిత వ్యాధుల బ్లూ రెడ్ రిజిస్టర్ లను అందులో నమోదైన అధిక రక్తపోటు షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాల నమోదును పరిశీలించి వారికి మందులు ఇస్తున్న తీరును పరిశీలించారు.ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను దాని రోజువారి టెంపరేచర్ రికార్డులను పరిశీలించారు. ఐఇసి బోర్డును పరిశీలిస్తూ దానిపై ప్రదర్శించిన అధిక రక్తపోటు షుగర్ వ్యాధి మందులకు సంబంధించిన వివరాల స్పెసిమెన్ లను పరిశీలించారు.ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో మహిళల రీస్క్రీనింగ్ 100% పూర్తి చేయాలన్నారు. రిఫరల్ కేసులను ఫాలో అప్ చేస్తూ వారికి అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పద్మజ, సూపర్వైజర్ విజయలక్ష్మి సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## సమీకృత మార్కెట్ పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 22( ప్రజాజ్యోతి)
నగరంలోని సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ పనులను డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని అన్నారు. వినియోగదారులకు త్వరితగతిన మార్కెట్ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులతో కలెక్టర్ మాట్లాడారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు చేయించుకున్నారా అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికుల కోసం ప్రత్యేక క్యాంపు ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీపీ, షుగర్ వంటి దీకకాలిక వ్యాధులకు ప్రభుత్వ ఆసుపత్రిలోని ఉచిత మందులను తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్, ఈఈ సంజయ్ కుమార్, సానిటరీ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.




## కూరగాయలు కొనాలి అంటే కంటి నుండి నీళ్ళు వస్తున్నాయ్



జగన్నాథ్ దుర్గయ్య, దినసరి కూలి,జగిత్యాల
మార్కెట్లో అన్ని రకాల కూరగాయలు దరలు భారీగా పెరిగాయి. ఇక్కడి రైతులు పండిస్తే మార్కెట్లో కూరగాయలు ధరలు అదుపులో ఉంటాయి. భారీ వర్షాలు ఎండలు కారణంగా రైతుల నుంచి కూరగాయలు రావడం లేదు. వివిధ రాష్ట్రాల నుండి దిగుమతులు కూడా భారీగా తగ్గాయి, దీనివల్లనే ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి అని అనుకుంటున్నాము

### ఇంత ధర ఎప్పుడు చూడలేదు



పూసల రమేష్, మెకానిక్, జగిత్యాల
కూరగాయల ధరలు భారీగా పెరగడం మాలాంటి సామాన్యులకు భారమే. కూరగాయల ధరలు సెంచరీ దాటడం ఎప్పుడుచూడలేదు. పచ్చిమిర్చి కిలో 100 అమ్ముతున్నారు. టమాట సెంచరీ దాటింది అలాగే అన్ని కూరగాయలధరలు కూడా ఒక్కసారిగా పెరిగినవి ఇలా పెరగడం మూలంగా ఏమీ తినాలో అనే పరిస్థితి నెలకొంది

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికుల నైపుణ్యం.. రాష్ట్ర మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

- అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం
- ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ – 22 (ప్రజా జ్యోతి)
సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులు తమ కష్టం, నైపుణ్యంతో తయారు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవా



నికి ప్రతీకగా నిలుస్తున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.
సిరిసిల్ల నియోజకవర్గంలోని మహిళలకు జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో మహిళా ఉన్నతి.తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తున్నామని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వారి ఆర్థిక ప్రగతితో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో పథకాలకు రూపకల్పన చేస్తున్నారని పేర్కొన్నారు.జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. చీరలు మన సంస్కృతి, ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమే కాకుండా సిరిసిల్లలో 130 మ్యాక్స్ సొసైటీలు, 6000 మంది కార్మికులకు ఉపాధి లభించదని వెల్లడించారు.
అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18– 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15–18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, రూ. రెండు



లక్షల వరకు రుణ బీమా, రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపారెడ్డి, విజయ, సాబేర బేగం, రాణి, చైర్మెన్ రాములు నాయక్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం

### మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### బోయినపల్లిలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

బోయినపల్లి, నవంబర్ – 22 (ప్రజా జ్యోతి )
అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. బోయినపల్లి రైతు వేదికలో మహిళా ఉన్నతి.తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు.200 యూనిట్ ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డులు ఇస్తున్నామని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎక్కడైతే మహిళలు సంతోషంగా ఉంటారో ... ఆ ప్రాంతం అభివృద్ధి





శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.
కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ ఆకాంక్షించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్లేష్ యాదవ్, వైస్ ఛైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు సురేందర్ రెడ్డి, దుర్గారెడ్డి, డీఆర్డీఓ శేషాద్రి, తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ జయశీల, ఏపీఎం, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశాన్ని అంటిన కూరగాయల ధరలు

-ధరలు రోజురోజుకు పైపైకి
-ఏది కొన్న కిలోకి రూ. 100 పైనే
-పెరిగిన కూరగాయల ధరలు

జగిత్యాలఅర్బన్, నవంబర్22,ప్రజాజ్యోతి
కూరగాయల ధరలు గత నెల రోజుల నుండి పైపైకి పోవడంతో సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితి నెలకొంది. టొమాటా కొత్తిమీర పచ్చిమిర్చి కూరగాయల ధరలు సెంచరీ వైపు పరుగులు పెడుతున్నాయి. మరోవైపు కూరగాయల ధరలు కూడా భారీగా పెరిగాయి. ఆకు కూరలు ,టమాటా, మిర్చి రేట్లతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు.
రాష్ట్రంలో కూరగాయల ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. గత కొద్ది రోజులు పెరుగుతున్న కూరగాయలధరలు, కొనేముందే కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం వర్షాలు పడి పంట దెబ్బ తినడం మూలంగా కూరగాయలు తక్కువగా పండి కూరగాయల ధరలు కొండను ఎక్కాయి అని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే కొందరు వ్యాపారులు ఇదే అదునుగా ధరలు మరింతగా పెరిగేలా చేస్తున్నారని అని ప్రజలు వా పోతున్నారు,ఇలా ధరలు పెంచి సామాన్య మానవుని కడుపు కొడుతున్నారుకొందరు వ్యాపారస్తులు రైతుల దగ్గర తక్కువ ధరకు తీసుకొని వ్యాపారస్తులు సిండికేట్ అయి ఎక్కవ ధరకు అమ్ముకుంటున్నారు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ధరల నియంత్రణకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలనే డిమాండ్ మార్కెట్ లో వినిపిస్తోంది. స్థానిక మార్కెట్లో కూరగాయలు సొరకాయ రూ.10 ఉన్నది నుండి50 వరకు పలుకుతుంది. బీరకాయ, టమాట, మిర్చి సెంచరీ దాటి పరుగులు పెడుతుంది. మార్కెట్లో కొత్తిమీరు 200 రూపాయల పైననే ఉంది.ఇలా ఉంటే సామాన్య మానవుడు బతికేది ఎలా అని జనాలు వాపోతున్నారు. నిత్యావసర వస్తువులైన పప్పులు, ఉప్పులు అధికమైన రేటు పెరిగి సామాన్య మానవుని నడ్డి విరిస్తున్నాయ్ మరోవైపు కొత్త ఖరీఫ్ పంట చేతికి వచ్చే అవకాశం లేకపోవడంతో కూరగాయలు సెంచరీ దాటాయి అనే నానుడి .
పచ్చిమిర్చి రూ.100 టమాటా 20 ఉన్నది 100 రూపాయలు అయినది. పచ్చిమిర్చి కిలోకి రూ.50 ఉన్న 100 రూపాయలు చెబుతున్నారు. ఈ పెరుగుదలపై సామాన్యుల విషయంలో ఉంటారు. కానీ చికెన్ ధరలు కూడా భారీగా పెరిగాయి. కిలో 140 నుండి 180తో లభించిన చికెన్ ఇప్పుడు ఒకేసారి నుండి 260 రూపాయలు దాకా పెరిగింది. వినియోగం పెరగడం, శుభకార్యాలు లేకున్నా కానీ కూరగాయలు, ఇటు కోళ్ల ధరలు భారీగా పెరిగిపోయాయి.
వర్షాలు చాలా పడి పంట నష్టం వాటిల్లి మరియు ఎండల తీవ్రత వల్లనే నిత్యావసర



తీవ్రమైన భారమే. ఒక అన్నింటా వాడే పచ్చిమిర్చి ధర కిలో రూ.100కి ఎగబాకింది. ఒకేసారి రెట్టింపు కావడం గమనార్హం. సామాన్యులు నిత్యం వినియోగించే టమాట ధరలు కిలో 100కి పెరిగింది. ఇక మిగిలిన కూరగాయల ధరలు కూడా భారీగా పెరిగాయి. వంకాయలు రూ.100, బీరకాయలు రూ.100, చిక్కుడుకాయలు రూ. 100, బెండకాయలు రూ.100, క్యాబేజీ రూ.80, కాలీఫ్లవర్ రూ.100, కాప్సికం రూ.100లకు ధరలు చేరాయి. ధరలు అమాంతం పెరిగిపోవడంతో సామాన్యుడి పొయ్యి వెలిగించడం కష్టంగా మారింది. చికెన్ కిలో రూ.260... మేక, గొర్రె మాంసం కొనలేని సామాన్యులు కాసింత నాన్వెజ్ కోసం బ్రాయిలర్ చికెన్ కొంటూ వస్తువుల పెరుగుదల.ఈ ఎండలకు కూరగాయలు, చికెన్ ధరలు భారీగా పెరగడానికి కారణం అయ్యాయని. వ్యాపారులు చెబుతున్నారు. స్థానికంగా కూరగాయలు దిగుబడులు తగ్గడం. ఎక్కువగా దిగుమతి అయ్యే వివిధ రాష్ట్రాలోనూ కూరగాయల ఉత్పత్తులు తగ్గడం. ధరలు పెరుగుదలకు కారణం అని తెలుస్తోంది. వర్షాలు ఎండల కారణంగా కూరగాయల సాగుపై తీవ్ర ప్రభావం పడింది. మరోవైపు మార్కెట్లో కూరగాయలు ఎండలు మూలంగా ఒక్క రోజులోనే వాడిపోతున్నాయి. మరుసటి రోజు వ్యాపారుల వద్ద మిగిలిపోతున్న కూరగాయలను ఎవరు కొనుగోలు చేయడం లేదు. దీంతో కూరగాయలు కొరత భారీగా పెరిగింది.

## ఘనంగా ముగిసిన సుందరకాండ పారాయణం

జగిత్యాల టౌన్, నవంబర్ 22,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం విధ్యానగర్ సమీపం లోని ఎడ్లంగడి సీతారామాంజనేయ దేవాలయంలో ప్రధాన అర్చకులు రంజిత్ కుమార్ ఆచార్యచే,గత వారం ప్రారంభమైన సుందరకాండ పారాయణ



సప్తాహం శనివారం రోజున ఘనంగా ముగిసింది.ఉదయం సహస్ర నామార్చన, కలశారాధన, స్వామివారికి పంచామృత అభిషేకం, కుంబోద్వాసన, సంప్రోక్షణ, మహదాశీర్వచనం, అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంగెం సురేందర్, అధ్యక్షులు కార్యక్రమ నిర్వహణ కర్త మన వాళ రంజిత్ కుమార్, భాను, విజయ్, చరణ్, ధర్మకర్తలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, నరేష్ రావు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, విద్యానగర్ మహిళా మణులు, భక్తులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శన్



జగిత్యాల టౌన్, నవంబర్ 22,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శన్ హార్ట్ బైపాస్ శస్త్రచికిత్స అనంతరం శనివారం రోజున విధుల్లో చేరారు. ఆరోగ్యం పూర్తిగా కోలుకొని, శక్తివంతంగా పనిలోకి వచ్చిన ఆయనకు అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బి. సుదర్శన్ మాట్లాడుతూ జీవితంలో ఆరోగ్యం ఎంత ముఖ్యమో ఈ అనుభవం మరింతగా గుర్తు చేసింది. ప్రజలకు ఉత్తమమైన విద్యుత్ సేవలు అందించడమే నా ప్రధాన లక్ష్యం. ఆరోగ్యంతో తిరిగి చేరిన ఈ దశలో, విభాగం పనితీరును మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తాను అన్నారు.అధికారులు మాట్లాడుతూ ఆయన ఆరోగ్యవంతంగా తిరిగి చేరడంపై సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.


## ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, నవంబర్ 22,ప్రజాజ్యోతి
హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి నీ వారి కార్యాలయం లో కలిసి జగిత్యాల పట్టణ అభివృద్ధి విషయం లో వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.యావర్ రోడ్డు విస్తరణ కోసం 284 మంది స్థలాలు కోల్పోయే అవకాశం ఉన్నందున నష్ట పరిహారం కింద ట్రాన్స్ఫర్ ఆఫ్ డెవలప్ మెంట్ రైట్స్ టీడీర్ కింద 2023 లో గత ప్రభుత్వం లో జీవో రావడం జరిగింది అని అప్పుడు టీడీర్ కు తక్కువ విలువ అవగాహన లోపం వల్ల ఆగిపోయింది అని ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో హైదరాబాద్ లో రియల్ వ్యాపారం కొంత పుంజుకుంటున్నందున టీడీర్ కు డిమాండ్ ఉంది అని స్థలం కోల్పోయిన వారికి హెచ్ఎండిఏ పరిధిలోకి తీసుకునే విధంగా జీవో రావడం జరిగింది అని ముఖ్యమంత్రి దృష్టికి,ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లాలని కోరడం జరిగింది. ఈ విషయంపై ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.



## రోడ్డు డ్రైనేజీ ల కొరకై మున్సిపల్ కమిషనర్ కు బృందావన్ కాలని వాసులు వినతి పత్రం

జగిత్యాల అర్బన్, నవంబర్22, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణము లోని దరూర్ శివారు లో గల బృందావన్ కాలని రోడ్ నెంబర్ 1లో కనీస వసతులు కరువై మురికి నీరు రోడ్డు పైకి చేరి నడిచి వెళ్లే వారికి అసోకర్యం ఉండటం మూలంగా కాలని సబ్యులంనందరు కలసి కట్టుగా పట్టణ మున్సిపాలిటీ కి వెళ్లి కమిషనర్ స్పందనకు వినతి పత్రాన్ని సమర్పించి త్వరగా డ్రైనేజి లు నిర్మించగలరు అని కోరారు



## స్కూల్ పిల్లలకు డ్రెస్సులు పంపిణీ

జగిత్యాల రూరల్, నవంబర్22,ప్రజాజ్యోతి
జగిత్యాల మండలంలోని రూరల్ గ్రామం తాటిపెల్లి గ్రామంలోని జిల్లా పరిష్యత్ పాఠశాల లోని విద్యార్థుల కు శ్రీ సత్య సాయి బాబా 100 జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణానికి చెందిన డాక్టర్ యంసాని ప్రదీప్ దంపతులు స్కూల్ లోని పిల్లలకు



130 డ్రెస్సులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యం గంగాధర్ ప్రధానోపాధ్యాయులు, అబ్దుల్ లతీఫ్, కె చంద్రశేఖర్, సి ఏచ్ గంగారాం, కె సవిత,జి సునీత,ఎన్ శ్రీకాంత్,బి దేవి , గ్రామ కమిటీ సభ్యులు బక్కిశెట్టి గంగారాం, శ్రీపాదపు అశోక్, బకిశెట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం డిపో ఎదుట రూ. 2 కోట్ల స్థలానికి ఎసరు

- అడ్డుకున్న యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు
- సంఘీభావంగా ఇతర యూనియన్ నేతలు
- అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి, ఆ ఇద్దరిని అరెస్ట్ చేయాలి
- ఆర్టీసీ డిపో వద్ద భారీ నిరసన
- భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలంటే ఆర్టీసీ బిడ్డలందరు ముందుకు రావాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి
స్థానిక ఆర్టీసీ కార్మికుల విరాళాలతో కొనుగోలు చేసిన భవనాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రూ. రెండు కోట్ల రూపాయల విలువ చేసే భూమి ని కాపాడేందుకు ఏపీఎస్ ఆర్టీసీ ఎన్ఎంయు యూనియన్ నేతలు,విశ్రాంత ఉద్యోగులు శనివారం ఖమ్మం ఆర్టీసీ డిపో ఎదుట ఆందోళన నిర్వహించారు.ఆర్టీసీలోని ఇతర సంఘ నేతల సైతం సంఘీభావంగా నిరసన పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2002 కార్మికులకు,యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉండాలని ఖమ్మం డిపో ఎదుట 350 గజాల భవనాన్ని యూనియన్ పేరిట కొనుగోలు చేశారు. నాటి నుంచి ఓ గదిలో యూనియన్ ఆఫీస్ కొనసాగుతుంది. యూనియన్ లోని ఇద్దరు నాయకులు (విశ్రాంత ఉద్యోగులు) అజయ్




కుమార్ ఎల్ ఆర్ కే రావు సుమారు 210 గజాల స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న యూనియన్ నేతలు వారిపై న్యాయపోరాటం చేస్తూనే తాజాగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుండగా అడ్డుకున్నారు.ఈ నేపథ్యంలో శనివారం ఆందోళన చేపట్టారు.ఎన్ఎంయు రీజినల్ సెక్రటరీ ఆర్ వి వీరభద్రం,నాయకులు ఆర్ఎస్ రామారావు,రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పాండురంగారావు, ఎన్ ఎమ్ యు మాజీ రీజనల్ సెక్రటరీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ సెక్రటరీ వీ చక్రధర్ రావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ రీజినల్ ప్రెసిడెంట్ బివి రావు తదితరులు మాట్లాడారు.ఖమ్మం భవన అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.యూనియన్ ఆఫీస్ అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. కార్మిక యూనియన్ ద్రోహులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.కార్మిక విరాళాలతో నిర్మించుకున్న ఆఫీసును అక్రమార్కుల నుంచి కాపాడాలన్నారు. యూనియన్ ఆఫీస్ ను అక్రమంగా తన బంధువు బుచ్చి రామారావు పేరుతో , కోర్టు వివాదాల ఉండగా తన కూతురు హర్ష చౌదరి పేరుతో రిజిస్టర్ చేయించుకున్న రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి అజయ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ రీజినల్ కార్యదర్శిగా ఉండి అక్రమంగా ఆఫీసును తన భార్య పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఎల్ ఆర్ కె రావు కు తగిన బుద్ధి చెప్పాలన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్,ఎంప్లాయిస్ యూనియన్,తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.

## బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ సాయం

### కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా చెక్కు అందజేత

ముదిగొండ నవంబర్ 22(ప్రజా జ్యోతి)
ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామంలో బాధితుడు వెలుటూరి ఉపేందర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.42,500 చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. దేవరపల్లి అనంతరెడ్డి సిఫారసు తో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



నుంచి ఈ సాయం ఆమోదం పొందింది. ప్రభుత్వం అందిస్తున్న సహాయం బాధిత కుటుంబానికి ఎంతో ఉపశమనాన్ని ఇస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకదాని కన్నయ్య, మాజీ సర్పంచ్ వెలటూరి మైసయ్య, మాజీ ఉప సర్పంచ్ ఊరుకొండ రాజు, కొట్టె శ్రీనివాసరావు, ఖాసీం బాబు, బట్టు బసవయ్య, సయ్యద్ రఫీ, మళ్ళ నరసింహారావు, పేరం గోపి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం లో పాల్గొన్న మంత్రి తుమ్మల

సత్తుపల్లి నవంబర్22(ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర శాఖ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు లోగల గాదె ప్రసాద్ ఇటీవల



నూతన ఇంటి నిర్మాణాన్ని నిర్మించినారు. శనివారం మంత్రి తుమ్మల, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ తో కలిసి నూతన గృహప్రవేశం చేసినారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, యూనిస్,వినుకొండ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నాయకులు,మట్టా

సత్తుపల్లి నవంబర్22(ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం గండుగులపల్లి



గ్రామంలో సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో శనివారం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలపై విన్నవించారు. నియోజకవర్గంలోని జరుగుతున్న అభివృద్ధి, రోడ్లు వెడల్పు లపై విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి డోకా ఉండదని, కచ్చితంగా ప్రజల కోసం అభివృద్ధిలో ముందు ఉంచుతామని,రానున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచే విధంగా ప్రచారం నిర్వహించాలని, అత్యధిక మెజార్టీ మనమే గెలిపించి,తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రికి బహుమతిగా అందించాలని అందరికీ తెలియ జేశారు.ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,చల్లగుండ్ల కృష్ణయ్య, యూనిస్,పసుమర్తి చంద్రరావు, కాంగ్రెస్ నాయకులు.

## బుల్లెట్ వాహనాల మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగించి జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించి, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి వింత శబ్దం, అగ్ని మంట వచ్చే వాటిని అమర్చి, రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడం, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతున్న




నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా ఈరోజు 20 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ.1,000 జరిమానా విధించారమని తెలిపారు. ఇప్పటికే సుమారు1000 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకు తొలగించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్ఐ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి. లో ఘనంగా ముగిసిన ఫ్రెషర్స్ డే

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక పాటలు, నృత్యాలు. సాంస్కృతిక కార్యక్రమాల మధ్య యస్.బి.ఐ.టి. నూతన విద్యార్థులను ఆహ్వానించింది. శనివారం కళాశాల ప్రాంగణంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ సి.యస్.ఈ., ఈ.సి.ఈ., ఈ. ఈ. ఈ. సీనియర్ విద్యార్థులు నిర్వహించిన వేడుకలు సందడిగా సాగాయి. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైనదని,ఎదుగుదలను, పతనాన్ని విద్యార్థి జీవితం నిర్ణయిస్తుందని వారు తెలిపారు. కావున విద్యార్థులు క్రమశిక్షణతో ఒక ప్రణాళిక కలిగి ఉండాలని సూచించారు.అటానమస్, న్యాక్ ఏ+ హోదాతో కళాశాలకు విచ్చేసిన విద్యార్థులకు తమ కళాశాల అన్ని విధాలా తోడుగా ఉంటుందని, ఆధునిక ల్యాబ్స్, లైబ్రరీ మరియు అనుభవం కలిగిన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని, విద్యార్థిగా అడుగు పెట్టిన ప్రతి ఒక్కరికి ప్లేస్మెంట్ వచ్చేలా కృషి చేస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. తల్లిదండ్రులు తమ పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రణాళికలు చేసామని, మొదటి




సంవత్సరం నుండే కోడింగ్ మరియు ఆప్టిట్యూడ్ పై శిక్షణను అందిస్తునట్లు వారు తెలిపారు.ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్,ఐ.సి.టి.అకాడమీ,హానివెల్,మాంగోడీబీ,ఐ.బి.యమ్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలతో అవగాహనా ఒప్పందాలతో విద్యార్థులకు శిక్షణను ఇప్పిస్తునట్లు కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. తమ కళాశాల కేవలం డిగ్రీల కోసం కాకుండా పూర్తి స్థాయి ఇంజనీర్లను అందించటానికి అన్ని విధాలా కృషి చేస్తునట్లు తెలిపారు. ప్లేసెమెంట్స్ లో సైతం హైదరాబాద్ కు దీటుగా నిలిచామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు,విభాగాధిపతులు డా అమిత్ బింధాజ్, డా చరణ్ సింగ్, డా సుప్రియ, డా స్ఫూర్తి, డా పద్మావతి, డా మురళీ మోహన్, డా ప్రభాకర్, టి.పి.ఒ. యన్. సవిత పాల్గొన్నారు.

## ఇల్లందు భవిష్యత్తు పెంచడంలో గుర్తింపు సంఘం విఫలం

ఇల్లందు, నవంబర్ 22, ప్రజాజ్యోతి:
సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు భవిష్యత్తు పెంచడంలో గుర్తింపు సంఘం పూర్తిగా విఫలం చెందిందని ఐఎన్టియుసీ ఇల్లందు ఉపాధ్యక్షుడు జె వెంకటేశ్వర్లు ఆరోపించారు. శనివారం స్థానిక యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జెకే 5 ఓసి పొడిగింపు ప్రాజెక్టు కోసం గుర్తింపు సంఘం పోరాడిన దాఖలాలు లేవని విమర్శించారు. కేవలం ఎమ్మెల్యే సహకారంతో ఐఎన్టీయుసీ అగ్ర నాయకత్వం ద్వారా నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు. కానీ జెకే 5 ఓసి పొడగింపు ప్రాజెక్టు రాకపోవడానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య కారణమని గుర్తింపు సంఘం తప్పుడు ప్రచారం చేయడం సరికాదని హెచ్చరించారు. ఎమ్మెల్యే, ఐఎన్టియుసిని విమర్శించే నైతిక హక్కు గుర్తింపు సంఘమైన ఏఐటీయుసీకి లేదని పేర్కొన్నారు. గతంలో ఇల్లందు ఏరియాలో 22 భూగర్భ గనులు ఉండేవని, గత కొన్ని దఫాలుగా గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటియుసి నూతన గనులను తీసుకురావడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. అదేవిదంగా 21 ఇంక్లైన్ మూతపడే సమయంలో జేఏసీగా ఏర్పడి అప్పటి, ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య నాయకత్వంలో అప్పటి, ప్రస్తుత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసి గని భవిష్యత్తును పెంచిన విషయం ఏఐటియుసి మర్చిపోయిందా అని గుర్తు చేశారు. ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పలు మార్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సిఎండి బలరాం లను కలిసి జెకే 5 ఓసి పొడిగింపు ప్రాజెక్టు, ఇల్లందు భవిష్యత్తు కోసం చర్చించడం జరిగిందన్నారు. ఏఐటియుసి తప్పుడు అబద్ధాలు మానుకోవాలని, ఎమ్మెల్యే ను విమర్శించడం తగదని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ప్రైవేటీకరణకు ఏఐటీయుసీ కారణం కాదా అని ప్రశ్నించారు. అంతేకాకుండా సింగరేణిలో పలు విభాగాలను కాంట్రాక్టు పద్ధతిని ప్రోత్సహించింది ఆ సంఘం అని విమర్శించారు. తమ సంఘం కారుణ్య నియామకాలను ప్రక్షాళన చేయడంతో పాటు, నియమ నిబంధన ద్వారా మెడికల్ బోర్డు పునరుద్ధరణకు కృషి చేసినట్లు తెలిపారు. ఐఎన్టీయూసీ కార్మికుల పక్షాన ఉంటుందని, వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. జెకే 5 ఓసి పొడిగింపు ప్రాజెక్టు కాలయాపన అవుతున్న తరుణంలో ప్రస్తుతం జెకె 5 ఓసి లో విధులు నిర్వహిస్తున్న 32 మంది ఆపరేటర్లను డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలకు పంపే పంపడం జరిగిందని, వారికి కనీసం డిప్యూటేషన్, బదిలీకి తేడా తెలియదా అని ప్రశ్నించారు. ఏఐటియుసి హయాంలో భావులు మూతపడుతుంటే విఆర్ఎస్ ను ప్రోత్సహించి




కార్మికులను కూలీలుగా మార్చారని విమర్శించారు. జెకె 5 ఓసి పొడిగింపు ప్రాజెక్టు (పూసపల్లి ఓసి) వచ్చేందుకు గుర్తింపు సంఘానికి ఎటువంటి సంబంధం లేదని, కేవలం ఐఎన్టియుసి పోరాటాల ఫలితంగానే సాధ్యమైందని తెలిపారు. తమ సంఘ అనుబంధ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులను, సింగరేణి సిఎండి, డైరెక్టర్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రాలుతోపాటు సమస్యలను వివరిస్తూ వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజిస్తుంటే ఎందుకు వ్యతిరేకించడం లేదని, దానికి ఏఐటియుసి కారణం కాదా అని ప్రశ్నించారు. ఇల్లందు ఏరియా మనుగడ కోసం కలిసి పని చేద్దామని ఐఎన్టీయుసి అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించినప్పటికీ స్పందించలేదన్నారు. పోరాడితేనే కార్మిక హక్కులు సాధించడం సాధ్యమవుతాయని, గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ ఏమి సాధించారో చెప్పాలని ప్రశ్నించారు. ఇల్లందు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చేస్తున్న అభివృద్ధికి కనిపించడం లేదా అన్నారు. ఎమ్మెల్యే గోరం కనకయ్య కృషి వల్లనే జెకె5 ఓసి పొడిగింపు ప్రాజెక్టు కోసం ఎన్నో అనుమతులు వచ్చాయని తెలిపారు. కార్మికులను డిప్యూటేషన్ పై బదిలీ చేస్తే వారిని పక్కదారి పట్టించడం ఏమిటని విమర్శించారు. మార్చి నెలలోపు పూసపల్లి ఓసి లో బొగ్గు ఉత్పత్తి రావాలని ఎమ్మెల్యే సింగరేణి అధికారులకు సూచించడం జరిగిందని పేర్కొన్నారు. జెకె5 ఓసి పొడిగింపు ప్రాజెక్టు టెండర్ లో సింగరేణి సంస్థ పాల్గొంటుందని, బొగ్గు కూడా సింగరేణి సంస్థ తీయాలని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్టు తెలిపారు. గుర్తింపు సంఘమైన ఏటీసీ మరో మారు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఐఎన్టియుసి యూనియన్ పై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ జనరల్ సెక్రెటరీ గోచికొండ సత్యనారాయణ, సెంట్రల్ నాయకుడు తోట వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు జాఫర్, కొక్కు నాగేశ్వర రావు, కమల్ కోరి, వచ్చ వెంకన్న, రాజేందర్, శంకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మారేడుమిల్లి ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ చేయాలి

### మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి
### బస్టాండ్ సెంటర్లో నిరసన తెలిపిన అఖిలపక్షం

కొత్తగూడెం నవంబర్ 22(ప్రజాజ్యోతి):
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరిసీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్ ముమ్మాటికీ భూటకమని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అవునూరీ మధు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ముద్ద భిక్షం,సిపిఎం పట్టణ కార్యదర్శి లిక్కీ బాలరాజు, టిజెయస్ రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం, పౌర హక్కుల సంఘం(సీల్సీ) జిల్లా అధ్యక్షుడు ఎస్ ఉపేందర్ రావు, టి పి ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ ఏఐటీఫ్ రాష్ట్ర కన్వీనర్ సూర్నపాక నాగేశ్వర్ రావు, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు ఆదిలక్ష్మి,ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మిలు అన్నారు.ఈ సందర్భంగా అఖిలపక్షం ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అధ్యక్షతనలో వారు మాట్లాడుతూ గుత్త పెట్టుబడి దారులు, సామ్రాజ్యవాదుల కోసం భారత సైన్యంచే దేశ పౌరులనే వేంటాడం అప్రజాస్వామ్య చర్య,రాజ్యాంగ ఉల్లంగానే. మోడీ



-అమిత్ షాలు అదాని,అంబానీ లకోసం మధ్య భారతం లోని ఖనిజలకోసం నక్సలైట్ల ఏరివేత పేరిట రక్తపు టేరులుపారిస్తున్నారు. ఆదివాసులను ఆడవుల్లో నుండి వెళ్లగొట్టుటకు కుట్ర తో మానవ హనన లక్ష్యంగా మారణకాండ సాగిస్తున్నారు. ప్రజలు,బుద్ధిజీవులు,హక్కుల సంఘాలు ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని,మావోయిస్టు పార్టీ తో శాంతి చర్చలు జరపాలనే డిమాండ్ చేస్తున్నాం అన్నారు.
మోడీ-అమిత్ షా శాంతి చర్చల ప్రక్రియకు నిరాకరించడం అంటేనే వీరు సామ్రాజ్య వాద పెట్టుబడిదారులకు ఏజెంట్లు మారారని స్పష్టం అవుతుంది అని మారేడుమిల్లి అడవులో బూటకపు ఎన్కౌంటర్ లో అమరులైన కామ్రేడ్స్ మాడవి హిడ్మా, హేమ, రాజే, మరో నలుగురి మృతి పై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.అమరులకు విప్లవ జోహార్లు అర్పించారు. భారతదేశ పౌరులైన మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని,ఆపరేషన్ నిలిపివేయాలని నూతన అటవీ సంరక్షణ నియమాలు 2022 రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్షం మరియు ప్రజాసంఘాల నాయకులు గౌని నాగేశ్వర్ రావు,జాటోత్ కృష్ణ,తుపాకుల నాగేశ్వరరావు,కల్తీ వెంకటేశ్వర్లు, యన్ సంజీవ్, రేపాకుల శ్రీనివాస్, వల్లోజు రమేష్, భూక్యా రమేష్, యాస నరేష్, కలంగి హరికృష్ణ, గోపి,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, దేవదానం, తులసిరాం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రులను కలిసిన సంజీవ్ నాయక్

ఇల్లందు, నవంబర్ 22, ప్రజాజ్యోతి:
రాష్ట్ర మాజీ మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు



లను బిఆర్ఎస్ నాయకుడు భూక్యా సంజీవ్ నాయక్ శనివారం హైదరాబాద్ లోని వారి స్వగృహాలలో కలిశారు. అనంతరం రాజకీయ అంశాలపై చర్చించినట్లు సంజీవ్ నాయక్ తెలిపారు.

## చలి పంజా!

- -పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- -ఉదయం మంచు దుప్పటి!
- -వ్యవసాయ కూలీలు, కార్మికుల పనులకు అడ్డంకి
- -ఉన్ని దుస్తులకు పెరిగిన గిరాకీ

ఇల్లందు, నవంబర్ 22, ప్రజాజ్యోతి:
గతంలో ఎన్నడూ లేని విదంగా చలి పంజా విసురుతుంది.. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చలి తీవ్రత నుంచి శరీరాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ స్వేటర్లు, జర్కిన్ లు, ముసుగులను దరిస్తున్నారు. చలి తీవ్రత కారణంగా ప్రధాన రహదారులు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, మార్కెట్ లు ఉదయం వేలలో బోసిపోతున్నాయి.. ఉదయం 8 గంటల వరకు మంచుకురవడంతో పాటు చలి గాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఆ గాలికి



శరీరాన్ని కాపాడుకునేందుకు వినియోగించే ఉన్ని దుస్తులకు ప్రస్తుతం మంచి గిరాకీ ఉంది. చలి తీవ్రతకు తట్టుకోలేక కొంతమంది ద్విచక్ర వాహనదారులు రాత్రులు తమ ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు. తెల్లవారుజామున 5 గంటల నుంచే పారిశు ధ్య కార్మికులు టీ స్టాల్స్, ఆకుకూరలు అమ్మేవారు, పేపర్ బాయ్స్, ఆటో కార్మికులు, టిఫిన్ సెంటర్లు, హోటల్స్ వారంతా పనుల్లో నిమగ్నమవుతుంటారు. రాత్రి సమయాల్లో భారీగా ఉష్ణోగ్రతలు పడిపోవడం వల్ల ప్రజలు మంటలు వేసుకొని చలి తీవ్రత నుంచి కొంత ఉపశమనం పొందుతున్నారు.



అంతేకాకుండా చలి. తీవ్రతను బట్టి జలుబు, దగ్గు, జ్వరం తదితర ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నం కావడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. వయసు పైబడిన వారు, చిన్న పిల్లలు రాబోయే చలికాలంలో మరింత జాగ్రత్తగా ఉండాడాల్సిన అవసరం ఉంది. గ్రామాలలోని ప్రజలు వ్యవసాయపు పనులపైనా ప్రతి నిత్యం బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది.. ముందు జాగ్రత్త చర్యగా తగు జాగ్రత్తలు తీసుకొని తమదైనందిన కార్యక్రమాలు జరుపుకున్నట్లు అయితే ఆరోగ్యపరమైన విషయాలలో ముందు చూపుతో కుటుంబాలను కాపడుకున్న నాళ్ళమవుతామని పలువురు సూచిస్తున్నారు.

### మార్కెట్ లో ఉన్ని దుస్తులకు గిరాకీ..

చలి తీవ్రత కారణంగా మార్కెట్ లో ఉన్ని దుస్తులకు గిరాకీ భారీగానే పెరిగింది. నిన్న మొన్నటి వరకు ఉన్ని దుస్తుల వ్యాపారం మందకొండిగా సాగినా ఇప్పుడు కొనుగోళ్లు పెరిగాయాని తెలుస్తుంది. దీంతో వ్యాపారం ఊపందుకుంది. స్వేటర్లు, మంకీ క్యాపులు, జర్కిన్ లు, తలకు ధరించే ఉన్ని దుస్తుల అమ్మకాలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు.

### వెచ్చని నేస్తాలు...

కొనుగోలుదారుల మనసును అత్తుకునే వెచ్చని దుస్తులు అమ్మకానికి పెట్టారు. ముఖ్యంగా చలితో పాటు వర్షానికి కూడా తట్టుకునేలా టూ ఇన్ వన్ వంటివి అందుబాటులో ఉన్నాయి. చిన్నారులను ఆకర్శించే విదంగా పలు రకాల జంతువుల బొమ్మలతో కూడిన స్వేటర్లు ఉన్నాయి. మహిళలు, వృద్ధులకు అనుకూలమైన బటన్, జిప్ బనియన్ టైప్ తదితర రకాల పలు రంగులలో అమ్మకానికి పెట్టారు.



ఏది ఏమైనా చలి తీవ్రత పెరగడంతో ప్రజలు ఉన్ని దుస్తులపై ఆసక్తి చూపుతున్నారు.

## స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి..

ఖరారు కోసం పంచాయతీ రాజ్ శాఖ జీవో విడుదల చేసింది. పంచాయతీరాజ్ జీవో ప్రకారం రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు. 50శాతం రిజర్వేషన్లు దాటకుండా ఎస్సీ , ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో ప్రకారం బీసీలకు సర్పంచ్, వార్డు స్థానాల్లో 23 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఇదిలావుంటే వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు, అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలు, భద్రతా చర్యలు, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సమావేశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీ చర్యలు అధికార యంత్రాంగాన్ని ఉత్సాహపరుస్తున్నాయి. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుమిదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా ఒక ప్రాంతంలోని ఎన్నికలు పూర్తయిన తర్వాత, మరొక ప్రాంతంలో ఎన్నికలకు మధ్యలో రెండు రోజుల విరామం ఉండాలని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఈ విరామం వలన సిబ్బందికి, భద్రతా బలగాలకు తగిన సమయం లభిస్తుందని, బందోబస్తు నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన రోజు ఫలితాలు సాయంత్రం ప్రకటిస్తున్న నేపథ్యంలో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉన్నందున రెండు రోజుల విరామం అవసరమని స్పష్టం చేశారు.


## రెండేండ్ల పాలన ప్రతిబించేలా విజయోత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీ ఏరియాలో నిర్వహించే రెండు రోజుల వేడుకలను రెండేండ్ల విజయోత్సవాలుగా జరపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శనివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్,సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు సీఎంవో అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినందున, రెండేండ్ల విజయోత్సవాలను ప్రతిబింబించేలా ఫ్యూచర్ సిటీలో విశాలమైన ప్రాంగణంలో భారీ వేదిక ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ అందరినీ ఆకట్టుకునే అంతర్జాతీయ స్థాయి ఉత్సవాన్ని తలపించాలని అన్నారు. డిసెంబర్ 8వ తేదీ, తొలి రోజున ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విజయాన్ని చాటి చెప్పాలన్నారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరగాలన్నారు. 9వ తేదీన రెండో రోజున తెలంగాణ భవిష్యత్తు దార్శనికతను, భవిష్యత్తు ప్రణాళికలను పొందుపరిచిన తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌ను ఆవిష్కరించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇదే ప్రాంగణంలో తెలంగాణలో పారిశ్రామిక విధానాన్ని, పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రపంచానికి చాటిచెప్పేలా రౌండ్ టేబుల్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని విభాగాలు తమ భవిష్యత్తు లక్ష్యాలన్ని కళ్లకు కట్టించే ఆడియో వీడియో ప్రదర్శనలు, ప్రజంటేషన్లు తయారు చేసుకోవాలని సీఎం సూచించారు. దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు, అన్ని రంగాల్లో పేరొందిన పారిశ్రామికవేత్తలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. వేడుకలకు వచ్చిన అతిథులకు తగిన వసతి సదుపాయాలతో పాటు అత్యున్నత భద్రత కల్పించాలని సీఎం ఆదేశించారు. ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని, అన్ని విభాగాలు సమన్వయంతో ఈ వేడుకలను విజయవంతం చేయాలని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటంతో క్రియాశీల పాత్ర పోషించాల్సిన అన్ని విభాగాలు గ్లోబల్ సమ్మిట్లో కీలకంగా పాలుపంచుకోవాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశిరచుకోవటం, రైజింగ్ డాక్యుమెంట్లో పొందుపరిచే ప్రతి అంశంపై లోతైన అధ్యయనం చేసుకోవాలని అధికారులను సీఎం అప్రమత్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలను దిశానిర్దేశం చేసే ఈ డాక్యుమెంట్లో పొందుపరిచిన అంశాలపై సంబంధిత విభాగాలతో ఈనెల 25 నుంచి వరుసగా సమీక్షలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. అభివృద్ధిలో కీలకమైన రంగాలు, అందులో పాలుపంచుకునే అనుసంధాన విభాగాలన్నింటితో ఒక్కో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లతో పాటు రెండేండ్ల ప్రగతి, తెలంగాణ రైజింగ్ 2047లో ఆయా విభాగాల పాత్రపై ప్రధానంగా సమీక్ష జరుపుతామన్నారు. ఇప్పటికే ప్రజల అభిప్రాయాలు, సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల్లోని నిపుణుల దూరదృష్టితో తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ 2047 రూపకల్పన జరిగిందని సీఎం తెలిపారు. వివిధ విభాగాల అధికారులతో నిర్వహించే సమీక్షల్లో వచ్చే విలువైన సలహాలు, నిర్దిష్టమైన సూచనలను పొందుపరిచి డాక్యుమెంట్ కు తుదిరూపం ఇస్తామని అభిప్రాయపడ్డారు.

## పెద్దపల్లి జిల్లాలో ఇసుక మాఫియా దారుణం

పెద్దపల్లి,నవంబర్22(ప్రజాజ్యోతి): పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల గ్రామంలో గల చెక్ డ్యాము ను గుర్తు తెలియని దుండగులు పేల్చివేశారు. గుంపుల మానేరు వద్ద గల చెక్ డ్యాం ను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు పేల్చివేయడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. గుంపుల మానేరు పై ఉన్న చెక్ డ్యామ్ ను సుమారుగా 19 కోట్లతో నిర్మించిన ఈ చెక్ డ్యామును , వ్యవసాయ భూమికి వినియోగించుకునే నీరు సుమారు 6 వేల ఎకరాల భూమి సాగు వినియోగంలో ఉండేదని ఈ ఇసుక మాఫియా దుండగులు రాత్రి రాత్రి పేల్చి పేల్స్ వేసి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టారని రైతులు ఆందోళన చెందారు. గుంపుల మానేరు ఒడ్డున ఉన్న దేవాలయానికి సుమారుగా రోజుకు 500 మంది భక్తులు వచ్చి ఇక్కడ పుణ్య స్థానాలు ఆచరించి దేవుని దర్శనం చేసుకొని వెళ్లేవారని ఈరోజు ఈ చెక్ డాం పేల్చివేయడంతో వాటర్ అంతా కిందికి వెళ్లిపోయాయని దానివల్ల భక్తులకు ఆటంకం ఇబ్బందులకు గురైనట్లుగా తెలిపారు.



# అభివృద్ధి పారామితులను పునఃసమీక్షించాలి

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు మాట్లాడారు. 'ప్రస్తుత సమయంలో మన అభివృద్ధి పారామితులను పునఃసమీక్షించాలి. సమ్మిత, స్థిరమైన వృద్ధిపై దృష్టి పెట్టాలి. సమగ్ర మానవతావాదం వంటి భారతీయ సాంప్రదాయ విలువలు సుస్థిర అభివృద్ధికి మార్గం చూపుతాయి. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన మాదకద్రవ్యాలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడం ఆందోళనకరం. డ్రగ్ రాకెట్లు, ఉగ్రవాద ఆర్థిక వ్యవస్థల సంబంధాన్ని విచ్ఛిన్నం చేసేందుకు జీ20 ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తుంది. ఈ మాదక ద్రవ్య- ఉగ్రవాద ఆర్థిక వ్యవస్థను బలహీనపర్చాలి' అని ప్రధాని మోదీ తెలిపారు. గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపోజిటరీ ఏర్పాటుకు ప్రధాని మోదీ ప్రతిపాదించారు. మనందరి సమిష్టి జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించడంలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాంప్రదాయ జ్ఞానం, పర్యావరణ అనుకూల జీవన విధానాలు, మానవ సమాజాన్ని బలపరిచే పద్ధతులను భద్రపరచడానికి ఈ నాలెడ్జ్ రిపోజిటరీని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం ప్రపంచానికి సమ్మిళిత, స్థిరమైన అభివృద్ధి అవసరమని మోదీ ఉద్ఘాటించారు. అంతర్జాతీయ ఆరోగ్య ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేస్తే మహమ్మారులను మరింత సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు. అందుకోసం జీ20 సభ్య దేశాల్లోని వైద్య నిపుణులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకుందామని ప్రధాని పిలుపునిచ్చారు. ఏదైనా అత్యవసర పరిస్థితికి వెంటనే ప్రతిస్పందించగల గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్ అవసరమని అన్నారు.ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి కీలకమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్ ఎల్లప్పుడూ ఆఫ్రికాకు మద్దతుగానే ఉందని తెలిపారు. 2023లో దిల్లీలో జరిగిన శిఖరాగ్ర సదస్సులోనే ఆఫ్రికా సమాఖ్యకు జీ20లో శాశ్వత సభ్యత్వం లభించిందని గుర్తుచేశారు. వచ్చే దశాబ్ద కాలంలో ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ ట్రైనర్స్‌ను తయారు చేసేందుకు సంయుక్తంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.సదస్సుకు ముందు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా చేతులు జోడించి మోదీకి నమస్కరిస్తూ, స్వాగతం పలికారు. జీ7 సదస్సులో భాగంగా ప్రధాని మోదీ వరుస ద్వైపాక్షిక భేటీలతో బిజీబిజీగా గడిపారు. చైనా, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా సహా పలు దేశాల అధినేతలతో విడివిడిగా సమావేశమయ్యారు. మోదీ ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో రక్షణ, అణు ఇంధనం సహా పలు రంగాల్లో పరస్పర సహకారం పెంపుపై చర్చించినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. కాగా న్స్ అధ్యక్షుడు ఇమాన్యుయల్ మేక్రాన్ దక్షిణాఫ్రికా జోహనస్‌బర్గ్ వేదికగా జరుగుతున్న జీ-20 సదస్సులో కీలక వ్యాఖ్యలు చేశారు. జీ-20 కూటమి ఉనికి ప్రమాదంలో ఉందన్నారు. ప్రధానమైన అంతర్జాతీయ సంక్షోభాలను పరిష్కరించడంలో జీ-20 ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. అంతేకాదు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జీ-20 సదస్సుకు దూరంగా ఉండటాన్ని మేక్రాన్ ప్రస్తావించారు.రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై కూడా మేక్రాన్ తనదైన రీతిలో స్పందించారు. ఉక్రెయిన్ ప్రజల సార్వభౌమత్వాన్ని గౌరవించకుండా అక్కడ శాంతి సాధ్యం కాదని మేక్రాన్ అభిప్రాయపడ్డారు. మానవతా చట్టాలు, ప్రాదేశిక సమగ్రతల విషయంలో ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు జీ-20 పోరాడుతోందని ఆయన అన్నారు. కొన్ని ప్రధాన సమస్యలపై సమష్టిగా కృషి చేయకుంటే జీ20 ప్రమాదంలో పడే అవకాశం ఉందని ప్రపంచ నేతలు గుర్తించాలని సూచించారు. గతంలోనూ మేక్రాన్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు ముందు 'నాటో' కూటమి బ్రెయిన్ డెడ్ అయ్యిందంటూ ఆయన పేర్కొన్న విషయం తెలిసిందే. దక్షిణాఫ్రికాలో ప్రారంభమైన జీ-20 సదస్సు ఓ ఉమ్మడి ప్రకటనను ఆమోదించింది. అమెరికా హెచ్చరికలను బేఖాతరు చేస్తూ సభ్యదేశాలు ముందుకే వెళ్లాయి. సాధారణంగా సదస్సు చివరలో తీర్మానానికి ఆమోదం తెలుపుతుంటారు. కానీ ఈసారి మాత్రం ప్రారంభ సమావేశంలోనే ఇందుకు ఆమోద ముద్ర పడింది.జీ20 సమ్మిట్ నుంచి అమెరికా దూరంగా ఉంటుందని నవంబర్ 7న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దక్షిణాఫ్రికాలో ఆఫ్రికానర్లపై హింస, భూస్వాధీనం జరుగుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేస్తూ, ఇలాంటి మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నంత వరకు ఏ అమెరికా ప్రభుత్వ అధికారి కూడా జీ20కి హాజరు కారని ట్రూత్ సోషల్‌లో ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ట్రంప్ 2026 జీ20 సమ్మిట్‌ను అమెరికాలోని మియామిలో నిర్వహిస్తానని కూడా ప్రకటించారు. కాగా, అమెరికా ఈ సదస్సుల్లో పాల్గొన్నా, పాల్గొనకపోయినా జీ-20 మాత్రం కొనసాగుతుందని ఇంతకు ముందు దక్షిణాఫ్రికా అంతర్జాతీయ వ్యవహారాలశాఖ మంత్రి రొనాల్డ్ లమోలా పేర్కొన్న విషయం తెలిసిందే.

## 5లక్షల కోట్ల భూములకు రెక్కలు

మొదటిపేజీ తరువాయి..

మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో.. అజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు.. ఎస్ఆర్ఓ రేట్ల కంటే 100శాతం నుంచి 200 శాతం అధికంగా వసూలు చేయాలని ఒక చట్టం చేశాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతానికే అప్పగించాలని చూస్తోంది. 7 రోజుల్లో దరఖాస్తులు 7 రోజుల్లో ఆమోదాలు 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ ఎవరికి లాభం చేకూర్చడానికి ఈ వేగవంతమైన పక్రియ అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం చేస్తున్నారు. రూ.5లక్షల కోట్లు రావాల్సిన భూములకు కేవలం రూ.5వేల కోట్లు మాత్రమే ఎలా వస్తాయి? రెండు సంవత్సరాల బ్జడెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా ఎలా తీసుకుంటారని నిలదీసారు. మంత్రిమండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారు? రూ.లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారు? రెండు నెలల్లోనే పక్రియ అంతా పూర్తి చేయటం వెనుక కుట్ర ఏమిటి? భూములను బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తే.. రూ.5లక్షల కోట్లు వస్తాయి. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తున్నారు. కాలుష్య కారక పరిశ్రమలను మాత్రమే ఓఆర్ఆర్ అవతలకు పంపించాలనేది పాలసీ. కానీ, ఈ ప్రభుత్వం గ్రీన్ ఇండస్ట్రీలను కూడా బయటికి పంపిస్తోంది. 9,290 ఎకరాల భూముల ద్వారా కాంగ్రెస్ నేతలు జేబులు నింపుకొంటున్నారు. పరిశ్రమల కోసం ఇచ్చిన భూములను మల్టీపర్పస్ అవసరాలకు ఎలా అనుమతిస్తారు. భారీ కుంభకోణంపై కేంద్రంలోని భాజపా ఎందుకు స్పందించటం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

మొదటిపేజీ తరువాయి..

ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. ఆయన బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. ఆయన సందేశంతో కోట్ల మంది భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపు తున్నానని రాష్ట్రపతి అన్నారు. పుట్టపర్తి సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందని ప్రభావితం చేశాయని అన్నారు. లక్షలాది మందికి మార్గం చూపాయని వ్యాఖ్యానించారు. పుట్టపర్తికి వచ్చిన రాష్ట్రపతికి సీఎం, మంత్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పుట్టపర్తిలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముర్ము పాల్గొన్నారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారని కొనియాడారు. బాబా సందేశంతో కోట్లాదిమంది భక్తులు మానవ సేవ చేస్తున్నారని ప్రశంసించారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారని కీర్తించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు ఆమె వెంట ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఉన్నారు. అంతకుముందు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి చంద్రబాబు, లోకేశ్ ఘన స్వాగతం పలికారు.




## పోలీసుల విచారణలో సహకరించని రవి


మొదటిపేజీ తరువాయి..

సంబంధాలపై పోలీసులు ఆరా తీశారు. పైరసీకి ఎవరు సహకారం అందిస్తున్నారు.. తెర వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారనే విషయాలపై పోలీసులు ప్రశ్నించారు. సైబర్ నేరాలకు ఐ బొమ్మ సైట్‌ను నేరగాళ్లు వేదికగా మలుచుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సినిమాల సేకరణ, సైట్‌లో అప్‌లోడ్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు. అయితే, విచారణలో పోలీసులకు రవి సహకరించడం లేదని సమాచారం. పోలీసులు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు చెబుతున్నాడని తెలిసింది. యూజర్ ఐడీ, పాస్‌వర్డులు అడిగితే గుర్తు లేదు.. మరిచిపోయానని రవి సమాధానం చెప్పినట్లు సమాచారం. ఎథికల్ హ్యాకర్ల సహాయంతో హార్డ్‌డిస్కులు, పెన్ డ్రైవ్‌లను పోలీసులు ఓపెన్ చేస్తున్నారు. ఫ్రాన్స్, నెదర్లాండ్‌లో మెయిన్ సర్వర్లు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. బ్యాంక్ ఖాతాల విషయంలోనూ రవి నోరువిప్పలేదని.. రవి అకౌంట్ల వివరాలు ఇవ్వాలని పలు బ్యాంకులకు పోలీసులు మెయిల్ పంపారు. ప్రతీరోజూ 20 రోజులకు ఒక్కో దేశానికి రవి వెళ్లాడని.. దీనిపై ప్రశ్నిస్తే తనకు విదేశీ పర్యటనలంటే ఇష్టమని.. అందుకే వెళ్లానని రవి చెప్పినట్లు తెలియవచ్చింది.

## డీసీసీలకు కొత్త అధ్యక్షులు

మొదటిపేజీ తరువాయి..

కమిటీలకు నూతన అధ్యక్షు లను నియమిస్తూ వారి పేర్లు వెల్లడించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి ఆమోదం మేరకు ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఇందులో ఆదిలాబాద్ - డాక్టర్ నరేష్ జాదవ్,ఆసిఫాబాద్ - ఆత్రం సుగుణ, భద్రాద్రి కొత్తగూడెం -దేవి ప్రసన్న, భువనగిరి - బీర్ల ఐలయ్య, గద్వాల - రాజీవ్ రెడ్డి, హన్మకొండ - ఇనిగాల వెంకట్రామి రెడ్డి, హైదరాబాద్ - సయ్యద్ ఖలీద్ సహిపుల్ల జగిత్యాల - నందయ్య, జనగాం - ధన్వంతి, జయశంకర్ - భూపాల పల్లి కరుణాకర్, కామారెడ్డి - మల్లికార్జున ఆలెలను నయిమించారు. ఇందులో కొందరు కార్పోరేషన్ ఛైర్మన్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.



## ఉద్యానశాఖ ఆధ్వర్యంలో అర్బన్ ఫామింగ్ ట్రైనింగ్

హైదరాబాద్,నవంబర్22(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యానశిక్షణ కేంద్రం ఆధ్వర్వంలో అర్బన్ ఫామింగ్ పథకం కింద హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో ఇంటి ఆవాసాలు, బాల్కానీలపై కూరగాయాల పెంపకంపై ఈనెల 23న శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఉద్యానశాఖ డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు. ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు కొనసాగుతుందని, ఆసక్తి గలవారు ఫీజు రూ. 100/ చెల్లించి నేరుగా హాజరు కావాలని కోరారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967